



APRIL FOOLS
ఏప్రిల్ ఫూల్స్
ఏమిటో? మీరు బతికే వున్నారా! ఎవడో వెధవ మీరు తెల్లవారు జామున చనిపోయినట్టు చెబితే ఇక ఉపఎన్నికలు జరుగుతాయి - మళ్ళీ ఎన్నికల్లో నిలబడదామనుకుంటున్నా!
నా కథ అచ్చేసుకోడానికి అంగీకరించినట్టు వచ్చిన ఉత్తరంలో దస్తూరి నీదా?! చంపేశావ్ గదే! పది రూపాయలు పెట్టి పార్టీ ఇచ్చాను మా స్నేహితులకి
రాముగాడుట్టి ఫూల్‌రా! ఏం చెప్పినా నమ్మి చావడు - వాణ్ని ఫూల్ చెయ్యడం కష్టం!
మా తమ్ముయ్య ఏదో అచ్చు తయారు చేసి అందరి చొక్కాల మీద గుద్దుతున్నాడు - నేనంటే భయం గావును మరి నా జోలికి రాలేదు!
నేను వెధవని
ఇదుగో! ఆ భగవానొస్తే నేనింట్లో లేనని చెప్పు - నన్ను ఫూల్ని చెయ్యడానికి ఎత్తులు వేస్తాడు వెధవ!
ఏవండోయ్ భగవానన్నయ వచ్చారు - లోపలికెళ్ళండన్నయ్యగారు - ఆయన మీ కోసమే ఎదురు చూస్తున్నారు

21229



Interpub/BG.14/72.TEL

ఉత్తరాలు

కథలు

'ఇచ్చట మనుష్యులను కొనవచ్చు' అనే కథ చాల చక్కగా ఉంది. ప్రస్తుత వాస్తవానికి అద్దొక నిదర్శనము. మనదేశపు కేరళ ప్రాంతము నుండి అమ్మాయిలను విదేశాలకు ట్రైనింగ్‌కు పంపుకున్నామని క్రిష్టియను మతసంస్థ వాళ్లను అక్కడ దాసీలుగా విక్రయిస్తున్నారు. దానికి బుజువు విదేశము నుండి ఒక అమ్మాయి వ్రాసిన ఉత్తరము 'ఆర్గనైజర్' అను వారపత్రికలో ప్రచురించుట. ఆ రోజు వాళ్ళ కమిటీ ఆ వార్త అసత్యమని చెప్పుట హాస్యాస్పదము. విదేశాలకు వెళ్ళినవాళ్లు కనీసము స్వదేశానికి ఉత్తరము కూడ రాయలేని పరిస్థితిలో ఉన్నారు. కాని ఎట్లాగో ఒక ఉత్తరము మనకు రావడం, దానిలో కష్టాలను ప్రచురించడము కూడ జరిగినది. ప్రభుత్వము పై విషయముపై చర్య కూడ తీసికొనుట గమనీయము.

కాటం నరసింహ్మ (హైదరాబాదు)

ఉగాది సంచికలో పిరాటి ప్రచురించిన 'నిర్మాత — షిరిడి దబ్బాలు' చాలా బాగుంది.

యాళ్ళబండి మారియ్య నాయుడు (నవ్వడగారు)

* * *

శివల జగన్నాధరావుగారి కథ 'శాపుల్ దప్పెన్' చాలా బాగుంది. కాని 'ఎక్కడా తుపాకి వేస్తే గాళ్ళేదు' అనే మాట మాకు అర్థం కాలేదు. 'స్వయంకృతం' కథ చాలా బాగుంది. అందులో భాగ్య పాత్ర వాస్తవికతకు చాలా దగ్గరగా ఉంది.

టి. కామేశ్వరీదేవి (విడవలూరు)

* * *

'గీత' కథ చదివాను. దాన్లో, రైల్వే స్టేషన్ ఫలహారశాలలో హీరో కాఫీతాగి డబ్బు ఇవ్వకుండా బయటికి పోవడానికి ప్రయత్నిస్తాడు. కాని మన రైల్వే స్టేషన్ ఫలహారశాలలో 'తిన్న తర్వాత డబ్బు లిచ్చే విధానం' (మామూలు హోటల్సులో లాగా) లేదు. ముందే డబ్బు ఇచ్చి మనకు కావాల్సింది తెచ్చుకోవాలి.

ఆరగ నిర్మల (గుంటూరు)

* * *

24—3—72 ఆంధ్రపత్రిక వారపత్రికలో 'చేజారని స్వర్గం' బాగున్నది. ఈ కాలమునకు సరిపడే కథను మాకు అందించిన రచయిత్రికి ధన్యవాదాలు.

ఎం. ఎం. అశోకుడు (సూళ్ళూరుపేట)

* * *

24—3—72 సంచికలో ప్రచురించిన నాగ చంద్రావతి గారి 'స్వయంకృతం' ఎంతగానో ఆకట్టుకొంది. నేటి సమాజ వ్యవస్థలో నిత్యము కనవచ్చే వ్యక్తుల మనస్తత్వాలని సహజంగా, స్పష్టంగా సవివరించి చక్కటి కథా సంవిధానం ద్వారా సరళమైన శైలిలో అందంగా, ఆకర్షణీయంగా పాఠ గాతి మధురమైన సంధాలో మాకు అందించారు.

యం. వి. ఆర్. కృష్ణ (వరంగల్లు)

23—3—72 ఆంధ్రపత్రిక వారపత్రికలో పద్మజవాణి గారి 'చేజారని స్వర్గం' అను కథను చదివాము. కథ చాలా బాగానే వుంది.

ఎస్. సరోజినిదేవి (తాడిపత్రి)

*

పలివేటి నాగచంద్రావతి గారి 'స్వయంకృతం' కథ చదివాక వ్రాయకుండ ఉండలేక పోతున్నాను. నా జీవితంలో జరిగిన అనుభవాన్నే నాగ వ్రాసారేమో!— అనిపిస్తుంది. కథ వాస్తవికంగా ఉంది. ముగింపుకోసం ఎన్ని పత్రిక ఎప్పుడు వస్తుందో...

జె. శేషయ్య (స్వర్గబాగ్)

* * *

శ్రీ రమణ 'సమ్మకాలు' కథలో కిశోర్‌లాగా అందరగా వుండాలని, ఈ బ్రాందీ యుగానికి ఎవరూ అలవాటు పడకూడదని నేను కోరుచున్నాను.

మద సుబ్బరాయుడు (తిరుపతి)




ప్రతివారికీ
రక్షణ
కావాలి
ఈ రక్షణ బాక్టీరియానుండి, చెమట
వాసననుండి—మీరు, ఇతరులు
సంకోచపడే అవస్థనుండి—
జి-11 కూడిన
సింథాల్ టాయిలెట్ పౌడరు
మీకీ రక్షణలన్నీ ఇస్తుంది.
ఇవేకాదు—సువాసన...
సుమసుగంధము.
సింథాల్—
దుర్గంధములనుండి
సంపూర్ణ రక్షణనిచ్చు
టాయిలెట్ పౌడరు
CINTHOL
DEODORANT
LUXURY
TOILET POWDER
WITH G-11
(Hexachlorophene)
BY
Godrej
(Interpub/GSP-4/72 R Tel)

ముఖచిత్రం

ముద్దులొలికే ముచ్చటైన ముఖ చిత్రం ఇచ్చింది పత్రిక్కి నిండైన అందం. స్వయంకృతం ఆడవాళ్ళ ఈర్ష్యాసూయలకు చక్కని ప్రతిబింబంగా చిత్రించు కొచ్చారు రచయిత్రి. సంవత్సరాదినే, ఇంత చక్కని పత్రిక అందుకున్నందుకు చాలా ఆనందంగా వుంది.

కె. వి. సుబ్రహ్మణ్యం, టి. కె. మోహన్ (గురజాడ)

సీరియల్

మా (మీ) పత్రిక ఈవారంది చాల బావుంది. రాగధార మంచి రసవత్తరంగా నడుస్తుంది. ఈ వారం ముఖచిత్రం మమ్మల్ని ఎంతో ఆకర్షించింది. నాలుగు మంచాలు కూడ బావుంది. కథలన్ని బావున్నాయి.

ఎస్. రమేష్ బాబు (కర్నూల్)

వ్యాసాలు

ఉగాది సంచికలో ప్రచురించిన నిర్మాత—శిలిండబ్బాలు అను వ్యాసం చదివినంతసేపు నవ్వొచ్చిందంటే నమ్మండి. సినిమా తయారీలో నిర్మాత దర్శకుడు, నాయిక నాయకుడు పడే అవస్థల చక్కగా తెలిపారు

—వావిలాల రమాకాంతం (కోనాపూర్—పెంబట్ల)

* * *

కె. రామలక్ష్మి గారి 'మాటమార్పు' చాలా సహజంగా ఉంది. మాటమార్పులవల్ల ఒక్కొక్కసారి పెద్ద పెద్ద ఉపద్రవాలు వస్తూవుంటవి.

—ఆడెప్పు జయరాములు (లచ్చపేట.)

* *

(24—3—72) కథలల్లో కేవలం 'కుటుంబ నియంత్రణ'కు ప్రాధాన్యత ఇస్తూ, అధిక సంతానం వల్ల కలిగే బాధలను చూపి ఇతివృత్తంను కూడుకొని వున్న కథ 'చే జారని స్వర్గం' చాలా బావుంది. అయితే కొన్ని సందర్భాలలో హరికృష్ణ

ఉత్తరాలు

అన్నమాటలు అందరికి మెప్పు కాదు. అంత చిన్న వయసులో అలాంటి మాటలు. ఏమయినా కొంత కొత్తదనం వుంది.

యన్. యుగంధర్ (కరీంనగర్)

* * *

21—3—72 పత్రికలో 'బెల్ బాటమ్' షర్టును గురించి తెలిపినందుకు చాల ధన్యవాదములు. కథల్లో 'నమ్మకం, గీత' కథలు మమ్మల్ని ఎక్కువ ఆకర్షించాయి. రామలక్ష్మిగారి జవాబులు కొంటెగా, వ్యంగ్యంగా, సరిపోయినట్లుగా (ప్రశ్నకు) నవరసభరితంగా ఉంటున్నాయి.

డి. విజయలక్ష్మి (చీరాల)

సినిమా బాలట్

సినిమాబాలట్‌లో (69 లో ఉత్తమ నటి, 70 లో ఉత్తమ దర్శకుడు తప్ప) మూడేళ్ళనుంచి వరుసగా ఒకే నటీనటులు ఉత్తములుగా ఎన్నికవుతూ వస్తున్నారు. ఈ '71 బాలట్ ఫలితాలలో ఎన్నికైన ప్రతివారికీ 60% కి తక్కువ కాకుండా వోట్లు వచ్చాయి. దీన్నిబట్టి చూస్తుంటే ప్రేక్షకులకి ఆ నటీనటులపట్ల 'క్రేజు' ఇంకో మూడు నాలుగేళ్ళవరకు అదేవిధంగా ఉండేటట్లు తోస్తోంది. ఈ పరిస్థితుల్లో మీరు ఇంకా సినిమా బాలట్‌ను నిర్వహించడం అనవసరమేమో!

రాయప్రోలు నరసింహమూర్తి (తణుకు)

మీకు తెలుసా?

'మీకు తెలుసా' శీర్షికలో (ఉగాదిసంచిక) బేబీ రోజారమణి అన్నారు. మీరింకా బేబీగానే చూస్తున్నారు కాబోలు!

కుమారి ప్రతిభారెడ్డి (గుళ్ళదూర్తి.)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 7-4-72
శ్రీ పరీధావినామ సం॥ చైత్రమాసం॥ బ॥ అష్టమి

సంపుటము: 65 సంచిక: 33

స్థాపితము:
1908

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి. మద్రాసు - 1


విడి ప్రతి వెల 50 పైసలు

పోస్టుద్వారా

సంవత్సర చందా	31.20
6 మాసముల చందా	15.60
3 మాసముల చందా	7.80

విషయానుక్రమణిక


అధికారంలో ఉన్న పార్టీ
ఇప్పుడు ఇతను ఇంతగా పెరిగి పోయాడు ఇప్పుడితనికి నేను గుర్తున్నానన్న నమ్మకం ఏమిటి?
ఓటరు
నా కిరసనాయిల్ దీపాన్ని ఆర్పేయకండి!
పేద ప్రజ
నగ్నంగా లేకుండా ఏదో ఒకటి అడ్డు పెట్టుకోవడం
ఎన్నికలలాగ మోసం జరిగిందనే ఆరోపణ
ఇప్పుడు నే చెప్పినట్లు ఆడు!
పాక్
చైనా
భారత ఉపఖండంలో ఉద్రిక్తతని పెంచడానికి చైనా ప్రయత్నం



కథ
లల్లపల్లి, కందుల
మాటలు
కె.వి.యస్.శర్మ

సినిమాకి ఓ కథ

చౌదరి పీఠగుగుమీద కూర్చుని పొగాక్కాడ పిడుగ్గా చుడుతున్నాడు. ఆతనికసింటూ చేతుల్నలుపుకుంటూ ఆచారి నిలబడ్డాడు. చౌదరికి తప్పనిసరైనా పొట్లు లేకపోతారేమో అని ఎదురు చౌదరికి పొగాకు పంట, పొగాకు వ్యాపారం, ఇంకటూకున్నవాళ్లతో భేదాభిప్రాయాలు ఉన్నాయి. ఎవరికీ పొగాకువిషయంలో- బాకకాదు. ఒక్క వెంకట్లక్ష్మిని మాత్రం బావా అని పిలిపిస్తాడు. చౌదరి నమ్మకాల్లో పొగాలం దపుడంచిన వాడే పొగాకు దానం చేస్తాడనేది ఒకటి. ఆచారికేమో చుట్టలు చూస్తే నోరూరుతుంది. చేతివేళ్లు నలుకుతాయి. పూర్వం రెండు మూడుసార్లాచారి, చౌదరిని చుట్టలడిగి లేదనిపించుకున్నాడు. పైగా మరో సారి పొగాక్కాడడిగితే మామూలుగా ఇచ్చే తోట కూర కాడ కూడా ఇవ్వనని చౌదరి తెగేసి చెప్పాడు. అందుకనే ఆచారి నోరూరినా నోరెత్తలేదు. ఆఖరికి చుట్ట చుట్టుకుని అదిముట్టించుకున్నాక చౌదరియే అడిగాడు.

'ఏటయ్యా ఆచారి గోరికాడ నక్కలాగా నాఇంటికాడ నిన్నట్నుంచి కాపేసావ్! కన్నమేస్తావా?' అని.

'ఎంతమాట! ఈమధ్య పొగాకు వ్యాపారంలో లాభాలొచ్చాయని సినిమా తీసే ఎత్తులో ఉన్నారని వెంకట్లక్ష్మి చెప్పింది.' అని ఆచారి వెంకట్లక్ష్మి పేరెత్తగానే చౌదరి కస్సుమంటూ,

'నీకు యెంకటలచ్మికి సంబంధమేటి? దానిగడపెక్కినోళ్ల కాళ్లిరగ్గొడతాను' అచారిని నిలదీసాడు అనుమానంగా

'అప్పుడప్పుడు సినిమాల్లో లాగా అపార్థం చేసుకున్నారు. వెంకట్లక్ష్మి పీరు తనకిచ్చిన డబ్బు రూపాయికి పది పైసల వడ్డీకి ఫ్రాన్స్ తిప్పుతుంది. ఆ సంధ్య పోత్తుగా సిగరెట్లకి డబ్బుల్లేక ఓ అర్ధరూపాయప్పు కావాల్సి అన దగ్గిర కెళ్ళాను. తను అర్ధ రూపాయికాసు నా చేతిలో పెడుతూ అంది కదా 'నెట్టు దరిదరంతో' యాడన్పోతే వా చౌదరి బావకి సలహా చెప్ప సినేమా తీయించకూడదూ! నాలాటోళ్ళ బొమ్మ తీయాలని మూసర్పాపడి పోతున్నాడు. మంచి ఇంగిలీసు కథ గుంజేస్తే ఆడిస్తాయనేయి' అందండి' అంటూ తన మంచితనం వెల్లడించుకున్నాడు ఆచారి. చౌదరి నమ్మినట్టు కన్పించాడు. కథలు కల్పించి చెప్పగల సరుకు తనలో వున్నందుకు ఆచారి

లోలోపల ఆనందించాడు.

'అయితే నీ యెరికతో మంచి ఇంగ్లీసు కతుందా?' అనడిగాడు చౌదరి. ఆచారి నొచ్చుకుని 'ఇంగ్లీసుకథల ఖర్మేమిటండి. నూరు పైసల తెలుక్కథలున్నాయి. అసలు కథలో ఏముంది. కథ చెప్పే విధానంలో వుంది కాని.' అన్నాడు. అతగాడి చూపులు అతని వశంతప్పి పొగాకు మీదకు పోయాయి.

చౌదరి గమనించాడు. గమనించటంచేత వళ్ళు మండింది. 'ఏటయ్యా నక్కచూపులూ నువ్వూను. యాపారంలో మోమాటాలు పనికిరావు. కత్చెప్పి దల్చుకుంటే సెప్పు. లేకపోతే పో. అంతేగాని పొగాక్కాడ నేనిచ్చేది లేదు. రేపు నాదగ్గరో పన్లో కుదుర్తా వేమో కూడాను! గుర్తుంచుకో అనుకున్న జీతపు డబ్బులు కాక అంగుళపు ముక్క పొగాక్కాడైనా యెట్టను' అని చౌదరి ఖండితంగా ఆచారికి చెప్పాడు.

ఆచారికి చౌదరి తన్ని నక్కతోపోల్చటం నచ్చలేదు. పైగా నక్కచూపులంటాడు. తనకిష్టమైంది కళ్ళముందాడుతూ అందకుండా పోతుంటే కల్గేబాధ చౌదరికేం తెల్సు. చౌదరి చేతిలో పొగాక్కాడ చూస్తుంటే తనక్కలిగేబాధ ఆకలితోవున్న నక్క కళ్ళెదుట చిన్నగొర్రెపిల్ల చెంగు చెంగున గెంతుతూవుండి తిందామంటే వీల్లేకుండా రాక్షసిలాంటి కుక్క ఆపక్కనే వున్నప్పుడు నక్క కుండే బాధ. అందుకే తనచూపు ఆకలితోవుండే నక్కచూపులా వుంటుంది. ఆకలితోవున్న నక్క....వుపవాసం చేసిన నక్క...నక్క వుపవాసంకథ... ఆచారి బుర్రలో మెరుపు మెరిసింది. చిన్నప్పుడు చదువుకున్న కథకి గొప్ప సైకలాజికల్ ట్రీట్‌మెంటివ్వవచ్చు. అందులో బోల్డు జీవిత సత్యాలున్నాయి. తను చౌదరి చేత ఆ సినిమాయే తీయించాలి.

'తమరు నక్కంటే గుర్తొచ్చింది. పురాణం నక్కవుపవాసం కథని సినిమాగా ఎందుకు తియ్యరాదు?' అని అడిగాడు ఆచారి.

'ఆకత మాసిన్నోడు సంతమూవలోనో యెందులోనో సదువుతుంటే యిన్నా.... అది సిన్మాకెట్టా పనికొస్తది? సిన్మా కొచ్చేవోళ్ళు మాసిన్నోడిడోళ్ళు కారే! సిన్మా అన్నాక ఎన్నంగులుండాలా, ఎన్ని కతలుండాలా!' అని చౌదరి తేల్చి పారేసాడు.

'అమ్మమ్మ ఎంతమాట. ఆకథనిమ్మించిన కథలు ప్రపంచసాహిత్యంలోనే అరుదు. అయినా కథల్లో ఏముంది! చెప్పే విధానంలో వుందికాని' అన్నాడు ఆచారి.

'ఆమాటిందాకట్నుంచి యింటున్నానయ్యా! ఏదీ నువ్వుసెప్పిన కత సిన్మాకి పన్కొచ్చేలా సెప్పు సూద్దాం!' అని చౌదరి సవాలేసాడు. ఆచారి వో నక్కచూపులాంటి చూపు పొగాక్కాడకేసి పారేసి నాలికతో పెదిమలు తడుపుకుని తడి పెదిమలు వేల్తో తుడుచుకుని కథ మొదలెట్టాడు.

"మొదటి దృశ్యంలో తెరంతా చీకటి పులుముకు నుంటుంది. రెండు నిముషాల పాటు ఆకలి ఆకలి అంటూ పాట వుంటుంది. ఆ పాటలో ధనికుల అజీర్తి పొట్టలు, బీదల మాడే డొక్కలు లాంటి మాటలన్నీ వస్తాయి. అల్లాంటి కమ్యూనిస్టు పదజాలంతో సినిమా తీస్తే గల్లా పెట్టె తప్పకుండా నిండుతుంది. మనుషులు మారాలి సినిమా చూసారా! అల్లా అన్నమాట. చీకట్లో రెండు కళ్ళు చూపిస్తాం. ఆ కళ్ల చూపుల్లో దైన్యం కన్పిస్తూ వుంటుంది. ఆ చూపులే నక్క చూపులు. భావం స్ఫురించటానికి తెర మీద కుడిచేతి పై మూల అంగట్లో మిటాయికేసి ఆశగా చూస్తున్న ముష్టి దాన్ని చూపించచ్చు. ఎల్లాగో ముష్టిదన్నాం. కనుక దానికి చాలీచాలని బట్టలు కడ్తాం అంటే సెక్సప్పీలు పెడ్తాం. అల్లాంటి సీన్సు కత్తిరేస్తే వాళ్లని దేశద్రోహులను కుంటారేమో నన్న భయం కొద్దీ సెన్సారువాళ్ళు ఆ సీనుల జోలికి పోరు. ఇంతకూ ఏం చెప్తున్నాను" అని ఆచారి ఆగాడు.

"సోది" అని బయటికి విసుక్కున్నాడు నిర్మాత హోదాలోవున్న చౌదరి. ఆ పైన "యిట్టాంటి యివరాలు తరువాత్తాసుకోవచ్చుగాని కత టూకీగా సెప్పు' అని గదమాయించాడు.

"నేను ప్రతి చిన్న వివరం విషయంలోను శ్రద్ధ తీసుకుంటానని మీరు గుర్తించారు. అదే టెన్ తప్పుడెండ్సు. మిగిలిన కథ టూకీగా చెప్తేస్తాను. మన కథలో హీరో నక్క. సహజంగా మంచిది. కాని సమాజం నక్కని చెడ గొట్టింది' నక్క చెడిపోయిందంటే కారణం ఎవరు? సమాజం. ఆ నక్కకి చాలా రోజులుగా తిండిలేదు. అందుకని దొంగతనానికి పూనుకుంది. సరిగ్గా దొంగతనం చెయ్యబోయే సరికి నక్కలో తెల్లనక్క బయటికి వచ్చి వారిస్తుంది. కాని ఇంతలో నల్లనక్క బయటికి వచ్చి అభినయంతో హోరాహోరి యుద్ధం చేస్తుంది. ఆకలిముందు తెల్లనక్క వోడిపోతుంది. నల్లనక్క విజయ గర్వంతో 'వూ' అని కుయ్యబోయి కూస్తే మనుషులు మేలుకుని న్యూసెన్సు కేసు పెడతారేమోనని మానేస్తుంది. అప్పుడు నక్క దొంగతనంగా వో పాక చుట్టూ వున్న ఆవరణలో జొరబడి వో కోడి పెట్టను నోట కరుచు కుంటుంది. కోడిపెట్ట హృదయ విదారకమైన అరుపు అరవటంతో ఇంతసేపు హాల్లో వున్న నిశబ్దంపోయి గొడవ గొడవగా శబ్దాలు వినిపిస్తాయి. ఆ శబ్దానికి మేలుకున్న కుక్కలు తరుముకురాగా నక్క పరుగెత్తుతుంది. అల్లా పరిగెత్తడంలో నోట్లో కోడి పెట్ట జారిపోతుంది. ఒక్క క్షణం నక్క జారిపోయిన తిండికేసి జాలిగాచూసి తిరిగి పరుగు లంకించుకుంటుంది. అల్లా పరిగెత్తుతూ పోయిన నక్క వో గుట్ట మీదకు జేరుకుంటుంది. దానిమీదకున్న దారి చాలా కష్టమైంది. సరిగ్గా నక్క గుట్ట పై భాగానికి చేరేసరికి కుక్కలు దిగువభాగాన్ని చేరుకుంటాయి. ఇంత వరకు జరిగిన కథలో నక్క గుట్టమీద ఎందుకుంది అన్న పాయింటు ఎస్టాబ్లిష్ చేసాం. ఈ మాట గుర్తుంచుకోండి. ఎస్టాబ్లిష్ చెయ్యటం అంటే తెలివైన ప్రేక్షకులు "ఇల్లాగే ఎందుకు జరిగింది? ఇంకోలా ఎందుకు జరగలేదు?" అంటూ నిలదీయకుండా జాగ్రత్తపడ్డం అన్నమాట' ఆచారి వూపిరికోసం ఆగాడు.

"తరువ్వొచ్చిన కుక్క నయాలాలమాటేటి?" అనడిగాడు చౌదరి.

"చెప్తాను. కొంచెం మీరు వోపిక పట్టాలి. అయితే మీరు వోపిక పట్టలేక వాటి మాటేటి అని అడిగారంటే కారణం కథలో వున్న సస్పెన్సు. సస్పెన్సు అంటే పట్టు అన్నమాట. అదల్లా నిలబెట్టటమే గొప్ప కథకుడి లక్షణం. అందుకని ఆ సీను అక్కడ కట్ చేస్తాం అంటే

కాస్సేపోవుతాం. ఆపి ఆ గుట్టకి దూరంగా వున్న ఆనకట్టని జూమ్‌లెన్సు పెట్టి దగ్గరకి లాక్కొస్తాం. అక్కడ ఆనకట్ట మీదున్న కాపలా మనిషి హడావిడి పడుతుంటాడు. ఆనకట్ట కెగువభాగంలో నీటి మట్టం పెరిగి పోతోంది. ప్రతి రెండేసి క్షణాలకి నీటి మట్టాన్ని దగ్గరగా చూపిస్తాం. ఆ పైన వాచ్‌మన్ తల తిరుగుతున్నట్లు చూపించటంకోసం కెమెరా గిర్రున తిరుగుతుంది. సూపర్‌వైజరు నైట్ క్లబ్బులో వున్నాడు. ఆయనొచ్చి గేట్లు తెరవకపోతే ఆనకట్ట విరిగిపోతుంది. వాచ్‌మన్ ఫోను చెయ్యబోతే ఫోను పని చెయ్యదు. అత్యవసర పరిస్థితుల్లో ఫోన్లు పని చెయ్యవు. ఆంబ్యులెన్సు టైర్లలో గాలుండదు. సున్నాసున్నా తిప్పితే పోలీసు స్టేషన్లో ఎవరూ ఫోనెత్తరు. ఎత్తినా ఫోనుమీద ఎవరూ కంప్లైంట్లు తీసుకోరు. మీకుతెల్సకదా!"

"తెలవకపోటం యేటి! మా యింట్లో రాత్రి దీపాలుపోతే యియ్యాల పొద్దున్న ఎల్తురొచ్చాక కదా యెలట్రిసిటీ కోల్లొచ్చి బాగు సేసింది!" అన్నాడు చౌదరి ఆచారిని బలపరుస్తూ.

"వాచ్‌మన్ కేం పాలుపోదు. అట్లాంటి పరిస్థితుల్లో అతనికి ఆ పక్కనే ఖాళీ జీపు కనిపిస్తుంది. అది పి. డబ్ల్యు. డి. వాళ్ల జీపు. అది వేసుకుని బయల్దేరాడు."

"డ్రైవింగొచ్చినోడు డ్రైవరుగా వుండక కాపలావోడుగా ఎందుకున్నాడు?" అని అడ్డుకొట్టాడు చౌదరి.

సినిమాకి ఓ కధ

"అది చాలా మంచి ప్రశ్న. మామూలుగా అంతే కాని ఇతగాడికి డ్రైవింగొచ్చు. ఇతను పూర్వం జీపులు నడుపుతుండేవాడు. అయితే వో యాక్సిడెంటులో అతన్చెయ్యి పోయింది. అందుకని ప్రభుత్వం జాలితల్చి వాచ్‌మన్ వుద్యోగం ఇచ్చింది. ఆ ధైర్యంతో అతను జీపేసుకుని బయల్దేర్తాడు. ఆ జీపు సాయంత్రం సూపర్‌వైజర్ వేసుకొచ్చాడు. కాని ఆనకట్ట నుంచి సరాసరి నైటు క్లబ్బుకి కంట్రాక్టరు కారులో వెళ్లాడు. అసలు మొదట్లో సూపర్‌వైజర్‌కి కంట్రాక్టర్ల కార్లలో వెళ్లే అలవాటు లేదు. కాని అతనికి పెళ్లి కావాల్సిన చెల్లెలు, మంచానపడ్డ తల్లి, కనడానికి సిద్ధంగావున్న భార్య, కాలేజీ ఫీజు కట్టాల్సిన తమ్ముడు వుండటంతో పంట కాల్వలకి నీళ్లొదిలినప్పుడు మీలాంటి ధర్మదాత లిచ్చే డబ్బు పుచ్చుకోడం మొదలు పెట్టాడు. ఆ డబ్బులు మిగలటం మొదలయ్యాక తాగుడు, నైటు క్లబ్బులు మొదలయ్యాయి. ఈసారి పక్కవాడి పొలానికి నీళ్లొదలనందుకు డబ్బిచ్చాడో భూస్వామి. ఆ పైన నైటు క్లబ్బుకి స్వంత ఖర్చు మీద తీసుకెళ్లాడు. అక్కడ డాన్సు జోరుగా సాగుతూ వుంటుంది. ఇక్కడ జీపు వేగంగా నడుస్తూ వుంటుంది. వాచ్‌మన్ వంటిచేత్తో బ్రహ్మాండంగా జీపు నడుపుతూ వుంటాడు. ఇటువైపు నీటిమట్టం పెరుగుతూ వుంటుంది. ఆ డాన్సు సినిమాకి హైలైటు. అది వెంకట్లక్ష్మి చెయ్యొచ్చు. తనవంటి మెరుగు... అబ్బ!... నాకు తెల్సకాదు.... కేవలం వూహించి.... కోపం ఎందుకు... మనం మరో లక్ష్మిని బుక్ చేసుకుందాం. గిర్రున తిరుగుతున్న జీపు చక్రాలు, పెరుగుతున్న నీటిమట్టాలు, వేగం పుంజుకుంటున్న డాన్సు... ఆ సమయంలో కుక్కలు, నక్కను పట్టుకోడానికి గుట్టమీద కెక్కుతూ వుంటాయి. ఇంకో క్షణంలో నక్క దొరికిపోయే పరిస్థితి. దూరంగా దేవాలయంలోవున్న వెంకటేశ్వరస్వామిని నక్క ప్రార్థిస్తుంది. దేముడున్నాడన్న మాటకి నిదర్శనంగా ఆనకట్ట విరిగి పోతుంది. చెవులు బద్దలయ్యేలా నీటి హోరు... ఉరకలెత్తి వస్తున్న నీటినిచూసి బతికుంటే మరో నక్కని తరమొచ్చు అంటూ కుక్కలు తోక ముడిచి పారిపోతాయి. నక్క బతుకుజీవుడా అని గుట్ట సగం దిగేసరికి నీరు గుట్టను చుట్టుముట్టేస్తుంది. నక్క మళ్లీ పైకెక్కుతూ వుంటే నక్క వెంబడే నీటిమట్టం పైకి లేస్తూ వుంటుంది. నక్క కొట్టుకుపోతుందా లేదా అన్నది తెరమీద చూడాల్సినదే!"

"ఈరో మునిగిపోతే కతేమవుద్ది!" అన్నాడు చౌదరి తెలివిగా.

"మాసారా! మీకు కూడా సినిమా కథల్సంగతి తెల్సిపోయింది. నక్క ఆ గుట్ట పైభాగం చేరుకునేసరికి నీటిమట్టం పెరగటం ఆగిపోతుంది. అయితే నక్క చుట్టూ నీళ్లు. ఆ నీళ్లు ఆకలిబాధితుల కన్నీరులా వుంటుంది. సుళ్లు తిరుగుతున్న

హారి రామ్



సినిమాకి ఓ కథ

నీళ్ళు ఆకలి ఆకలి అని ఆక్రోశిస్తున్నట్టు అనిపిస్తుంది. నీళ్ళు ఆకలితో చుట్టుపట్ల పళ్ళేలు మింగేస్తాయి. నక్క కడుపులో ఆకలి అల్లాగే వుంటుంది. ఆ ఆకలితో నక్కకి నీరసం వస్తుంది. నీరసంలో మగతగా పడుక్కుంటే వో చిన్న కలొస్తుంది. అంటే మన సినిమాలో వో డ్రీమ్ సీక్వెన్స్ వుందన్నమాట. కావాలంటే కలర్‌లో తీసిపారేయొచ్చు. ఆ కలలో నక్కల నాకలోకం అంటే స్వర్గం వుంటుంది. మన స్వర్గంలో రంభలు, సారాయి వుంటే నక్కల స్వర్గంలో గొర్రె పిల్లలుంటాయి. అవన్నీ చెంగు చెంగున ఎగురుతూ నక్క చుట్టూ నాట్యం చేస్తూ వుంటాయి. ఇంతలో వో చిన్న నీటి 'కెరటం' నక్క కాళ్ళకి తగిలి నక్కకల చెదిరి పోతుంది. కనుచూపు మేరలో తిండి కన పడదు. అప్పుడు నక్క కారోజు ఏకాదశని గుర్తుకు వచ్చి ఆ రోజు వుపవాసంచేసి పుణ్యం సంపాదించు కుందాం అనుకుంటుంది." ఆచారి గుక్క తిప్పుకున్నాడు.

"ఏటి పంతులూ! నక్కల కేకాదశులెట్టా తెలుత్తాయి" అని పప్పులో కాలేసావ్ చూసావా అన్నట్టు చూస్తూ చౌదరి నవ్వాడు.

"అదే ఎస్టాబ్లిష్ చెయ్యబోతున్నా నక్కకి వున్నట్టుండి కొండమీది దేవాలయం నుంచి పదకొండు గంటలు విని పిస్తాయి. ఆ దేవాలయంలో పూజారికి తిథుల ప్రకారం గంటలు కొట్టే అల వాటు. ఆ ఆనకట్ట కడుతున్న రోజుల్లో చాలామంది పనివాళ్ళు చచ్చిపోతుంటే కంట్రాక్టర్‌కి పాపభీతి పట్టుకుంది. అయితే చచ్చిపోయిన పనివాళ్ల కుటుంబాలకి ధన సహాయం చెయ్యటం కంటే ఆ ఆన కట్ట పక్కనే వేంకటేశ్వరస్వామి ఆలయం కట్టించటం చవుకలో తేలేపని అని గుర్తించి వో గుడి కట్టించాడు. ఆ గుడిలో పూజారికి ఏరోజైనా తను దీపం పెట్టక పోతే దేవుడు మొత్తేస్తాడని భయం. వోసారి దీపం పెట్టని రోజు రాత్రి అతను పేకాటలో పది రూపాయలు పోగొట్టు కున్నాడు. అందుకని ఆ జలప్రళయంలో అతను ప్రాణాలకి తెగించి పడవలో గుడి చేరుకున్నాడు. అతను పడవలు నడపటంలో ప్రవీణుడన్న విషయం మనం ఏటా ఆ వూళ్ళో జరిగే పడవల పోటీలో అతనే గెలవటం ద్వారా ఎస్టాబ్లిష్ చెయొచ్చు. అతను గుడిమెట్ల మీగాదు పైకెగబాకుతూ కిందికి జారిపోతూ వుంటాడు. అల్లా కష్టపడి పైకి చేరుకున్న పూజారి పదకొండు గంటలు కొట్టాడు. ఆ గంటలు విని నక్క ఆ రోజు ఏకాదశని పోల్చుకున్నది. పోల్చుకున్నాక ఉపవాసం చెయ్యటానికి నిశ్చయించుకుంది. అది దేవుడి పేరుమీద చేస్తే పుణ్యమన్నా వస్తుంది. లేకపోతే పుణ్యంరాదు. సరికదా మాడటం ఎల్లాగో తప్పదు! గాల్లో ఎగిరి పోవడానికి సిద్ధంగావున్న పేలపిండిని కృష్ణార్పణమస్తు అంటూ మనమే వదిలివేయటం లోనే మన తెలివితేటలు కన్పిస్తాయి. ఇంకంటాక్సు వాళ్ళు మన దగ్గరున్న డబ్బు ఎల్లాగో లాక్కుపోతారని తెలిసి నప్పుడు, దేవుడి హుండీలో వేసెయ్యటం ఉత్తమం. లేక డబ్బు ఎల్లాగో కొట్టుకెళ్ళి పోతోందని మనకి నిశ్చయంగా తెల్సి నప్పుడు మనం సినిమా తీసి కొట్టుకెళ్ళి పోడం తెలివైన పని. ఎల్లాగో సినిమా తీస్తున్నప్పుడు అది నీ కోసమేనని వెంకన్న పట్ల భక్తితో అంటే, ఆ ఆడకూతురు ఏమి సంతోషించి మిమ్మల్ని సంతోష పెడుతుంది. డబ్బుపోయినా ఇమేజన్నా దక్కుతుంది. అంటే నక్క వుపవాసం చెయ్యడానికి నిశ్చయించుకోడం వెనుక ఇంత ఆలోచన వుందన్నమాట."

"అట్సరేలే! ఈ పిడకలేటెందుకు మధ్యలో" అన్నాడు చౌదరి ఇంకంటాక్సు వాళ్ళ మాట గుర్తొచ్చి ఇబ్బందిగా కదులుతూ.

"నిజమేనండీ. ప్రేక్షకులమీద దెబ్బ కొడితే వాలుకేసి కూడా రారు. ఇంతకూ నక్క ఆ రోజంతా నిష్ఠగా ఉపవాసం చేస్తూవుంటే ఆ రోజు సాయంత్రం నీళ్ళలో నక్కవైపు వో గొర్రెపిల్ల కొట్టుకొస్తూ నక్కకి కనిపిస్తుంది. నక్కకి నోరూరుతుంది. ఉపవాసం చేయటానికి మరో అవకాశమే రాకపోతుందా! ఏకాదశులు వచ్చినప్పుడల్లా పరిపోటుకొస్తాయి. గొర్రెపిల్ల లాపు' ఈ మధ్య గొళ్ళల గోపి మరీ కట్టుదిట్టం పెంచేసాడు" అనట్ట

ప్రశ్నకోసం ఆగాడు.

"మద్దెలో గోపీ యవరు? చౌదరి అడగనే అడిగాడు.

"అతను వాళ్లమ్మ కొకడే కొడుకు. అందుకని చిన్నప్పుడు గోపీకి గారాబం ఎక్కువై చదువు రాలేదు. గోపీ ఎనిమిదో ఏట వీధి బడిలో చేరాడు. ఏడాదికో అంకె చొప్పున పదిహేడేళ్లు నిండేసరికి తొమ్మి దంకెలు నేర్చుకున్నాడు. వాడు పద్దెనిమిదో యేడు నడుస్తుండగా ఒకటివేసి పక్కన సున్నాపెట్టటానికి ప్రయత్నిస్తున్నరోజుల్లో వాళ్ళ పక్కింటి పిల్ల సీత ఎనిమిదేళ్ల అమ్మాయి బడికొచ్చి "గోపీ మీ అమ్మ సచ్చిపోయింది" అని చెప్తుంది. ఈ వేషానికి మనం కావాలంటే వో బాల తారను పెట్టు కోవచ్చు. అప్పుడు గోపీ "అమ్మా!" అని హాలదిరి పోయేటట్టు కేకవేసి పలక పంతులు దగ్గరే వదిలేసి ఇంటికి పరిగెత్తు తాడు. వాళ్లమ్మ గోపీకి మిగిల్చి పోయిన ఆస్తి గొర్రెలు. అందుకని గోపీ వాటిని గాస్తూ రాత్రి ఒకటి... రెండు.. మూడు.. తొమ్మిది... బొల్లు అంటూ లెక్కబెట్టు కుని పడుక్కునేవాడు. గోపీకి లెక్కరాక పోడం వల్ల నక్క పని తేలికైపోయింది. రోజు కో గొర్రె చప్పున తినేయటం మొదలు పెట్టింది. ఇందులో మనం చదువు అవసరం గురించి దేశభక్తి జోడించి బోధిస్తాం!"

"సదవవుసరం మన్దేశంలో యాడుంది నా కుందా! మా బామ్మర్ది పెసిడెంటు సేరయ్య కుందా?" చౌదరి ఆచారిని సరి దిద్దాడు.

"అదీ నిజమే లెండి. పోనీ ఆ పాట తీసేద్దాం. ఇంతకూ ఇలా వుండగా వో రోజు గోపీ గొర్రెలు తొమ్మిదేవున్నట్టు బొల్లులేనట్టు గుర్తిస్తాడు. ఆ మర్నాడు ఎనిమిదే వున్నట్టు తొమ్మిది లేనట్టు పోల్చేసుకుని కట్టుదిట్టం పెంచేస్తాడు. దాంతో నక్క నాలిక తుప్పట్టి పోయింది. అందుకనే నీళ్లల్లో కొట్టుకొస్తున్న గొర్రె పిల్లను చూస్తుంటే నక్కకి కొంబులలు కూసినట్టు, పూలు విచ్చుకున్నట్టు, లక్ష రకాలుగా ప్రపంచం కన్పించ సాగింది. అయితే గొర్రెపిల్ల దగ్గర కొచ్చినట్టే వచ్చి ప్రవాహంలో దూరంగా కొట్టుకు పోతుంది. నక్క వుపవాసనం భంగంకానం దుకు సంతోషించింది. ఆ పైన మరో రెండ్రోజులకి నీరు తీయకపోటంవల్ల ఆ గుట్టమీద ఆకలితో చచ్చిపోయింది. దాని ప్రాణం లీసుకు వెళ్దామని వచ్చిన యమ దూతల్ని అడ్డుకొట్టి విష్ణుదూతలు ధ్దాన్ని వైకుంఠానికి తీసుకు పోతారు. సినిమా ఏకాదశీ వుపవాస మహత్యం గురించిన పాటతో ముగుస్తుంది." ఆచారి కథ పూర్తి చేసాడు.

"బావుంది" అన్నాడు చౌదరి. అది మాట వరుస కన్నట్టుగా.

"పెరట్లోకి పోయి తోటకూర కాడ పీక్కోనా" అని అడిగాడు ఆచారి.

"ఇయ్యాలేకాదశి కామోసు. వొద్దుం డవా?" అని నవ్వాడు చౌదరి. ఆచారి నిర్మొహమాటంగా నవ్వాడు. ●

ఫలానాదేశంలో రోగులు - వారి తెగ(గు)లు

ఫలానాదేశం అంటే ఏదేశమా అని ఆశ్చర్య పోతున్నారా! ఫలానాదేశం నాగరికత (సివిలిజేషన్) అభివృద్ధి చెందిన ఏ దేశమున్నా కావచ్చును. నాగరికత, ఆధునికత ప్రతిబింబించేదే సంఘం. సంఘంలోనివ్యక్తు లలో రోగులు కూడా ఉంటారుకదా ? వారిలోని ప్రత్యేకతలే ఈ వ్యాసంలోని సారాంశం.

వారిలోని తెగలు యిలా ఉంటాయి.

విజ్ఞులు :

వీరు వైద్య శాస్త్రమంతా తమకు తెలుసను కుంటారు. వీరివైద్య పరిజ్ఞానానికి ఆధారాలు టెలివిజన్, వైద్యులను గురించిన నాటకాలు, నవలలో వైద్యులను గురించిన వర్ణన యిత్యాదులు. వీరి అంచనా ప్రకారం వైద్యశాస్త్రం చాలా తేలిక 'పిడుక్కూ, బియ్యానికి ఒకటే మంత్రం అన్నట్లు ప్రతిరోగానికి పెన్సిలిన్ సూది విరుగుడు' అని వీరి అభిప్రాయం.

ఒకావిడ డాక్టరు దగ్గరకు వచ్చి 'నాకు అయిదురోజులనుంచి జలుబుగా ఉంది. పెన్సిలిన్ యింజక్షన్ యిప్పించండి' అని ప్రాధేయపడింది. తనకే ట్రీట్‌మెంట్ చెప్పొచ్చిందుకు వళ్ళుమండి, ఆశ్చర్యపోయి డాక్టరు గారు చూస్తూంటే 'ఏమిటి అలా చూస్తారు! ఆయింజెక్షన్ తీసుకోడం నాకే తెలిస్తే మీదగ్గరకు వచ్చేదాన్నేకాదు' అని ఆవిడ సమాధాన మిచ్చింది. డాక్టరుగారు ఆమెకు గుణపాఠం నేర్పించాలని, 'మీరు ఏంపని చేస్తారు.' అని అడిగారు వినయంగా. కారు మెకానిక్ అని సమాధానం వచ్చింది. 'మరి కారు ఎలా బాగుచేయాలో నాలాంటి వాడు మీకు నేర్పించడానికి ప్రయత్నిస్తే మీరు ఏమనుకుంటారు.' అని అడిగారు డాక్టరుగారు. 'కారు రిపేరు చెయ్యడంలో నేను మిమ్మల్ని మోసం చేయవచ్చుగాదా! అలాగే నన్ను మీరు మోసం చేస్తారేమో నని నాభయం.' అని రకమని సమాధానం యిచ్చింది ఆ నారీమణి. ఈ తర్కానికి తట్టుకోలేక మరి సమాధానమివ్వలేదు. ఆ వైద్య మహాశయులు.

ఒకతను హడావిడిగా కాజువాలిటీ వార్డులోనికి వచ్చాడు. 'డాక్టర్ మిమ్మల్ని త్వరలో చూస్తారు' అని నర్స్ ఆయనకు చెప్తూంటే 'నేను డాక్టర్‌ను చూడడానికి రాలేదు. కడుపులో పైత్యంగాఉంది. పెన్సిలిన్ యింజెక్షన్ యిస్తే వెళ్ళిపోతాను' అని మొరాయించాడు.

బద్ధకస్తులు మరియు అజ్ఞానులు :

వీరు డాక్టర్ అడిగే ప్రశ్నలకు సమాధానాలు యివ్వలేరు.

అర్ధరాత్రి ఒక యువతి తనకూతురు 'ఏవో' మాత్రలు మింగిందని కాళీసీసా పట్టుకొచ్చింది. 'అవి ఏం మాత్రలు? ఎన్నిమింగింది ? ఎన్నిగంటలకు మింగింది?' మొదలగు ప్రశ్నలకు 'మీ ప్రశ్నలకు నేను సమాధానం చెప్పలేను బాబూ! ఆమాత్రం కనుక్కోలేక పోతే యింక డాక్టర్లు ఎందుకు' అని సవాలుగా చూసింది ఆవిడ. రోగుల సహకారం ఎంత సహాయకరమో వీరికి తెలియదు కాబోలు.

కేజువాలిటీ వార్డుకు తెల్లవారుజామున వచ్చి 'నాకు 4 సంవత్సరాల క్రిందట వచ్చిన జబ్బులాంటిదే వచ్చింది యిప్పుడూ' అని చెప్పింది ఒకావిడ. ఆజబ్బు గురించిన వివరాలు అడిగితే 'నాకేసుగురించిన వివరాలు అన్నీ రికార్డుగా మీ ఆస్పత్రిలోనే ఉన్నాయి చూసుకోండి!' అని ఆమె బిరుసుగా సమాధానమిచ్చింది. అడిగినదానికి రెండుముక్కల సమాధానం చెప్పడానికి ఈమెకేమికష్టమో!



రాణీ సాహెబాలు

ఆస్పత్రిలోనికి రాగానే అందరూ అడుగుమడుగు లొత్తాలని కొందరి అభిప్రాయం. చేతిమీద కుక్క కరిచిందనివచ్చింది ఒక నారీరత్నం. (గాయం ఒక అరఅంగుళంమేర రక్తం గడ్డకట్టుకు పోయింది.) ఒక రెండు నిమిషాలు నిలబడి 'యిక్కడ రెండు గంటలనుంచి పడిగాపులు గాస్తున్నాను. నెత్తురు కారిపోతూంది. చచ్చిపోయినా దిక్కులేదు' అని అరవడం ప్రారంభించింది.

కోర్టు వీరులు



డాక్టర్లను కోర్టు కీడ్వడం ఫలానా దేశంలో కద్దు. కారు ప్రమాదంలో ఒక యువతికి ముఖం మీద పెద్దగాయమయింది. రక్తం ధారగా కారిపోతూంది. రక్తస్రావాన్ని అతికష్టంమీద ఆపి, ఆగాయాన్ని సూచర్ చేస్తున్నాడు డాక్టర్. 'నాముఖం మీద ఏమాత్రం స్కార్ వచ్చినా మిమ్మల్ని కోర్టుకు తీసికెళ్తాను' అని ఏమాత్రం సంకోచం లేకుండా వచ్చిన బెదిరింపు విని నిర్ఘాంతపోయాడు వైద్యుడు.

అర్ధరాత్రి హైవే (రహదారి) మీద కారుప్రమాదంలో చిక్కుకొని స్పృహ కోల్పోయిన ఒక వ్యక్తికి, మానవ సహృదయతమీద దృఢ విశ్వాసం ఉన్న ఒక

వైద్యుడు తను జరుగురు పనిమీద వెళుతూ కూడా ఆగి, ప్రథమ చికిత్సచేసి ప్రాణాలు కాపాడాడు. 6 నెలల తర్వాత ప్రథమ చికిత్స సరిగా చెయ్యలేదని, కోర్టులో హాజర్ కమ్మని తనకు తాకీదు అందినపుడు తను ఆరోజు ఆగి ఆవ్యక్తి ప్రాణాలు కాపాడడం ఎంతమటుకు సమంజసమో ఆయనకు అర్థంకాలేదు.

కొన్ని తమాషాలు కూడా జరుగుతుంటాయి. ఒక యువతి రాత్రి 9 గంటలకు [illegible] కిటికీదగ్గరికివచ్చి 'గర్భనిరోధపు మాత్రలు దయచేసి ఈ రోజుకు ఇప్పించండి. నాది పొరుగూరు. మాత్రలు కొందామంటే కొట్లు కట్టే

(62వ పేజీ చూడండి)

ఒక వారం విపరీతం

పాలాక్షుడు

కంచికిపోతే...

ఢిల్లీ హడ్సన్ లైన్సుకు చెందిన రమేష్ అనే అతను దారేపోయే ఆడువారిని శత విధాలుగా వేళాకోళం చేస్తూండగా అదే ప్రాంతంతానికి చెందిన ప్రకాష్ అనే అతను వారించబోయాడట. దాంతో వారిద్దరికి వాగ్వివాదం వచ్చి చేతులకు పని కలిగేలోగా చుట్టు పక్కల జనం వారించారట. అయినా, వారికి పరస్పరం కోపం చల్లారలేదట. తత్ఫలితంగా 15వ తేదీ సాయంత్రం ప్రకాష్ ఒంటరిగా కనుపించే సరికి రమేష్ ఆతనిమీదకు లంఘించి, కత్తితో ఆతన్ని శక్తివంచన లేకుండా పొడిచి చంపి, పారిపోయాడట.

బాంక్ డబ్బు స్వాహా చేసిన ఉద్యోగులు!

బెంగళూరు కెంపెగౌడా రోడ్డులోవున్న సెంట్రల్ బ్యాంకాఫ్ ఇండియాకు చెందిన బి. యస్. చద్దా



అనే బ్యాంకు ఏజంటును, కాషియర్ యస్. కె. శాంతిరేసు, రక్షణ అధికారి గోపాలరావును పోలీసు అరెస్టు చేసిందట. వీరు ముగ్గురూ కలిసి బ్యాంకుడబ్బు 93 వేల రూపాయలు స్వాహా చేశారట.

ఎన్నికల్లైన వింత !

గౌహతికి చెందిన రక్షకదాసు అనే పౌరుడు వోటు వేయవచ్చి, ఆలిస్టులో తన పేరు రాస్కెల్ దాస్ అని వుండడం చూసి స్తంభించిపోయాడట.

నెల్లూరు జిల్లా కందుకూరు గ్రామంలో ఎన్నికల కల్లోలంలో తిరుపతిరావు అనే వో సబ్ ఇనస్పెక్టర్ని చంపేశారట. మరో పోలీసు అధికారికి విపరీతంగా దెబ్బలు తగలడం వల్ల స్పృహ పోయిందట.

7వ తేదీ వుదయం మ్యాన్‌షీర్‌లో వో పోలింగు బూతుమీద బాంబు దొర్లించి, ఆపని చేసిన వారు తామొచ్చిన జీపులోనే పారిపోయారట.

గౌహతిలో పోలింగ్ బూతుకు కొంచెందూరంలో వున్న వో లాటరీ టిక్కెట్లమ్మే కొట్లోకి వోటరు వచ్చి వోటు వేస్తూ వుట్టు అన్నారట. తీరా అటూ యిటూ చూశాక, నాలిక్కరుచుకుని పోయారట.

షిమోగాకు చెందిన హొన్నల్లిలో వో గర్భిణి స్త్రీ వోటు వేసి, తక్షణం అక్కడే ప్రసవించిందట.

డాక్టరు కదలద్దన్నాడని తన మంచాన్నే మోయించుకుని అహ్మదాబాదు గాంధినగర్ నియోజక వర్గంలోని ఇంద్రోడా పోలింగు బూత్‌కు 75 ఏళ్ళ మగన్‌భాయ్ 8వ తేదీ వోటేసి, 9వతేదీ చనిపోయాడట.

కొలనులో కాలేజివిద్యార్థిని శవం

అన్నామలై నగరంలోని వో కొలనులో 20ఏళ్ళ అమ్మాయి శవం దొరికిందట. పోలీసులు జరిపిన పరిశోధన మీద ఆమె కాలేజీ విద్యార్థినీ, పేరు చంద్రాబాయ్ అనీ తెలిందట. ఈమె హాస్టలులో వుండి, చదువుకుంటోందట. చంద్రాబాయి తండ్రి వరదరాజులు దొర్లైయ్యూరులో ఉపాధ్యాయుడట. ఇది ఆత్మహత్యా....అల్లదు హత్యా అని పోలీసులు ఆరాలు తీస్తోవది.

వ్యభిచార నేరం కింద ఒకేసారిలో పట్టుబడ్డ 14 మంది వనితలు

ఢిల్లీ జి. బి. రోడ్డులోని వో ఫ్లాటులో కమలా మార్కెటు పోలీసులు 14 మంది స్త్రీలను అరెస్టు చేశారట. వీరంతా హోటలు హాలక బోస్తూగుమ్మం వద్ద నిలబడి, దారేపోయే పాంథులను సయ్యాటకు పిలుస్తున్నారట. ఈ 14 మందినీ వ్యభిచారం చేస్తున్న నేరం క్రింద అరెస్టు చేశారట.

గర్భస్రావాన్ని చట్టబద్ధం చేయాలని అమెరికా ఆతురత!

గర్భ స్రావాన్ని జరూరుగా చట్టబద్ధం చేయాలని అమెరికా త్వరపడుతోందట. అంతేగాక, బజారులో గర్భ నిరోధక సామగ్రి కావలసిన వారికి అందరికి దొరికేలా కూడా చేయాలని తీర్మానించిందట. గర్భనిరోధకం కుదరక, గర్భస్రావం ఎవరెవరి చేతో చేయించుకోడం వల్ల చాలామంది స్త్రీలు దుర్మరణం పాల్పడుతున్నారని, కనుక దీన్ని చట్టబద్ధం చేయడం చాలా అవసరమని అన్నది ప్రభుత్వం. చట్టబద్ధంకాని గర్భధారణాల సంఖ్య ఏటా 2 లక్షల నుంచి 12లక్షల వరకూ వుందటక్కడ.

ఇండియాలో పరిస్థితి!


గర్భస్రావం చేయుడానికి నిపుణులైన డాకర్లు చాలా ఎక్కువ పీజు అడగడం వల్ల అంతడబ్బు యివ్వుకోలేని వారు ఆపనిలో నిపుణులు కానివారి చేత గర్భస్రావాలు చేయించుకుంటున్నారని, తద్వారా చాలా మంది చనిపోతున్నారని ఢిల్లీ గైనకాలజీ సమావేశం లప్పుడట పరిశోధనలవల్ల బొంబాయి, గోవాలలో అక్రమ గర్భ నిరోధాలు ఎక్కువనీ, దక్షిణ భారతదేశంలో కూడా వున్నాయనీ తెలిందట. దక్షిణ భారతదేశానికి చెందిన వో పట్టణంలో వేసిన లెక్కల ప్రకారం గర్భస్రావం చేయించుకున్న వారిలో 75 శాతం వివాహితులనీ, 28.5 శాతం అవివాహితులని, వారిలో 10 శాతం కేవలం 20 ఏళ్ళకూడా నిండని అమ్మాయిలనీ తెలిందట.

సయ్యాటలకి దిగిన సంసార స్త్రీ అరెస్టు!

14వ తేదీన ఆజాద్‌పూరు (ఢిల్లీ)లో వుంటున్న శివ్‌లాల్ అనే ఆతని భార్య నిర్మలా దేవిని పోలీసులు అరెస్టు చేశారట. 22 ఏళ్ళ వయుస్సుగల యీామె చాందినీ చౌక్ ప్రాంతంలో నిలబడి, విటులకోసం చూస్తోందట. ఒక వ్యక్తిని వ్యభిచారార్థం ఆహ్వానించిన నేరానికామెను అరెస్టు చేసిందట పోలీసు.

ప్రాణం మీదికి తెచ్చిన ప్రేమాయణం!

బెంగళూరు యశ్వంత పురానికి చెందిన 28 ఏళ్ళ లక్ష్మి అనే ఆమె వో యువకునితో రహస్య ప్రేమాయణం పెట్టుకుందట. ఈ విషయం తెలిసిన ఆమె పాత ప్రియుడామెను వెంబడించి నడిరోడ్డు మీద పొడిచి చంపి, పరారయ్యాడట.



బాంబు పేలి బలైన బాటసారులు

బీగంగంజ్ (నవాఖళి)లో 15వ తేదీన రాత్రి అవామీలీగ్ నాయకుడు డాక్టర్ ఆర్. కె. సింగ్ అనే ఆయన తన కుటుంబానికి చెందిన నలుగురితో బజార్లో పోతూ వుండగా ఎవరో వారి మీద బాంబు విసిరారట. ఆ బాంబువల్ల ఆయనకూ, ఆయన బంధువులకూ చెప్పదగ్గ దెబ్బలు తగలక పోయినా, దారేపోయేమరో నలుగురికి తగిలి, వారు చనిపోయారట.

మతబోధకుని మారణాయుధం!

బ్రిడ్జ్‌పోర్ట్...కనెక్టికట్‌కు చెందిన 42 ఏళ్ళ బెంజమిన్ ఫ్రాన్‌క్లిన్ అనే ఆయన మతబోధ చేస్తానని ఏమార్చి ఒంటరిగా ఆడవారిని కలుసుకుని, వారిని చంపేసేవాడట. ఈరకంగా యీాయన 1967—1971 సంవత్సరాలలో మొత్తం నలుగుర్ని చంపాడట. చంపడంలో కూడా యీాయన కొత్తపద్ధతి కనుగొన్నాడట. ఆడవారు ధరించే బాడీ (బ్రాసియర్)తో వారికి ఊపిరి సలపకుండా బిగించి చంపేవాడట. ఈవిధంగా ముగ్గుర్ని చంపి, బాడీ తొడుక్కోనందువల్ల, నాలుగో ఆమెను ఆమె జాకెట్టుతోనే బిగించి చంపేశాడట. ఈ క్రూర క్రియకి కారణం తెలియ లేదు.



పరాజయం రేపిన పగ

ఖామ్‌పుర్‌లో కాంగ్రెసుపార్టీ తరఫున నిలబడ్డ బోదూలాల్ అగర్వాల్ అనే ఆయన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సి పి ఐ) వ్యక్తి మంజూర్ హసన్‌ఖాన్ చేతిలో వోడిపోయాడట. అందుగ్గాను మంజూర్ హసన్‌ఖాన్ని అగర్వాల్ తుపాకితో పలుసార్లు కాల్చి చంపి, పారిపోయాడట.

మూడు దాడులు — మూడు హత్యలు

చల్లకుంట గ్రామంలో పుల్లారెడ్డి అనేఆయన ఇంటిమీద పడి ఎవరో ఆయన్ని చంపేశారట. రామకృష్ణాపూరులో ఎల్లయ్య అనే ఆయన ఇంటి మీద దాడిచేసిన వ్యక్తులు యాన్ని చంపేశారట. ఇదేవిధంగా ఎలారెడ్డిపల్లి అనే ఊరిలో బుచ్చయ్య అనే ఆయన్నూ ఎవరో దారుణంగా పొడిచి చంపేశారట. ఈ మూడు గ్రామాలూ వరంగల్‌కు చెందినవేనట.

గమనిక

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ కింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తి పేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునవే రాయాలి. 5. సిరాతోనే రాయాలి. —ఎడి

ప్రశ్నోత్తరం

...కె. రామలక్ష్మి...

పి. వి. ఎస్, [illegible]

చిత్రసమీక్ష పేరుతో కథ చెప్పేస్తున్నారే పత్రికలలో. చేతకాకనా ? ధైర్యం లేకనా?

ధైర్యం లేక కాదు, చేయడానికి అవకాశం లేక!

కె. ఎస్. ఆర్, పాలకొండ

రామలక్ష్మిగారూ, మీ జవాబులు చూస్తుంటే వయసు మళ్లినవారిలా తోస్తారు. ఫోటో ప్లీజ్.

ఫోటోలో వయస్సెలా తెలుస్తుంది? జాతకం పంపనా?!

ఎ. పి. బి. ఎస్, కడప

మీకు స్టేజి ఫియరుందంటాను.

నేనెప్పుడూ నాటకాల్లో వెయ్యలేదే!

వి. ఆర్. ఆర్, రేపల్లె

యువతీ యువకుల మధ్య, భార్యాభర్తల, ప్రేయసీ ప్రియుల సంబంధం కాక స్నేహం మాత్రమే ఉండడం కష్టమా?

కష్టం కాదు. సంస్కారం కావాలి.

కె. వి. వి. ఎస్, పిఠాపురం

మా ప్రశ్న విలువ పది పైసలు. మీ జవాబు విలువ ?

అమూల్యం!!

జి. వి. కె, కందుకూరు

ఆడవాళ్లు అన్ని రంగాలా పైకొచ్చేస్తున్నారు. అవునా?

నేర్పు అనే సుగుణం లేకపోతే— ఏ ఆడదీ పైకి రాలేదు.

వి. ఎస్. ఎస్, వెల్లూరు

మీ మావో ప్రసాద్‌తో కలం స్నేహం చేయాలని ఉంది.

అయ్యోరామా, వాడికి కలం లేదండీ.

వి. ఎస్. ఆర్, బెంగుళూరు

మీ జవాబులు చదువుతున్నకొద్దీ ఆడవారికి సెన్స్ ఆఫ్ హ్యూమరు తక్కువన్న నా అభిప్రాయం మరీ బలపడతోంది..

సెన్స్ ఆఫ్ హ్యూమర్‌కి వీరిచ్చే అర్థం ఏమిటో అని ఆశ్చర్యంగా వుంది— నాకు.

జి. పి. ఆర్, తెనాలి

ఈనాటి యువకులకు నిజం పువ్వులకన్నా కాగితపు పూవులపై మోజెక్కువ. కారణం?

రోజా పువ్వులు కొనడం ఖరీదెక్కువ. కాగితం పువ్వులు వాడవు. చీరకి మేచింగు రంగుల్లో దొరుకుతున్నాయి. అయినా— వ్యక్తిగతంగా నాకివి నచ్చవు.

వి. ఎస్. కె, చిత్తూరు

అబద్ధాలాడేవారికి ఆడపిల్లలు పుడతారంటారు పెద్దలు...మీరు కూడా ఎక్కువ అబద్ధాలాడేవారా?

నేను అబద్ధాలే ఆడుతాను!

ఎమ్. కె, మద్రాసు

ఏం చేసినా సంతోషం కలగదు...

ఆ ఆనందం కొరవడ్డానికి కారణం— అత్యాశ.

వి. ఎ. ఆర్, జంషెడ్‌పూరు

పొదుపు అంటే ఏమిటి ?

లేనిది ఖర్చు చేయకుండా ఉండడమే— పొదుపు!

కె. ఆర్. పి, విజయవాడ

ఆడవారి వయసు, మగవారి జీతం అడగకూడదని అంటా రెందుకు?

జవాబు కూడా కొన్ని వందలసార్లు చెప్పేవుంటాను బ్రదర్— ఆడవారి వయస్సెక్కువ అయితేనూ— మగవాడి జీతం తక్కువ అయితేనూ చెప్పుకుందుకి సిగ్గుపడతారు— కనుక.

కె. డి. సి, ఖమ్మం

ఇన్నేళ్ల అనుభవంలో జీవితం గురించి ఏం తెలుసుకున్నారు?

ఇంకా గట్టెక్కనిదే— అనుభవం అంచనా వేయడం భావ్యమా?!

వి. వి. ఎస్, పిఠాపురం

కల నిజమవుతుందా?

అయితే గొడవే లేదు కదా!

ఎ. పి. కె. జి. డి. సిహెచ్. ఎస్. మధురవాణి, కొవ్వూరు

మీ రచనలకి, మీ శ్రీవారి రచనలకు తేడా ఏమిటో?

తేడా చెప్పేముందు— సోదరీ— నీ పూర్తిపేరు వినాలని వుంది! కార్డు సరిపోతే రాయి.

కె. ఎస్. ఆర్, విశాఖపట్నం

రామలక్ష్మిగారూ, మనసుకు మనిషికీగల తేడా ఏమిటి?

మనసుకు శరీరం పూరకము. శరీరానికి [illegible] నుంటుంది.

కె. ఎస్. ఆర్, విశాఖ

మీ స్త్రీజాతిని నమ్మకూడదంటాను.

నమ్మమని ఎవరు బ్రతిమాలుతున్నారు సాయీ కుమారా!

వికటశ్రీ, అనకాపల్లి

మీరు లావు కావడానికి ఏమిటి వాడారు?

సంతృప్తి, సంతోషం... ఎక్కడైనా దొరికితే చూడు— వికటం—

హెచ్. ఆర్. జి, గుంతకల్లు

అందరూ మంచినే కోరుకుంటే మరి చెడ్డని ఎవరు కోరుకుంటారు?

తనకి మంచి కోరుకునే ప్రతివాడూ ఎదుటివాడికి— కోరుతూనే వుంటాడు చెడు!

సి. జి, నడిగడ్డ

మీ దృష్టిలో స్త్రీకి పురుషుని కంటె ఎక్కువ గౌరవం యిస్తారా?

నిస్సందేహంగా.

డి. జె. ఆర్, అనకాపల్లి

మనం ఎక్కడుంటే అదే మన లోకం చేసుకోగలమా?

మహారాజులాగా— మన స్నేహితులుంటే!!

బి. జె, ఉరవకొండ

మానవుడు చివరి దశలో కోరేదేమిటి?

సుఖమైన చావు!

ప్రపంచం అంతం ఎప్పుడు

మనం కన్ను మూయగానే!

టెంకాయలోకి నీళ్లు ఎలా వచ్చాయి?

మన కంటికి తెలియకుండా!

పి. ఆర్, విజయవాడ

ప్రేమలోని భావం?

వాసనలేని పుష్పం.

కె. డి. సి; కె. బి. సి, కొత్తగూడెం

కవి, గాయకుడు వీరిద్దరిలో మీకెవరు ఉన్నతంగా కనిపిస్తారు? ఎందువల్ల?

కవి. కవే లేకుంటే గాయకుడెక్కడ?!

వి. ఎస్. ఎస్, తంబళ్లపల్లె

ఏదైనా పని చెయ్యాలనుకొంటే ఎన్నో ఆటంకాలు వస్తూంటాయి. ఎలాగండీ?

ప్రపంచంలో రెండు తెగల వాళ్లుంటారు బ్రదర్, ఒక రకం వాళ్లు— ఏదైనా పని ప్రారంభించే ముందు, దానివల్ల వచ్చే కష్టాలను గురించి ఆలోచించి వెనుకంజ వేస్తారు. ఇంకోరకం వాళ్లుంటారు. కష్టాలున్నా పని యొక్క ప్రాముఖ్యాన్ని గురించే ఆలోచించి— చేస్తారు. అంచేత— పని జరగాలంటే—ఆటంకాలను లెక్క చేస్తే ఎలా?



'బియ్యం అయిపోవచ్చినాయి. ఈ పొద్దేమొస్తాయో, ఏమో. బియ్యం తేవాల' - సుభద్ర హెచ్చరించింది.

భార్య సుభద్ర, ఇంట్లో బియ్యం సమస్యను లేవనెత్తిన శుభ తరుణంలో వెంకటరత్నం ఒక భావి భారత పౌరుని ఆంధ్రభాషా పాండిత్యాన్ని, జవాబు పత్రం లోని ఆహార సమస్యనుబట్టి బేరీజు వేస్తున్నాడు. విద్యార్థులు పరీక్షల్లో రాసిన కాగితాల మీద ఆహార సమస్యను సులభంగా పరిష్కరించవచ్చు, కానీ, నెలలో మూడవ వారమయినా తిరక్కముందే ఇంట్లో పరిష్క

చెదరిన గుండెలు

లించడం వెంకటరత్నంలాంటి వాడికి అంత సులభం కాదు. వెంకటరత్నం పేపర్లు దిద్దడం మాని, ఆలోచనలోపడి అస్పష్టంగా గొణిగాడు :

'అప్పుడే అయిపోయినాయా ?'

'అంటే, నేనేమన్నా అమ్ముకున్నానా ? వాకేమన్నా దయ్యం పట్టి ఇంట్లో పోసిన బియ్యం రాసులు తిన్నానా ? లేకుంటే మావాళ్ళేమయినా మీ ఇంటి మీద పడి తిన్నారా? మాటి మాటికి వచ్చే మీ చుట్టాలే తిన్నారు. పోయిన్నెల్లో తెచ్చిన బియ్యం మూటను సగం పైగా వాళ్ళే తిన్నారు. ఆ మిగిల్నేటివేగా మనం తినింది. మన మొగానికి రెండుపూట్లా ఆ బియ్యం తప్ప తినడానికి ఏమన్నా వుంటే కదా అయి పోంది? అయిపోక ఏం జేస్తాయి?' —

సుభద్ర ఆగ్రహించింది ముఖ్యంగా ఇటు వంటి సందర్భాల్లో తనలాంటి నడిమి తరగతి వాడెవడూ సుభద్రలాంటి భార్యల్ని కదిలించ కూడదనుకొన్నాడు వెంకటరత్నం. బురద చేసుకొన్నాక కడుక్కోక తప్పదు. వెంకటరత్నం సరసంగా నవ్వుతూ అన్నాడు:

'అంత మాట లెందుకు? నేనేం నీకు రోజూ లెక్కవివ్వడం లేదుగా. ఎవరన్నా తిన్నీ, అప్పుడే, ఇరవై రోజులకే మూట బియ్యం అయిపోయినాయా అన్నా, నాకు మాత్రం మనింట్లో బియ్యం ఖర్చు తెలీదా? రాణిగారికి అప్పుడే అంత కోపం అయితే ఎట్లా ?'

మాటల యుద్ధంనుంచీ రేగే బాధను తప్పించుకోవటానికి తరచుగా వెంకటరత్నం ఉపయోగించే సరసత బెడిసికొట్టింది

'సరసాలకు మాత్రం కొదవ లేదు. కట్టుకున్నదాన్ని సుఖపెట్టే రాత లేదు గానీ'–సుభద్ర విసుగ్గా అంది; విసురుగా అంది; బాధగా, కోపంగా, అసహ్యంగా అంది.

భర్త సరసాన్ని సరసంగా తీసుకొనే రసజ్ఞత సుభద్ర కాపురానికి వచ్చిన కొత్తలోనే కోల్పోయింది. ఆమె దెబ్బ కొట్ట వలసినచోట కొట్టి, వంటింట్లోకి దూరింది. వెంకటరత్నం వెంబడించి అనునయిద్దామను కొన్నాడు కానీ సుభద్ర వడ్డించిన ఒకటి రెండు మాటలతోనే కడుపు నిండి పోయింది. మాటలతో చిత్రవధచేసే శక్తి సుభద్రకుంది. వింత చిన్న మాటకైనా గాయపడే హద్దులు మించిన అనుభూతి తీవ్రత వెంకటరత్నానికుంది. అయితే సుభద్ర గయ్యాళి కాదు. భర్తను రాచి రంపాన పెట్టడమే ఆమె జీవిత పరమా వధి కాదు. సంసారం నడపడంలో భర్త నిస్సహాయత్వం అనుభవానికి వచ్చినప్పుడల్లా సుభద్రకు జుగుప్స, ట్యూషన్లకూ, మార్కులు వేయడానికి కూడా పనికిరాని వెంకటరత్నం పనికిమాలిన తెలుగు పాండిత్యం మీద పగ. ఏ వికాసమూ లేని మొండి బ్రతుకుపట్ల ద్వేషం. అందుకే సుభద్ర హృదయంలో రేచులు. అందుకే సుభద్ర నాలుకపై బ్రాచులు. అందుకే సుభద్ర మాటల్లో కారం రాచిన తూటెలు, కాలం ఇచ్చిన కత్తులు.

వంటింట్లో మండుతున్న పొయిలోనికి కట్టె లెగదోస్తున్న సుభద్ర హృదయం భగ భగ మండుతోంది; పొయిలోని కట్టెల్లా కాలుతోంది. తానేమీ స్వర్గ సౌఖ్యాలు కోరుకో లేదు. తనకేమీ ఇప్పటికి మేడలక్కర్లేదు, మిద్దెలక్కర్లేదు, కార్లక్కర్లేదు. పదిమంది నవుకర్లూ, చాకర్లూ అక్కర్లేదు. తాను కోరుకుందల్లా రెండుపూట్లా కాస్త నోటికి సహి అయిన భోజనం – రెండు మూడు కూరల్తో, నెయ్యితో, పెరుగుతో. రోజుకు రెండే రెండు పూట్ల టిఫిను, వారానికి రెండుమార్లయినా మాంసమో, గుడ్లో, పదో పన్నెండో చీరలు, ఆఫ్‌వాయిలువే కానీ. ఒకటో రెండో నగలు ముచ్చటగా. పెండ్లిలో పుట్టింటివాళ్ళు పెట్టిన పది తులాలకూ ఒంటిప్రేడి గొలుసు మిగిలింది. వారానికి ఒక్క సినిమా. పిల్లలకు పాలూ పండ్లూ – రేడియోలో చెప్పినట్లు. ఇంట్లో చాకిరీకి ఒక్క పనిమనిషి, ఒకే ఒక్క పని మనిషి. ఈ గొడ్డు చాకిరీ చెయ్యలేక దుంప తెగుతోంది. కనీసం పక్కింటి పీడబ్ల్యూడీ–సూపరువైజరు భార్య అనుభవించే కొన్నే కొన్ని సుఖాలు. పెళ్లి చేసుకొన్నవాడు సుఖ పెట్టలేకపోతే ఇంకెవరు సుఖపెట్టేటట్లు? సుఖపెట్టలేని వాళ్ళు తగుదునమ్మా అని పెండ్లెందుకు చేసుకోవాలో? అయినా అందరు మొగుల్లూ ఇట్లాగే వుంటారా? తన ఖర్మగానీ. తనకు సుఖపడే రాతలేదు. సంపాదనాపరుడైన వేరొక మొగుణ్ని వెంకటరత్నం స్థానంలో ఊహించుకొన్నీ, అట్లాంటి ఊహ కలిగినందుకు సుభద్ర నొచ్చుకుంది. ఆయున్నవి ఏం లాభం; ఆయన మంచోడే. ఉద్యోగం అట్లాంటిది. నొసటి రాత. కాలం చెడ్డది. సుభద్ర హృదయం వేదనతో బరువెక్కింది.

వెంకటరత్నం గదిలో కుళ్ళుకుంటు న్నాడు; నిజమే, భార్యను సుఖపెట్టే రాత తనకు లేదు. సుఖ పెట్టమని అడిగే అధి కారమైనా ఆమెకుంది — భార్య కాబట్టి, తను భరించాలి కాబట్టి. తన్ను సుఖ పెట్టమని తానెవ్వర్నడగాలి? సుభద్ర తన్ను కట్టుకొని పొందుతున్నదేమిటి? డబ్బుతో ఇవ్వగలిగిన ఏ సౌఖ్యాలను తాను సుభద్ర కివ్వగలిగాడు? ఇచ్చిన సుఖమల్లా శారీరక సుఖం—డబ్బు ఖర్చులేకుండా ఇవ్వ గలిగింది. మరింకేమిచ్చాడు. నలుగురు పిల్లల్ని. ఆపరేషన్ చేయించుకోక పోయుంటే మరో ఇద్దరైనా భూమ్మీదికి వచ్చి వుండేవాళ్ళు — తల్లి కడుపు చీలుస్తూ తనకు మరికొన్ని సమస్యలను సృష్టిస్తూ. అయినా సుభద్రను కట్టు కొని తానుమాత్రం అనుభవించిందేమిటి? ఏ ఉద్యోగం చేసేదాన్నో కట్టుకొని వుంటే ఇన్ని బాధ లుండకపోను. వేణ్నీళ్ళకు చన్నీళ్ళు తోడయ్యేవి. పాత బంధుత్వమూ ఆ సమయానికి త్వరలో కలుగబోయే తియ్యటి సుఖంకోసం పురక లేస్తున్న నెత్తురూ కళ్ళకు పొరలు కప్పించి, ఈ వూబిలో దించాయి. కాస్త ఆగివుంటే ఉద్యోగం చేసే ఆడది దొరికివుండేది. ఇప్పుడు మాత్రమేం? సుభద్ర చస్తే చేసుకోవచ్చు. నలుగురు పిల్లల తండ్రి కెవడిస్తాడు? ఏవడో ఒకడు తలమాసిన వాడు. చదువుకొని ఉద్యోగంచేసే ఏ ఆడది తన్ను కట్టుకుంటుంది—అందులో రెండో పెళ్ళయితే ఎవతే ఒకతో తలకుమాసింది. సుభద్రకూ ఇట్లాంటి ఆలోచనలొస్తే! ఛీ ఎంత నీచమైంది మనసు. దరిద్రుడికి నానాకచింత. వెంకటరత్నానికి తనమీద తనకు రోత కలిగింది. ఈ పది పన్నెం డేళ్ళ జీవితంలో తానను భవించేందేమిటి ఈ బడిపంతులుద్యోగంతో? పేరుకు గ్రేడ్ ఒన్ తెలుగు పండిట్—బహుశార్థ సాధక షాకశాలలో. కాకపోతే సంసార జీవితం ప్రపంచానుభవాన్నిచ్చింది. తనకం టే


వచ్చే వసంత ఋతువును
అభినందించండి
వసంత ఋతువు ప్రవేశించినది.
దీన్ని మీరు గాలిలో శ్వాసించి, కాళ్ల
కదలికలో అనుభవించవచ్చును.
ఋతువు తెలువరిచే ప్రతి అందముతో
ఉల్లాసము పొందుతూ, ఈ వాతా
వరణములో నడుస్తూంటే మీరు మరింత
ఆహ్లాదము చెందవచ్చును. మీ పా
ముల సొగసుకు తగ్గ జోళ్లను మీరు
ధరించేట్లు నిశ్చితులుకండి.
ఫాన్‌ఫేర్ 07
సైజులు 2–7
రూ॥ 17.95
కుంకుం 17
సైజులు 2–7
రూ॥ 13.95
సితారా 72
సైజులు 2–7
రూ॥ 12.95
సితారా 60
సైజులు 2–7
రూ॥ 12.95
Bata

హీనమైన వాళ్ళు తనచుట్టూ చాలామంది వున్నారనే జ్ఞానాన్నిచ్చింది. నయం — సుభద్రవాళ్ళను తను మాడ్చడంలేదు — తిండిపెట్టక. తిండంటూ వుంది—విందు భోజనాలు కాకపోయినా. ఇంకా నయం బట్టలంటూ వున్నాయి. చీనిచీనాంబరాలు కాకపోయినా. ఇల్లంటూ వుంది—బాడుగదే ఏటుకల కొంపైనా. ఏం తిండో, ఏం బట్టలో, ఏం ఇల్లో! ఆలోచించే కొద్దీ మనసు చెదిరిపోతుంది. ఈ బాధంతా ఇంట్లో బియ్యం అయిపోవడంతో మొదలైంది. వెంకటరత్నం మనసు స్వకరుణతో నిండిపోయింది.

వంటింట్లోంచి మసిబట్టిన చేతుల్తో, పొగతో ఎర్రనైన కళ్ళతో, కార్డు ఒకటి తెచ్చిస్తూ సుభద్ర అంది:

'నిన్న ఈ జాబొచ్చింది. ఇవ్వడం మర్చిపోయా. ఈ గొలుసు రాత నాకర్థం కాలా. అయినా ఏముంటుందీ ? మళ్ళా ఎవరో ఒకరు దిగుతారు. పెద్దాసుపత్రిలో చూపించుకోడానికో, కోర్టులో ఏకేసుకో వస్తున్నట్లు రాశుంటారు.'

వెంకటరత్నం మౌనంగా ఉత్తరం అందుకొని చదివాడు. సుభద్ర చెప్పింది నిజమే. పెదనాయనకు బాగులేదట. పెద్దాసుపత్రిలో పెద్ద డాక్టరుకు చూపించుకోడానికి వస్తున్నాడట వెంకటరత్నం గుండెల్లో పెద్ద రాయి పడింది. ఆయన కూడా బియ్యం తింటాడు. ఆయన వెంట వచ్చే పెద్దమ్మో ఎవరో ఒకరు కూడా బియ్యం తింటారు. పైగా సేవలు. ఈ సంగతిని, ఈ సందర్భంలో సుభద్రకు చెపితే ములుకుల్లాంటి మాటలు వినవలసి వుంటుంది. అంపశయ్యమేలు.

సుభద్ర అడిగింది :

'ఎవ్రరాశినారు ?'

'ఎవరో స్నేహితుడు'—అబద్ధాన్ని కూడా అలవోకగా చెప్పలేని వెంకటరత్నం నంగిగా సమాధానం చెప్పాడు. పుత్తరంలోని గొలుసక్షరాల్ని కూడబలుక్కొని చదివుంటుం దేమోనని వెంకటరత్నం భయం.

'ఈ ఇల్లొక సత్రమైంది' సుభద్ర విసుగ్గా బాధగా అంది.

'ఉండు బజారుకుపోయి బియ్యం అడిగి వస్తా' వెంకటరత్నం మాట మార్చాడు.

సుభద్ర మెత్తబడింది: 'బియ్యంతో పాటూ కొన్ని సరుకులు కావాల. తిలకం కూడా అయిపోయింది.'

'ముందు బియ్యం అడిగివస్తా. సరుకులు రేపు తెస్తాలే. తిలకం వచ్చేప్పుడు తెస్తా' —సుభద్ర మరేం లిస్టు సమర్పిస్తుందో, మరేం చర్చిస్తుందోనని భయపడి వెంకటరత్నం బయటికి నడిచాడు. ఇంటికన్నా వీధి మేలు.

వెంకటరత్నం మనసంతా ముళ్ళపొదలా వుంది. ముళ్ళ కంపలా వుంది. ఇంట్లో భార్యాపిల్లలూ, వీధిలో అధికారులూ, అప్పిచ్చినవాళ్ళ బాధలూ చాలక ఈ బంధువుల హింస ఒకటి. స్వంతూరికి దగ్గర్లో వుండే జిల్లా కేంద్రంలో అజాకాని వుద్యోగం చెయ్యడమంత బుద్ధి తక్కువ ఏదీ లేదు. పార్టీలవాళ్ళూ, రోగాలవాళ్ళూ, ఆఫీసుల్లో పనులవాళ్ళూ, కాలేజీల్లో సీట్లవాళ్ళూ అందరూ మీద పడతారు. అర్ధరాత్రికూడా తలుపు తడతారు — పెండ్లాం పక్కలో వున్నా తలుపుతడతారు. దస్తాక్, దస్తాక్. కొందరికి కాఫీలు పొయ్యాల. కొందరికైనా భోజనం పెట్టాల.

అందుకు బియ్యంకావాల. వచ్చిన వాళ్ళందరికీ పక్కలు వేయాల—తమకు పరుచుకోడానికీ, కప్పుకోడానికే లేకపోయినా. రకరకాల సేవలు. వచ్చినవాళ్ళతో ఆఫీసుల వెంట తిరిగి, ఆస్పత్రులవెంట తిరిగి, అడ్డమైన గాడిదలవెంట తిరిగి రకరకాల సేవలు. ప్రజాసేవలో ఇది ఒక భాగమేనేమో! అసలు వాళ్ళనని ఏం లాభం! వాళ్ళేం తినడానికే వస్తున్నారా? దగ్గరైన వాడున్నాడని వస్తున్నారు. దగ్గరవాళ్ళనూ, దగ్గర చాలినంత డబ్బులేని వాళ్ళను నరకయాతన పెట్టడానికి వస్తున్నారు. వాళ్ళొస్తున్నారు, తాను భరిస్తున్నాడు. కుటుంబ గౌరవం కోసం భరిస్తున్నాడు. తానేమీ వాళ్ళమీద ప్రేమ ఒలకబోసి పిలిచి సీటువెయ్యడం లేదు. సుభద్రే బంధువులు ఎదురుగా వున్నప్పుడు మర్యాదలు చూపుతూ భరిస్తోంది. అప్పులైనా, ఇంట్లోవాళ్ళకు ఇబ్బందయినా బంధు మర్యాదలు చూపాలి, అతిథి దేవోభవ! బంధు దేవోభవ! అయినా బంధువులసలే రాకపోయినా ఈ జీతంరాళ్ళతో స్వర్గం చూస్తాడా? తాను మధ్యతరగతిగాళ్ళ జీవితాల్లో ఏదో రూపంలో, ఏదో వేషంలో చిక్కులు తప్పవు, చీకాకులు తప్పవు. డబ్బుల ఇబ్బందులు తప్పవు. బ్రతుకు భయాలు తప్పవు. తీగకదిపితే ముళ్ళపొద చుట్టుకుంటుంది. ముళ్ళకంప బాధిస్తుంది.

వెంకటరత్నం బజార్లోకి వచ్చాడు. బజార్లో షాపులు, గుడ్డలషాపులు, బ్రాందీ షాపులు, మందుల షాపులు. భోగంవాళ్ళలా కవ్విస్తున్న గుడ్డలషాపులు, వాళ్ళ చూపుల్లా మత్తెక్కిస్తున్న బ్రాందీ షాపులు, వాళ్ళ రోగాల్లా భయపెడుతున్న మందులషాపులు. కొట్లు కిరాణాకొట్లు. కల్తీ బ్రతుకుల్లా కిరాణాకొట్లు. బజార్లో జనం గుంపులు గుంపులు. మొగవాళ్ళూ, ఆడవాళ్ళూ. వయసులో వున్నవాళ్ళూ, లేనివాళ్ళూ. డబ్బుముఖాలు, డబ్బులేని జబ్బుమొగాలు. ఆవిడెంత అందంగా వుంది? ఆవిడ పక్కావిడ నెక్లెసు ఎంత గొప్పగావుంది ? డబ్బుంటే అన్నీ గొప్పగా వుంటాయి. ఆ స్టూడెంటు ఎంత స్టైయిలుగా వున్నాడు ? ఉండక్కేం పెద్దవాళ్ళు చచ్చీ చెడీ డబ్బుపంపితే. ఈ స్టైయిలెంత కాలంలే. మూడ్రోజులు. ఆ డిగ్రీ తీసుకొని బజార్లో పడనీ! పులిబోను జీతంలో పడనీ! ఒక్క నెల బియ్యం

నవ్వు

ఆమె నవ్విన నవ్వు
అందమొల్కెడి పువ్వు
ఆమె చక్కని నవ్వు
వలపుతూపుల రువ్వు—

వాత్సల్యకత్తియ మువ్వ
నవ్వగలదొక నవ్వు
నీలాభ్రమును జూచి
మెరుపు నవ్వును నవ్వు—

పసిపాప నవ్వులో
పాలవెల్లులు పొంగు
పాప నవ్విన నవ్వు
పాపాల దిగమ్రింగు—

నవ్వు నవ్వనివాడు
నవ్వించలేడెవని
నవ్వులేని బ్రతుకు
దవ్వు సుఖముల కవని—

—తాళ్ళపల్లి మురళీధర్

ఖర్చుకు తట్టుకోనీ తెలుస్తుంది. ఆ ముసలోడి ముఖంలో దరిద్రదేవత. రిటయిర్డు ఎలిమెంటరీ స్కూలయ్యవారై వుంటాడు. డెబ్బయేండ్లు నిండినా, రిటయిర్డైనాక పుట్టిన పిల్లలకోసమో, పెళ్ళి కావాల్సిన కూతుర్లకోసమో ట్యూషన్లు చెబుతుంటాడు. తాను అట్లాగే అవుతాడు. వెంకటరత్నం భయంతో కంపించిపోయాడు. బజారంతా గంగమ్మ జాతరలావుంది. షాపులూ, కొట్లూ గంగమ్మ అలంకారాల్లాగున్నాయి. మనుషులంతా గంగమ్మకు బలిఅయ్యే దున్నపోతుల్లాగున్నారు, మేకపోతుల్లా, మేకల్లా వున్నారు. పొట్టేళ్లలా, గొర్రెల్లా వున్నారు. కోడిపుంజులూ, కోడిపెట్టల్లా వున్నారు. వాటిల్లో కొన్ని దేవరివి. బలిసినవి. కొన్ని బక్కవీ బడుగువీ. మరికొన్ని రోగిష్టివి. రకరకాలవి. జాతర బజారొక జాతర

వెంకటరత్నం తనకు ఖాతావుండే కిరాణా కొట్టు దగ్గరకు చేరుకున్నాడు. రద్దీగా వుంది గల్లా పెట్టెల్లో డబ్బులమోత. బయటి ఖాతాల పుస్తకంలో బరబర గీతల రాత. బ్రహ్మరాత. అంగడికి వచ్చిన మనుషుల ఖరీదును బట్టి దుకాణాదారుడు లక్ష్మిశెట్టి మర్యాదను పంచుతున్నాడు. రద్దీ తగ్గింది. వెంకటరత్నానికి అదును దొరికింది. బియ్యం అప్పు ఇస్తాడో లేదో అనుమానం పీకుతూనేవుంది. ధైర్యంచేసి 'లక్ష్మిశెట్టీ బియ్యం కావాలి' అన్నాడు. లక్ష్మిశెట్టికి వెంకటరత్నం మాటలు విన్పించాయికాని విననట్లు పొట్లాలు కడుతున్నాడు. వెంకటరత్నం ముద్దాయిలా సంజాయిషీ చెప్పాడు.

'పోయిన్నెల్లో బాకీ పూర్తిగా ఇవ్వలా. వీల్లేని ఇబ్బందులు వచ్చివడ్డాయి. ఏమీ అనుకోవద్దు! ఈనెల తప్పకుండా తీరుస్తా.'

లక్ష్మిశెట్టికి మాట వచ్చింది :

'చూడు వెంకటరత్నం! బాకీలిట్లా నిలిచిపోతే నా గతేంగాను. కార్పొరేషన్ల నుంచీ ఎంతెంత డబ్బు వడ్డీలకుతెచ్చి ఈ అంగడిమీద పెట్టినానో నీకేం తెలుసు? నీకేం మారాజువు. నెలాకరు జీతం గ్యారంటీవుంది. ఏది బోయినా జీతం బోందుపోదుగదా! మాదేం సంపాదన? మాకెన్ని కష్టాలు. ఈ గవర్నమెంటు అవకతవకల్లో రేట్లు నిలకడ వుండదు. దానికితోడు మా మానాన మమ్మల్ని బ్రతకనివ్వరు. మాదేం బ్రతుకు? మా కెంతమంది మొగుళ్ళు? మేమెందర్ని మేపాల! వింత పోటీకి నిలబడాలి— బిహార్లో! ఇంతావేస్తే చవుకడిపోల్యా, కో ఆపరేటివ్ స్టోర్లూ మా ప్రాణానికి, ఈ గవర్నమెంటు పాలసీలకు తలాతోకా వుండదు—' లక్ష్మిశెట్టి వ్యాపార రాజకీయాలు మొదలు పెట్టాడు. ఈ అంగడీ, అంగడి వెనకేసిన డబ్బూ ఆ డబ్బు పెట్టిన పిల్లలూ తన కిచ్చి తన వుద్యోగం లక్ష్మిశెట్టి తీసుకోమను అంత జెప్పుతున్నాడు తెలుస్తుంది— ఏం మనుషులో ఏడుస్తూ రవికముళ్ళు విప్పుతారు— అనుకున్నాడు వెంకటరత్నం. లక్ష్మిశెట్టి లాంటివాళ్ళు ఎంత కష్టపడుతున్నదీ, ఎంత నష్టపడుతున్నదీ అర్థం చేసుకోలేనంతటి అమాయకుడు కాదు వెంకటరత్నం. కానీ వెంకటరత్నానికి అర్థం కానిదల్లా పడుగుపేకల్లా అల్లుకపోయిన న్యాయాన్యాయాల మాయ. జీవాత్మ పరమాత్మల సంయోగంలా నీతి అవినీతుల అద్వైతం. అయితే లక్ష్మిశెట్టి వంటి వాళ్ళతో వాదనకు దిగే శక్తిని వెంకటరత్నం ఏనాడో త్యాగం చేశాడు. ఏదో రకంగా చేయికిందైన వానికెప్పుడూ స్వంత అభిప్రాయాలుండవు.

'మీ బాధలూ, ఇబ్బందులూ నాకు తెలియవా? కానీ వీల్లేకపోయింది. వచ్చే నెల తప్పక తీరుస్తాను' — వెంకటరత్నం అభ్యర్థించాడు.

'సర్లే దాందేముంది. మనుషులు ముఖ్యం కానీ ఈ డబ్బు శాశ్వతమా? చూడు వెంకటరత్నం నువ్వేమి అనుకోకపోతే, వచ్చే నెల ఇవ్వలేకపోతే వడ్డీ—రూపాయొడ్డీ మాత్రం వేసుకోవాల్సి ఉంటుంది' — లక్ష్మిశెట్టి వ్యాపారదక్షత అనే వాలెగూటిని విస్తరించాడు. వెంకటరత్నానికి, వాళ్ళ పల్లెల్లో జాయింటుదే అయినా, మెట్టే అయినా భూమనేది వుందని లక్ష్మిశెట్టికి తెలుసు. తన డబ్బెక్కడికీ పోదనీ తెలుసు. వెంకటరత్నం బలహీనతా తెలుసు.

'సర్లే ఎప్పుడన్నా కాదన్నానా?' వెంకటరత్నం మూలిగాడు.


'చూడు వెంకటరత్నం బియ్యం రేటు కొంత పెరిగింది. కొత్త వరుకు. పాత బియ్యమే, ఏ ఒన్—మెరిసిపోతున్నాయి— కిలో రూపాయనలభై పైసలు పడ్తుంది. స్టోర్లలో ఇస్తారే, ఆ నాసిరకం చవుక బియ్యం మనుషులు తింటారా? కిలో రూపాయి బియ్యం తింటే డాక్టర్లకోసం పరుగెత్తాలి. ఒక అర్ధరూపాయి పోయినా మంచిసరుకు తీసుకోవాలి. ఏమంటావన్నా?' లక్ష్మిశెట్టి ఏ ఒన్ మాటలకు వెంకటరత్నం ఏమీ అనలేదు.

'ఒరే గప్పార్. వెంకటరత్నానికి ఆ ఏఒన్ సాంపులు పట్టా చూపిస్తాడు.' లక్ష్మిశెట్టి కేకవేశాడు.

'ఎందుకు. నమ్మకం లేకపోతే కదా' వెంకటరత్నం సంస్కారం మూలిగింది.

'అదీ వ్యాపారంలో నమ్మకం ముఖ్యం. ఎప్పి కావాలి. ఒక మూట తీసుకపో. డెబ్బయి కిలోలేకదా. నీకని తొంభై గాను వేసుకుంటా. సంచితో తొంభై ఎనిమిది. సంచక్కర్లేకపోతే మళ్ళా తెచ్చిన్ప్పుడు ఇవ్వు. ఇట్లాంటి సరుకు రాదు. మూట తీసుకపో' లక్ష్మిశెట్టి ఆదరించాడు.

ఒక మూట బియ్యం అప్పు దొరుకుతోంది. ఫరవాలేదు. అప్పిచ్చే వాడుంటే వచ్చినోడుకూడా లేచొస్తాడు. — వెంకట



రత్నం మనసులో గండం గడిచిన తృప్తి, వచ్చేనెల బడ్జెట్టూ, తీర్చాల్సిన అప్పులూ, వాటిని సర్దడానికి దొరకగల అప్పులూ గజిబిజిగా వున్నాయి.

'గప్పార్ రిక్షాను పిలిచి ఆ మూటను చేర్పించు' లక్ష్మీశెట్టి ఆదేశించాడు. రేపో మాపో సరుకులుకూడా కొన్ని తీసుకోడానికి లక్ష్మీశెట్టిని ఒప్పించుకొని బియ్యమూ, తిలకమూ తీసుకొని వెంకటరత్నం ఇల్లు చేరాడు. సుభద్ర అంది:

'బియ్యం మంచివేనా? పోయిన్నెల్లో తెచ్చిన బియ్యం మూటలో సగం రాళ్ళూ, సగం నూకలూ. చేసుకోలేక చచ్చాను. సరుకులు ఆ అంగట్లో తేవద్దంటే మానరు'

వెంకటరత్నం పలకలేదు. ఆ అంగట్లో సరుకులు తేవడం మానుకొంటే వున్నట్టుండి ఎదురయ్యే ఇట్లాంటి ఇబ్బందులు ఎవడుతీరుస్తాడు అనుకున్నాడు వెంకటరత్నం.

సుభద్ర మూట కట్టు విప్పి బియ్యం తీసుకొని, అరచేతిలో వేసుకొని, ఒకటి రెండు నోట్లో వేసుకొని అడిగింది:

'పాత బియ్యమే కిలో ఎంత?'

'రూపాయి నలభై పైసలు'

చెదరిన గుండెలు

భర్త అమాయకత్వానికి, అప్రయోజకత్వానికి మరొక్క ఉదాహరణ సుభద్రకు లభించింది. బియ్యం మరి గుప్పెడు తీసుకొని పరిశీలనగా చూస్తూ అంది:

'అయ్యో రాత. దేశమంతా కిలో రూపాయయితే రూపాయి నలభై పైసలు పెట్టి తేవడమా? ఎంత అప్పయితే మాత్రం. ఇవేం ఢిల్లీ బోగాలా? ఇవి డిపో బియ్యం లాగే వున్నాయి. కాకపోతే ఒకటి రెండు శేర్లు వేరే బియ్యం కలిపినట్టుంది. నిన్న పక్కింటి పనిమనిషి డిపో బియ్యాన్ని తెచ్చి చూపింది. వాళ్ళింట్లో సిల్లా బెల్లా పోయి పది కిలోలు తెచ్చుకున్నారట. కిలో రూపాయిరవై పైసలకిస్తానంటే ఆ యిరవై పైసలూ కూలి గిట్టుబాటవుతుందని అంది. డబ్బులేక కొన్లేదు. నా దగ్గర నెలకు ఒక్క పది రూపాయలైనా దాచుకోమని ఇస్తేగా. అప్పుడు అడ్డమైనవీ నోరు మెదపకుండా తెస్తారు.'

ఏ భార్యా తన భర్త ప్రయోజకుడను కోదు — అనుకున్నాడు వెంకటరత్నం. లక్ష్మీశెట్టి మోసం వెంకటరత్నాన్ని బాధించింది. లక్ష్మీశెట్టి మీద విపరీతమైన కోపం వచ్చింది. కల్తీ వెధవ! ఏ కూలీలనుంచో, రిక్షావాళ్ళ పెళ్ళాలనుంచో, డిపో మేనేజరు నుంచో చౌక బియ్యాన్ని సంపాయించి కల్తీ చేసి రూపాయి బియ్యాన్ని రూపాయి నలభై పైసలకు తగలగట్టాడు. వ్యాపారస్తుడు నమ్మినవాన్ని కాక నమ్మనివాన్ని మోసం చేస్తాడా? నమ్మక మార్గాంతరం ఏముంది? అంగళ్ళలో తనవంటివాడికి ఖాతాలు తప్పవు. ఖాతాల్నుంచి విముక్తి కావడం అసాధ్యం. అందుకే ఈ మోసాలు తప్పవు. తాను పైమెట్టువాడు కాదు — వచ్చేనోట్లో సగం నోట్లు విసిరి తన కిష్టం వచ్చినప్పుడు, ఇష్టమైన వస్తువులు, ఇష్టమైనచోట కొనడానికి. తాను కింది మెట్టువాడు కాదు. దిన కూలీతో చాలా వస్తువులు కొనవసరం లేకపోవడానికి. తనది నెల కూలి. ఏదో అంతస్తుందనుకునే నెల కూలి. ఎప్పుడో ఉద్యోగంలో బిగించే నెలకూలి. నడి మెట్టు నెలకూలి. వెంకటరత్నం మనసు పాడైపోయింది.

సమాధానం చెప్పకుండా ఆలోచనల్లోకి జారుకొన్న భర్తను చూచి సుభద్ర విసుక్కుంది:

'ఏదన్నా అడిగితే సమాధానం చెప్పకనా! ఈ బియ్యాన్ని వాడి మొగాన్నే తగలెయ్య. వాడి దగ్గర మొగమాట మేమిటి? ఆ డిపో బియ్యమే కొనుక్కుందాం. ఇన్నేళ్ళు సంసారంచేసి ఆమాత్రం తెలియకపోతేఎట్లా?'

వెంకటరత్నంలో ఏదో కరిగింది.

'చూడు సుభద్రా — నన్ను మాటిమాటికి విసిగించవద్దు. నా మీద ఇట్లా విసుక్కోవద్దు. సంసారంకోసం నేను పడే బాధలు పడుతున్నా, మోసమూ పడుతున్నా. ఇదంతా నా చేతగానితనమే అనుకో. మునిగిపోయిందేమీ లేదు. దేశంలో నాలాంటివాళ్ళు సవాలక్షమందున్నారు. నాలాంటివాళ్ళు కాదు — మనలాంటి వాళ్ళందర్నీ విశ్వామిత్రుడు సృష్టించినట్టుంది. వాడొక భ్రష్టయోగి. మనమొక భ్రష్టవర్గం. త్రిశంకుడి వారసులం. మన బాధ లిప్పటికింతే. ఇట్లా కుళ్ళుకుంటూ చావాల్సిందే. నువ్వు గొంతు చించుకొని ప్రయోజనం లేదు. నన్ను మాటి మాటికి ఏడ్పి లాభం లేదు. ఈ బాధల్నుంచి బయటపడే ఒక మంచి మార్గమే తెలిస్తే నువ్విట్లా నన్ను హింసించవు. నే నిట్లా కంబడి పురుగులా బతకను.'

సుభద్ర నోరెత్తలేదు.

ఆయుధాన్యములు - గుణాలు:

చోళ్ళు

మన ప్రాంతంలో చోడిపిండితో తయారుచేసే అంబలిని చాలామంది తింటుంటారు. కొందరు జావకాచి కూడా త్రాగుతుంటారు. చోడిపిండితో రొట్టె చేసి కూడా తింటుంటారు.

చోడిపిండి అంబలి చలువ చేస్తుంది. పైత్యాన్ని అణచి వేస్తుంది. ఆకలి దప్పికలను అణుస్తుంది. రక్తపైత్యాన్ని పోగొడుతుంది. మేహశాంతి చేకూరుస్తుంది. వెంట్రుకలకు బలాన్ని యిస్తుంది. పైత్యవికారాలను పోగొడుతుంది.

అధికంగా తింటే మూత్రాన్ని లఘుకం చేస్తుంది. కఫాన్ని పెంపొందిస్తుంది. త్రిప్పును పుట్టిస్తుంది. శరీరాన్ని శుష్కింపజేస్తుంది.

దీనియొక్క దుర్గుణాలకు విరుగుళ్ళు:—
1. ఓమము, 2. బెల్లం, 3. సోపు, 4. లవంగాలు.

జొన్నలు

కొన్ని ప్రాంతాలలో కొంతమంది జొన్న అన్నం, జొన్న అంబలి, జొన్న జావ ప్రధాన ఆహారంగా వాడుతూండడం కద్దు.

జొన్న అన్నం కఫాన్ని, పైత్యాన్ని హరిస్తుంది. వీర్యవృద్ధిని బలాన్ని యిస్తుంది.

మలమూత్రాలను అధికపరుస్తుంది. సులభంగా జీర్ణం కాదు. నేత్రరోగాన్ని తెస్తుంది. వాతపైత్యాన్ని చేస్తుంది. గుల్మం, మూల వ్యాధి గలవారికిది అపథ్యమయినది.

దీని యొక్క దుర్గుణాలకు విరుగుళ్ళు:—
1. పాలు, 2. నెయ్యి, 3. మిఠాయి, 4. ఓమము.

మనదేశంలో కొన్ని ప్రాంతాలలో మొక్కజొన్న పొత్తుల్ని విశేషంగా పండిస్తున్నారు. మొక్కజొన్న పొత్తులు వేడి చేసి ఆర్పుతాయి. శరీరానికి మంచి శక్తిని యిస్తాయి. దేహపుష్టిని చేకూరుస్తాయి. కాని యివి సులభంగా జీర్ణం కావు. వాతం చేస్తాయి.

వీని యొక్క దుర్గుణాలకు విరుగుళ్ళు:—
1. ఓమము, 2. జవారిషు, 3. సికింజబీను.

సేకరణ: ఆకుండి నారాయణమూర్తి

కాలర్ చోళీని ఎలా కుట్టుకోవాలి?

(౧)

కాలర్ చోళీ చేతులు పొడవుగా వుంటేనే బాగుంటుంది. కాలర్ వేరే అతుక్కోనక్కర్లేదు. కత్తిరింపులోనే కాలరు వస్తుంది. ఎదురుభాగంలో షోల్డరుకి పైగా రెండున్నరంగుళాల బట్టని ఎక్కువ వుంచి (వేరే అతక్కూడదు) L. బొమ్మ ప్రకారం డ్రాయింగు వేసుకుని కత్తిరించుకోవాలి. అసలుకి 12½ అంగుళాల పొడవైతే మిగిలిన రెండున్నర పొడవు కాలరవుతుంది.

రెండున్నరంగుళాల ముక్కల్ని (కాలర్ ముక్కలు) జంటగా అతుక్కుని వెనక భాగం షోల్డరు మధ్యభాగానికి సరిపడే పద్ధతికి చేర్చి (సరిపెట్టుకుని) కుట్టుకుంటే చాలా సులభంగా అర్థమై పోతుంది. తరువాత పక్కభాగాలు అతుక్కుని చేతులు అతుక్కోవాలి. చేతులు అతికే ముందు అరంగుళం కన్న తక్కువ బట్టతో షేపుకోసం డాట్సు వెయ్యాలి. అదీ ఒకటిన్నర అంగుళం పొడవుకి మించ కూడదు.

ఇక ఈ కాలరు ఎలా వస్తుంది? అన్నది సమస్య!

దీన్ని వెనుకభాగానికున్న షోల్డరు పాయింటుకి, కాలరుముక్కల మధ్య అతుకు సరిపడేట్లంటే చాలు. బటన్సు కోసం (డబుల్ ఫోల్డింగు) పట్టి అతుక్కుని తరువాత, రెండు మడతలమీద వచ్చేటట్లుగా ఒకటిన్నరంగుళం వెడల్పున (రిబ్బన్‌లా) బటన్సు పెట్టే ఒక ప్రాంతం నుంచి ప్రారంభించి రెండవ ప్రాంతం వరకు వచ్చేంత ముక్క తీసుకుని జాగ్రత్తగా కుట్టుకోవాలి. కుట్టాక రెండు మడతల రిబ్బన్‌ని లోపలికి మడిచి పైక్కనిపించని విధంగా పైకుట్టు వెయ్యాలి.


దీనికి చేతికుట్టు అవసరంలేదు కాని షోల్డరున్నంతవరకు ఇంచుమించు కనిపించకుండా చేతికుట్లు వెయ్యాలి. (మిషను కుట్టయినా ఫరవాలేదు) మిగిలినది బెల్టు ఒకటిన్నరంగుళం వెడల్పుంటే చాలు మామూలు జాకెట్‌కి వేసినట్లే ఎదుటి భాగంలో రెండేసి 'డాట్సుగాని' ఒక్కొక్కటి గని, అభిరుచినిబట్టి వేసుకోవచ్చు.

'చేతులు. ఇవి చివర—ఒకంగుళంమేర చేతికుట్టు వేసుకోవచ్చు. పన్నెండంగుళాలకి తక్కువ లేకుండావుంటే మంచిది. మామూలుగా మూడంగుళాల చేతిరౌండు కత్తిరింపువేసి ఎదురు భాగానికిమాత్రం మూడు లోంచి ప్రారంభించి క్రమంగా ఒకంగుళం లోతుకి (H) బొమ్మలోలాగ కత్తిరించుకుని షేపులు తియ్యాలి. ఈ షేపు తీసిన భాగాలు ఎదురువైపుకి వచ్చేటట్లు అతుక్కోవాలి

'అంతెన్నిటిని అంగుళాలగా గుర్తించాలి. వెనుక భాగంలో 12½ పొడవు ఇచ్చాను. అలాగే ఎదురు భాగంలో 15 ఇచ్చాను. రెండున్నర పొడవు కాలరులోకి పోతే మిగిలినది వెనక భాగంతో సరిపోతుంది. వెనుక భాగంలో 19½ (చుట్టుకొలత) ఇచ్చాను ఇది సగం కొలత మాత్రమే! ఒకటిన్నరంగుళం కుట్లులోకి పోవాలి. మిగిలేది 18. ఎదురు భాగంలో 20 ఇవ్వబడింది. కారణం వెనుకభాగం కన్న ఎదురుభాగం కొంచెం ఎక్కువే వుండాలి (భేదం వుంటుంది కనుక) కుట్లులోకి పోగా 36½ చుట్టుకొలత వస్తుంది. మొత్తం—36 చుట్టుకొలత. 12½ పొడవు. 5½ చేతి కత్తిరింపు. 6½ షోల్డరు—½ షోల్డరు షేప్సు వస్తాయి. ముఖ్యంగా మెడ కత్తిరింపు తెలుసుకోవాలి. ఇది. 12½ వరకే మనకి లెక్క. అక్కడే మార్కుచేసుకుని అక్కడినుండి 5 అంగుళాలు కొల్చి మార్కుచేసుకోవాలి N (దగ్గరికి) ఇక మెడ కత్తిరింపు షోల్డరువైపు ఎంత కత్తిరించాలి అన్నది. ఇది చాలా జాగ్రత్తగా తియ్యాలి. మామూలు జాకెట్ల మాదిరి కాదిది. ఒకటిన్నరంగుళానికి మించ కూడదు. N మార్కు చూడండి. ఒకటిన్నర వెడల్పుకి మించి మెడ కత్తిరిస్తే కాలరు రాదు

ముందుగా పేపరు కత్తిరించాలి. పేపరు మీదే మార్కు చెయ్యాలి. అలాగే (డయాగ్రసు) డ్రాయింగువేసి చూసి తరువాతకాని, బట్ట కత్తిరించరాదు. జాగ్రత్త అవసరం!

—కృష్ణప్రియ





జరిగిన కథ

ఒక వ్యక్తిమీద అనేక అభిప్రాయాలు వున్నట్టే—ఆ ఆస్పత్రిమీద కూడా అనేకానేక మంచీ—చెడూ అభిప్రాయాలున్నాయి. సూర్యానికి ఆ ఆసుపత్రి అంటే ఒకరకమైన భయం. తీరా అతనుకూడా అందులోనే చేరాల్సి వచ్చింది. ఆ వార్డులో ఇంకా శెట్టిగారు, శ్రీనివాసు వున్నారు. ఆసుపత్రిలో చేరాక సూర్యానికి గతమంతా కళ్లముందు కదలింది. అతను యవ్వనంలో ప్రవేశించగానే మొట్టమొదటిసారిగా విశాలాక్షి మీదకి మనసు పోయింది. సూర్యం చెల్లెలు గౌరి. ఆమె జ్ఞాపకం రాగానే అతని కళ్ళలో నీళ్ళు నిండాయి.

4

ఇంట్లో యెక్కడ వుండవలసినవి అక్కడ వుంటున్నాయ్. ద్వారాలకు అల్లిక గుడ్డలు కట్టింది. అవి చూడటానికి కామోసు విశాల యింట్లో అడుగుపెట్టింది. ఒకరి నొకరు పరిచయం చేసుకున్నారు. ఏం వరసలు పెట్టుకుందామని ఆలోచిస్తూనే పేర్లు పెట్టే పిల్చుకోసాగారు.

"గౌరికి యెన్నిరకాల అల్లికలు తెలుస్తాయ్. పల్లెటూళ్లోవుండి యివన్నీయెలా నేర్చుకున్నావమ్మా! నీకు తీరిగ్గా వున్నప్పుడు మా విశాలకు కాస్త నేర్పుదూ" అని మామ్మ కోరింది. అందువల్ల విశాలముఖం అప్పుడప్పుడూ సూర్యం యింట్లో ప్రత్యక్షమయ్యేది. సూర్యాన్ని చూడగానే కంగారుగా లేచి వెళ్లిపోయేది.

"అంత కంగారు దేనికే విశాలా? మా అన్నయ్య అంత గడుసువాడుకాడే?"

జవాబుగా "ఫో గౌరి" అన్నట్లు చూసి వెళ్ళిపోయేది. ఒకసారి తెల్లని తలగడగలేబు మీద రంగు దారాలతో లత అల్లి ఆ క్రింద "గుడ్‌లక్" అని యింగ్లీషు అక్షరాలు కుడుతోంది. అంతలో వచ్చిన సూర్యాన్ని చూసి లేచిపోతుంటే "కూర్చుండూ! మా అన్నయ్య యిటు రాడులే" అని గౌరి బలవంతాన కూర్చోబెట్టింది. సూర్యం ఒకసారి తొంగిచూసి "ఎవరికి గుడ్‌లక్?" అన్నాడు.

"ఎవరికోసం యివన్నీ కుడుతోందో వాళ్ళకే అన్నయ్యా. విశాల యిప్పటినించే సంసారంకోసం అంతా పోగు చేసుకుంటోంది."

"తెలివైన పిల్లలు ముందు గురించి ఆలోచిస్తారు."

విశాల సిగ్గుతో తలదించేసింది. ఆ పక్కనేవున్న పుస్తకం పేజీ ఒకసారి చూసి "నవలలు చదువుతోందా?"

"శలవులుగా యిప్పుడు. యీ పిచ్చి బాగాపట్టుకుంది." గౌరి అందుకోగానే "చదవ వలసినదేదో నిర్ధారించుకొని చదవటం మంచిది. అడ్డమైనా చెత్తా చదవటంవలన మనసులో చివరికి హత్తుకునేదేదీ వుండదు."

"ఆ మంచిది యెలా వస్తుంది గౌరీ?" అంది విశాల.

"అడిగితే వస్తుంది!" అన్నాడుసూర్యం "ఏవో మంచి పుస్తకాలు తెచ్చిపెట్టన్నయ్యా ఇద్దరం చదువుకుంటాం!"

"అలానే— తెస్తానులే."

సూర్యం తనకు నచ్చిన పుస్తకాలు తెచ్చి యిచ్చేవాడు. మొదట్లో నచ్చక పోయినా రాను రాను ఒక్కొక్కటి నచ్చేవి. ఆ వూహల్లోపడి వాటిలో పాత్రలనే అప్పుడప్పుడూ తలచుకొనేవారు. ఒకోసారి గౌరీ, విశాల యిద్దరూ చర్చించుకోవటం కూడా కద్దు. అలా వుండేబదులు యిలా యీ చివర్నవుంటే బావుండేది. గౌరి అన్నయ్యతో కూడా ఒక నవల [illegible] అంటే,

"మనం అనుకున్నట్లు యేదీ జరగదు. జరిగితే మనిషి దేముడైపోతాడు. ఇంకోలా జరగటంమూలానే జీవించ గలుగుతున్నాం" అన్నాడు.

గౌరి పెళ్లికాకముందు యెన్నో కలలు కన్నది, యెన్నెన్నో విధాల సుఖపడ్డాననుకుంది. తీరా పెళ్లి అయ్యాక జరిగినదేమిటి? ఇంకోలా జరగటం మూలాన జీవించ గలుగుతున్నానంటే నమ్మటమెలా? "ఏమిటో నీ మాటలు నా కర్థం కాలేదు అన్నయ్యా!"

"నీ సంగతే తీసుకో. లోకం బావను అసహ్యించుకోవటంతో నీలోనూ అతనిపై కొద్దిగానైనా చిరాకు కలిగివుంటుంది లేదా?"

గౌరి అవుననటు మౌనం

"నువ్వు యింకా గాఢంగా ఆలోచించు. అతను న్యాయంగా బతకాలనుకుంటున్నాడని నీకు తోచగానే అతనిపై యెంత అభిమానం ముంచుకొస్తుంది. ఆ అభిమానం మనం అనుకోవటం కంటె యింకోలా జరగటం మూలాన వచ్చింది. ఆ అభిమానం కలకాలం వుంటుంది. మనం అనుకున్నట్లు హాయిగా బ్రతకటానికి అతను అన్యాయానికి తలఒగ్గితే మనిషిగా నువ్వతనిని గౌరవించలేవు."

తన భర్త వున్నతిని యీ లోకంలో గుర్తించిన వాడొకడున్నాడన్న తృప్తి గౌరిలో చోచ్చుకుంది. "ఉన్నతమైన బ్రతుకు, ప్రక్రియ, కళ, యే గొప్పదీ డబ్బుతో విలువకట్టలేం. సత్యం, ధర్మంతో కొలుస్తాం."

అన్నయ్య యింత తమాషాగా మాట్లాడటం యెప్పుడు నేర్చుకున్నాడా అని గౌరి విస్తుపోయింది. కన్నవారింట్లోనూ, భర్త దగ్గర పొందలేని మనశ్శాంతి యిక్కడ ఆమెకు కలగసాగింది. ఆ శాంతి ముందుకు జీవితం ఒక మార్గానపడుతున్నదన్న ఆశ వలన వచ్చినది. గాయపడ్డ మనసును యిక్కడ సూదులతో యెవరూ పొడవ లేదు. ఆప్యాయంతో మంచి మాటలతో గాయాలను మాన్పుతున్నారు. విశా రానురాను తనకు దగ్గరవుతోంది. ఎంతో సన్నిహితత్వం యేర్పడింది. చెల్లెల్ని సంతోష పరచాలని డబ్బుకూడా ఖర్చు పెట్టున్నాడు. ఆమె వచ్చేటప్పుడు రెండే రెండు చీరలతో వచ్చింది. అందులో ఒక చీర అక్కడక్కడ చిరిగి వుంది. అప్పుచేసి, ఆమెకు నాలుగు చీరలు కొన్నాడు. చేతి పిల్లకు డబ్బాపాలు అలవాటు చేసాడు. సరియైన ఆహారంతో యిద్దరూ తేరుకున్నారు.

ఇలాంటి పరిస్థితిలో గోవిందరావు దిగబడ్డాడు. ముందుగా తెలియపర్చకుండా వచ్చిన బావను ఆశ్చర్యపడి పలుకరించాడు. అతను అప్పటికే దెబ్బలుతిని వున్నాడు.



ఆ గాయాలను మళ్ళీ చీల్చకుండా కప్పాలనే తాపత్రయంతో యెన్నో మంచి కబుర్లు చెప్పాడు. ఉద్యోగంకోసం ప్రయత్నం హెచ్చుగా ప్రారంభించాడు. తనకు వచ్చే జీతం యింతమంది తినడానికి, తండ్రికి మిగిల్చి నెలనెలా పంపించడానికి సరిపోవటం లేదు. ఇక్కడా అక్కడా చేతి అప్పులు చెయ్యవలసి వచ్చేది. ఉద్యోగం లేకుండా కూర్చున్న గోవిందరావు తొలి ప్రశ్న "ఆ యింటిగలావిడ యీ లోగిలి యెప్పుడు కొన్నది? యెలా కొన్నది? ఆరుగురు ఆడ పిల్లలలో నలుగురికి అంతంత కట్నం యిచ్చి యెలా పెళ్లిచెయ్యగలిగింది?"

"అతను పోలీసు డిపార్టుమెంటులో వుండేవాడట."

"పదుగుర్నిదోచి కట్టించిన యింట్లో వున్నారు. ఎప్పుడో గాలివాన వస్తే గోడలు కూలిపోతాయండి బావగారూ!"

"అందాక యిక్కడే వుండాలి. ఈ యిల్లు నేను ఖాళీ చేస్తే పదిహేను నుంచి పాతిక రూపాయలకు అద్దె పెరుగు తుంది!"

మరి నాలుగు రోజులు పోయాక అన్నాడు "ముష్టివాళ్లు వస్తే కర్ర పట్టుకొని మరీ వెంట తరుముతోంది. అలాంటిది పట్టు బట్టలు కట్టుకుని శివాలయానికెందుకు వెళ్లాలి?"

ఈ మాటలు యింటిగలావిడ చెవిలో పడిపోయాయి. ముఖం భీకరంగా పొంగించి బంతుల్లాంటి బుగ్గలనిండి యేవేవో గొణు క్కుంది. ఆ గొణుగు సూర్యంతోపాటు గౌరి కూడా విన్నారు.

"గౌరీ గౌరీ. యీ యింటావిడ గుట్టు అంతా లాగేసాను. రూపాయికి బేడ వడ్డీ లట— లోగుట్టే కాదు, మూడు అంత స్తులు మేడలు కట్టించేదూ?"

"మన కెందుకండి యెవరెలాపోతే!"

"ఎవరి బిడ్డవు నువ్వు. మీ అన్నయ్య ఆ కుటుంబంలో తప్పపుట్టాడు."

"అతని మర్యాద కాపాడండి. మీకు పుణ్యం వుంటుంది."

ఆ వేళ రాత్రి సూర్యం సంతోషంగా యింట్లో కాలుపెట్టేసరికి యింటి యజ మాని కబురు పెట్టాడు.

"చూడండి సూర్యంగారూ—ఇన్నాళ్లూ మా యింట్లో వున్నారు. మా యింటి

నాలుగవ మంచాలం

పిల్లడిలా మర్యాదగా మెసలారు. యెదిగిన పిల్లలున్న కొంపమాది. అందులో యెదు రెదురిల్లు. అదీకాకుండా మా పెద్ద అల్లుడికి యీ వూరు బదిలీ అయ్యేటట్లు వుంది. వాడికి యిల్లు అవసరం రావచ్చు. ఇప్పటినించే మీకు చెప్పితే మంచిదని చెప్తు న్నాను! అంతే మరేం కాదు."

"మాయెవరివల్లైనా మీకు యిబ్బంది కలిగిందా?"

"అబ్బే లేదు . . . . మా అవసరం ... అంతే".

పోలీసు డిప్లమసీ ఉపయోగించాడు యింటి పెద్ద. ఇంట్లోకి రాగానే గోవింద రావు అడిగాడు.

"నా మీద చాడీలు చెప్పాడా?"

"లేదు!"

"అయితే యింత తొందరగా యెందుకు పిల్చాడు?"

"వాళ్లకి యిల్లు అవసరం వుందట. ఖాళీ చెయ్యమని నోటీసిచ్చాడు".

"మంచిది. ఒక పాక మ్యునిసిపాలిటీ జాగాలో వన్నుకట్టి కట్టుకుందాం బావ గారు. హాయిగా వుంటుంది."

"అలాగే కానీ— మీకు వుద్యోగానికి యింటర్వ్యూ వచ్చింది. ఒక ఖాళీకి పది మంది వస్తున్నారట. మీ తెలివితేటలు చూపించాలి మరి!"

"అలాగే"అంటూ గోవిందరావు ధైర్యంగా చెప్పాడు. గోవిందరావు యింటర్వ్యూ నుంచి తిరిగి వచ్చాక యేమైంది అని అడిగాడు సూర్యం.

"ఇన్నాళ్ళూ యక్కడా వుద్యోగం చెయ్య లేదా అని అడిగితే, చేశానని చెప్పాను. ఎందుకు మానేసావంటే జరిగినదంతంతా చెప్పాను."

"ఆ గొడవంతా యెందుకు చెప్పారండీ"

"అబద్ధం ఆడి వుద్యోగం సంపాదించ మని మీరూ చెప్తున్నారా?"

సూర్యం జబాబు చెప్పలేదు. రెండు నెలలో మరి రెండు యింటర్వ్యూలకు వెళ్లాడు. తిరిగి వచ్చాడు. గౌరి గింజు కునేది. ఇంట్లో వూరకనే కూర్చోబెట్టి తిండి పెట్టటం సామాన్యమా? దానికి తోడు అతని సిగరెట్లు ఖర్చు, బట్టలు,

అన్నయ్య పెట్టున్నాడు. ఎలాగో ఒకలా వుద్యోగంలో చేరమనేది. ఈ వుద్యోగం విషయమై యిద్దరికీ పేచీ వచ్చింది.

"ఒక్క అబద్ధం ఆడని సత్యవ్రతులా? అన్నయ్య— ఒక్కడు యెంతని వేగుతాడు?"

"నా మనస్సుకు తృప్తిలేని వుద్యోగం నేను చెయ్యను!"

"అవును యెందుకుచేస్తారూ? వూరంతా తిరిగి వచ్చేసరికి వండిపెట్తున్నాగా!"

"వారం రోజులు ఆకలితో వుండి మంచి తృప్తిగా వుంటానుగానీ అబద్ధం ఆడి వుద్యోగంలో చేరను."

"మీ నుంచి విచారంతో మా అన్నయ్య మళ్లీ చిక్కిపోయాడు. మీ తృప్తిమాట దేముడెరుగు? పాపముఖం చూసైనా యెలాగో వుద్యోగంలో చేరండి. నన్ను తలెత్తుక వుండనియ్యండి" అంటూ గౌరి బతిమాలింది. బతిమాలటం ప్రయోజనం లేకపోవటంవలన శాసించి నట్లు మాట్లాడింది. నిష్ఠూరాలాడింది. అప్పటికీ యెక్కడా వుద్యోగంలో చేర లేదు. చేరదామన్నా యేదీ దొరక లేదు. "అలాంటి మంచి వుద్యోగాలు మా అన్నయ్య చూపిస్తే కాలదన్నారు. ఇప్పుడేం దారి!"

"మీ నాన్నలా నువ్వూ నన్ను చంపుకు తింటున్నావా?" అన్నాడొకసారి. దానితో గౌరి కన్నీరు తెచ్చుకుంది. "నా కుండ వలసిన గర్వం నాకు వద్దండి. నలుగురూ వేలెత్తి మనవైపు యెందుకు చూపిం చాలి? బాధ్యత యెలాగో ఒకభాగ బతిక నిస్తుంది."

"అక్కడికి నీకే బాధ్యత వున్నట్లు నాకు లేనట్లు. నీ అన్నయ్య యింటికి వచ్చాక మాటలు నేర్చావు. ఇది మంచి ద్కాదు, వెళ్ళకే. తరువాత విచారిస్తావ్!"

గౌరి కాస్సేపు అశాంతితో వెనుగు లాడి కన్నీరు తడుచుకుంది. అతని గొంతుక విన్న సారుగు హమ్మ పెరటినించి వచ్చి కన్నీరు కారుస్తున్న గౌరివేపు చూసి కలగ జేసుకుని

"ఏం నాయనా? ఈ అమాయకు రాలిని యెందుకలా యేడిపిస్తావ్?"

"నన్నేడవమంటారా మామ్మగారూ? ఏడవడానికి నేనేం తప్పు చెయ్యలేదు. నిజం చెప్పినందుకు నేనూ నా కుటుంబం తిండి

నాలుగు మంచాలు

లేక బాధపడొచ్చు— కానీ నా కున్న మనస్సులో తృప్తి యింకెవరి కుంటుంది?"

"మంచిదే. కానీ కొన్ని సమయాల్లో అబద్ధం ఆడి తీరాలని పెద్ద లంటారు. ఇల్లాలిని పదుగురు కట్టిన యింటిలో యేడిపించకూడదు నాయనా!' ఇక్కడ మీకేమీ లోటులేదు లే కానీ నీ కష్టంతో బతికితే గౌరమ్మకు గర్వం వుంటుంది. నువ్వన్న తృప్తి ఆమెకు వద్దా? నీ గురించే గానీ యెదుట వాళ్లగురించి ఆలోచించవా?'

"ఉద్యోగం నిజంచెప్పి గడిస్తాను. అప్పుడు అందరికీ తృప్తివస్తుంది. ఈ రోజు తృప్తితో తొందరపడను. శాశ్వత తృప్తి కోసమే నా ప్రాకులాట. నన్ను డిస్మిస్‌చేసిన ఆఫీసరు ఆ రోజు తృప్తిపడ్డాడు. కానీ రానురాను యేమైంది? ఒక్కగాని ఒక్క కొడుకు పోయాడు."

"నువ్వేం చెయ్యలేక పోయావుగా? తొందరపడి బాధ పడింది నువ్వూ, నీ కుటుంబం. ఒకరికి అన్యాయం చేసినందుకు అతనిని బాధ పెట్టిం దెవరు? అందరికీ న్యాయాన్నిచ్చే దేవుడు. ఎవరు తీసిన గోతిలో వాళ్లే పడ్తారు నాయనా? నువ్వూ నేను చేసిందేమిటి?"

"మన దేశంలో మీలా అని పూరుకోవటంవలనే యింత అవినీతి తాండవిస్తోంది. దేవుని కోపం నేను చూడొచ్చానా? మనిషి కోపంతోనే నాకు పని. అంచేత అన్యాయం అవినీతి కనిపించినప్పుడల్లా నా కోపం ప్రజ్వరిల్లుతుంది. దానితో ప్రక్క బెదురు వుండవలసిన వాళ్లకు వుంటుంది." కాస్త గొంతుక తగ్గించి "మామ్మగారూ— ఈ యింటిగల అమ్మ బేడ వడ్డీలకు డబ్బు అప్పు యిస్తోందని పైకి రాసేసాను."

"మీ కెందుకండీ?— అన్నయ్యను హాయిగా బతక నిచ్చేటట్లు లేరు. పదండి యెక్కడికో పోదాం" గౌరి చిరాకుగా అనగానే మామ్మ నవ్వుతూ, "ఇంత నిజాయితీగా పోయేవాళ్ళని లోకం బతకనివ్వదమ్మా! ఆ బాబు లోకంతో జగడమాడి బతక గలడు. ఎటొచ్చీ పాపం నీ గురించే విచారం" అంటూ వెళ్ళిపోయింది. ఆ వేళ నించి భార్య భర్తల్లో, యెడముఖాలు పెడముఖాలై పోయాయ్. యెదురుగుండా వున్న యింటి గల అమ్మ ముఖం చూడటానికే గౌరికి సిగ్గువేస్తోంది. ఆమె ఇంటికి దేనికి వచ్చినా, యెందుకు పిలిచినా ఆమె గుండె బితుకు బితుకు మంటోంది. పైకెక్కడికో రాసిన కాగితం చింపించేటట్లు అన్నయ్యతో చెప్పి చెయ్యించాలి. లేదా అంటే ఆవిడ విజృంభిస్తుంది. అన్నయ్య తల వంచేస్తాడు. ఆ వుద్దేశంతోనే మెల్లగా అన్నయ్యతో చెప్పింది.

"ఫరవాలేదు. ఈ రోజుల్లో యెవరో రాసిన కాగితంచూసి యేక్షను తీసుకునేటంత స్థితికి ఆఫీసర్లు రాలేదు."

గౌరికి మనసు కుదుట పడింది. పూర్వం ఈలోగా తండ్రి దగ్గరనించి వచ్చిన రెండు వుత్తరాల సంగతి యెవరికీ చెప్పలేదు. రెండు నెలలై అతను యింటికి డబ్బు పంపలేక పోయాడు. తను యిలా చెయ్యటంవలన అక్కడ యెంత యిబ్బంది పడ్తారో తనకు తెలిసి మరీ యేం చెయ్యలేక పోయాడు. గోవిందరావు యిక్కడకు చేరినట్లు తెలుసుకున్న తండ్రి ఆ పామును వదిలించుకోకపోతే నీ బ్రతుకు అల్లకల్లోలం చేస్తాడని రాసాడు. అమ్మ వుండేటప్పుడు అతనికి సంసార బాధ్యతే వుండేదికాదు. ఇప్పుడు తనకు సంసారం సాగించటం చేతకావటం లేదు. అతని చెయ్యి వెనక్కి లాగటం తెలీదు. డబ్బంతా ఖర్చయ్యాక అవసరానికి యింకొకర్ని అడగటానికి మనసు చచ్చిపోతోంది. ఐనా ఒకోసారి విధిలేక అడగవలసి వస్తోంది. ఒకోసారి ఈ బ్రతుకంతా యింతే అన్న నిరాశ ఒకోసారి పెనవేసుక వస్తోంది. ఏమిటీ దరిద్రం అని ఒకోసారి విసిగిపోయేవాడు. డబ్బు యిబ్బందులతోపాటు యింటో బావవలన యేదో ఒకలా అలజడి అతని చెవుల్లో పడేది. బావను యెందుకిలా గొడవచేస్తాడని అడగలేదు. అడిగితే యేం అవుతుందో తనకు తెలుసు. తొందరపడి గౌరికి అన్యాయం చెయ్యటం తనకు యిష్టంలేదు. అందుకే ఓర్పుతో మెసిలాడు. ఓర్పుతో మనిషి చిక్కిపోయాడు. చివరకు ఒకనాడు గోవిందరావుతో చెప్పాడు. "ఒక మిత్రుడు ఒక ఉద్యోగం సంపాదించాడు. ఇందులో యింటర్వ్యూలూ యేమీ వుండవు. మీరు రేపే చేరండి' ఏవో యెకౌంటులు రాయటం

శెట్టిగారు చెప్పినట్లు చెయ్యటం."

"కోమటి వెంకయ్య కొలువా?" అన్నాడు.

"ఏదో ఒక కొలువు. మీరు మీ పనేదో చేసుకోవటం. ఒకరితో పేచీలు పెట్టుకోకండి."

"అయితే మీరూ నన్ను పేచీకోరు కింద కట్టేసారన్నమాట." "మీరు కాదండి. అవతలివాడు పేచీకి దిగేరకం. మీరు పేచీకోరుతో పేచీలు పడకుండా మీ పని సవ్యంగా చేసుకోమంటున్నాను."

"కూర్చొని తింటున్నా నన్నవాదు నాకెందుకు? ఆ నరకంలో కాలు పెట్టున్నాను!"

"మీ మంచితో స్వర్గం చెయ్యండి!" అన్నాడు సూర్యం.

"నరకం యెప్పుడూ స్వర్గంకాదు!"

"ఎక్కడా నరకం లేదు. యెక్కడా స్వర్గంలేదండి. మన మనసునుబట్టి స్వర్గ నరకాలు సృష్టించుకుంటాం!"

"మనుష్యులో ఆకారా లున్నట్లే మంచి చెడ్డలకీ వున్నయ్. మంచిని చెడు అనలేం. చెడ్డను మంచి అనలేం. మంచి మనిషి చెడుగుకు లొంగిపోడు. దానిని హతమారుస్తాడు."

"అదే మిమ్మల్ని చెయ్యమంటున్నాం' చెడ్డవాళ్లలో చెడుని హతమార్చండి గానీ వాళ్లను చంపకండి" అన్నాడు సూర్యం.

గౌరి భోజనాలకు పిలవటంతో అప్పటికి సంభాషణలు ఆగిపోయాయి.

* . *

విధిలేక పనిలోనికి వెళ్తున్నట్లు గోవిందరావు అగుపించాడు. మనిషియెప్పుడూ యేదో ఆలోచిస్తున్నట్లు వుండగానే సూర్యం ఒకసారి "ఉద్యోగం నచ్చలేదా?" అని ప్రశ్నించాడు. "ఇంకా చెయ్యమంటారా?" అని యెదురు ప్రశ్నవేసాడు. "మీ యిష్టం!" అని సూర్యం అక్కడనించి వెళ్లిపోయాడు. అలా వెళ్లినవాడు చాల రాత్రివరకు రాలేదు. అతను వచ్చాక "మీకు కోపం వచ్చినట్లుంది. సహజమే. కూర్చుండబెట్టి నన్ను నా కుటుంబాన్నెంత కాలం పోషిస్తారు?"

"మీ రెందు కలా ఆలోచించాలి?"

"ఈ లోకంవేపు చూస్తే రానురాను అసహ్యమవుతోంది!"

"అంటే మీలో యెదుటివారి తప్పులను మన్నించ గలిగే ప్రేమలేదు!"

"బావుంది. ఖూనీచేసే వాడిని ప్రేమించమంటున్నారు!"

"తప్పు చెయ్యకుండా యెవ్వడూ బ్రతకలేడు. ఒకడు తప్పు చేసాడని వాడిని అసహ్యించుకునే అలవాటు పడితే రేపొద్దున్న తనే ఖర్మంకాలి తప్పుచేసే తనపై తనకే అసహ్యం కలుగుతుంది. ఎప్పుడైతే తన్ను తాను అసహ్యించు కున్నాడో చాలా చెడ్డ పరిణామాలకు దారితీసే అవకాశం వుంది."

"ఒకడిని అసహ్యించుకోనిది వాడిని మరమ్మతు చెయ్యలేం. ప్రేమిస్తే, వాడి మీద రాజుకున్న అభిమానంతో ఆ తప్పులను క్షమిస్తాం. క్షమాపణ రుచి చూసిన వాడు మరింత తీపెక్కి అంతకంటే చెడ్డ పనులు చేస్తాడు. దుష్ట శిక్షణ శిష్ట రక్షణ అన్నారు మీ పెద్దలే!"


"అది దేవుని బాధ్యత."

"కనపడని దేవునిపేరు చెప్పి పాపాలన్నిటినీ యీ లోకంలో పెరగ నిస్తున్నాం. దేముడైనా మనిషి అవతారాలెత్తే పాపాలను కడిగాడా? యీ పాపాలను కడిగే మనిషే దేవుడంతటి వాడవుతాడు."

"ఏం చెయ్యడానికైనా మనిషి ముందు బ్రతకాలి. బ్రతకాలంటే కడుపునింపే ఆధరువుండాలి. అప్పుడే మనిషికి ఒక హోదా వస్తుంది. హోదాతో శక్తివస్తుంది. శక్తి లేకుండా మీరే పాపాలు కడగలేరు. ఆ శక్తికోసం ముందు ప్రాకులాడండి."

"నా మనసే నా శక్తి. దానిని తృప్తి పరచినన్నాళ్లు నన్ను నిటారుగా తిండిలేకపోయినా నిల్పోనిస్తుంది."

"తిండి లేకపోతే నీరసం మనిషికే కాదు, మనసుకు కూడా వస్తుంది. మీరు తృప్తిపరుస్తున్నా మన్నది మనసుకాదు. మనసు తృప్తి యెన్నడూ యెరగదు. ఎప్పుడైతే తృప్తి యెరిగిందో మీరు పాపాలు కడగలేరు కదా, యింకే వున్నతినీ సాధించలేరు. తృప్తి యెరగకపోవటంవలనే యెన్నెన్నో ఘన కార్యాలు, మనిషి చెయ్య గలుగు తున్నాడు. తృప్తి మనసును మట్టిముద్దలా ఒక చోటనే వుంచుతుంది. మీరు తృప్తిపరుస్తోంది ఆత్మను. మనసుకు ఆత్మకు వంతెన వేస్తేగానీ మీ రనుకున్న తృప్తి రాదు. ఆ తృప్తి వెలుగుతో సమానం. అసహ్యంతో ఆ వెలుగు రాజుకోదు. ప్రేమతో రాజుకుంటుంది. ప్రేమించిన వాడు యెదుటి వానిని చంపలేడు, అసహ్యించుకున్నవాడే చంపగలడు. ఒకరు కష్టపడి సృష్టించినది ధ్వంసం చెయ్యగలడు. ధ్వంసం చేసే మనస్తత్వం కలవాడు యెప్పుడూ సృష్టించలేడు. ప్రళయరుద్రుడు సృష్టికర్త బ్రహ్మ పనిచెయ్యలేడు. మిమ్మల్ని మీరు ప్రేమించటంవలనే బ్రతక గలుగుతున్నారు. మీరు తప్పుచేస్తే యెలా సమర్థించుకుంటారో యెదుటివాడ్ని మీరు ప్రేమిస్తే అలానే సమర్థిస్తారు. మీ



తప్పును ఒప్పుకునే ధైర్య సాహసాలు మీకు వుంటే మీరెలా పశ్చాత్తాప పడ్డారో యెదుటి వాళ్ళ తప్పులను ఒప్పుకునే ధైర్య సాహసాలను సృష్టించడానికి ప్రయత్నించండి. వాళ్ళను ధ్వంసం చెయ్యకండి." ఇంతపెద్ద సమాధానానికి గోవిందరావు క్లుప్తంగా —

నాలుగు మంచాలు

"గోముఖ వ్యాఘ్రాలను బ్రతకనివ్వ మంటారు."

"అవును. ఈ లోకంలో గోవుల అవసరం, వ్యాఘ్రాల అవసరం — రెండూ వుంది. పులిని ఆవు చెయ్యలేరు. ఆవును పులి చెయ్యలేరు. అది ప్రకృతి విరుద్ధం."

"పులి గ్రామాలమీద పడి మనుష్యులను చంపుతుంటే చూస్తూ వూరుకో మంటారు? మీ ఫిలాసఫీ నాకేం నచ్చ లేదు. తప్పుచేసినవాడు శిక్ష అనుభవించ వలసిందే!"

"శిక్షించే అధికారం మీకు యిమాయి లేదు."

"తోడి మనిషిగా నాకా అధికారం వుంది. అధవా ఆ అధికారికి, యెరుకపర్చే కనీస బాధ్యత నాకుంది. మా నాన్న యెవడి కర్మకు వాడు పోతాడనే వాడు. నేను అలా అనే తెలివి తక్కువవాణ్ణికాదు. వాడు సంఘంలో బ్రతుకుతూ అన్యాయం యెందుకు చెయ్యాలి? ఒకడి అన్యాయంతో బాధపడుతూ సహించ అవసరం సంఘాని కెందు కుండాలి? వాడు సంఘ జీవిగా ప్రవర్తించే బాధ్యత, సవ్యంగా నడిగే వారితో వుంది. రోజు రోజుకూ కాలే కడుపుల సంఖ్య వేలాదిగా పెరుగుతున్న ప్పుడు అన్యాయంతో పెద్ద నోరు చిచ్చే వాళ్ళకు చోటు లేదు. అలాంటి వాళ్ళ నోట్లో, గడ్డి కుక్కుతాం!"

సూర్యం యిక వాదించలేకపోయాడు. అప్పటికే చాల రాత్రయింది. ఆ రాత్రి సూర్యం సరిగా, నిద్రపోలేదు. గోవిందరావు అన్నదాంట్లో, యేదో సత్యం వున్నట్లు, ఆ సత్యాన్ని తను ఒప్పుకోకుండా ఆత్మ వంచన చేసుకుంటున్నానన్న అనుమానం తనను వేధించక తింటోంది. అతను పాతక్రొత్తల కలయిక. గోవిందరావు వర్షాలకు క్రొత్తనీటితో పరుగులెడు తున్న సెలయేరు లాంటివాడు. సూర్యం కాలవద్వారా కొంత క్రొత్త నీటిని కలుపు కున్న చెరువు లాంటివాడు. తనలో నాచుతో పాటు కలువ పువ్వులున్నాయ్. ఆనాచును తను విసర్జించలేడు. తరతరాలబట్టి పెరిగిన నాచు అది. ఆ నాచు వుండబట్టే చెరువులో నీరు కదలక పోయినా శుభ్రంగా వుంది. పదుగురకూ త్రాగటానికి పనికి వస్తుంది. అతను పాతను విసర్జించలేడు. గోవిందరావులో పాత అన్నది లేదు. మేఘాల నించి రాలిన కొత్త నీరది. కొండలలో దాగున్న చెత్త చెదారాన్ని తోసుకుని వస్తోంది. సెలయేరు యెంత దూరమో పోలేదు. కొంత దూరం పరవళ్ళు తొక్కాక మెల్లగా పారే నిర్మల గంగా ప్రవాహంతో చేరి సముద్రంలో కలసి పోతుంది. అను

పిల్లలు — ఆరోగ్యము

కృత్రిమాహారము

తల్లిదగ్గర పాలులేనప్పుడు పిల్లలకి డబ్బాపాలు తప్పనిసరి అవుతాయి. ఈ డబ్బా పాలు పట్టేటప్పుడుగాని ఇంతకు ముందు చెప్పిన జాగ్రత్తలు తీసుకోవాలి. పాల సీసాని దిళ్ళ, దుప్పట్లపై వదిలి వెళ్ళ కూడదు. సీసాని చేతిలో పట్టుకుని తల్లిపాలు యిచ్చి నట్లే పట్టాలి. అలా పడితే పిల్లలకి ఎంతో తృప్తిగా ఉంటుంది. కావల్సిన పరిమితికి మించిన ఎక్కువగానే సీసాలో పాలు ఉండాలి. లేకపోతే, సీసాలోని గాలి పిల్లల కడుపులోకి పోయి కడుపు ఉబ్బరం వస్తుంది.

పాలసీసాలోనుంచి పాలు చుక్కలుగా పడేలా దానిక రంధ్రం చెయ్యాలి. పడవ ఆకారంలో ఉండే సీసాలతో పాలుపట్టడం మంచిది కాదు. సీసాకి ఒక వైపే మూతి ఉండాలి.

పాలసీసాని, పీకని ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి. ప్రతిరోజూ కనీసం రెండు సార్లు వన్నెటితో కడిగి తర్వాత సీసాని అర గంటసేపు మరిగేనీటిలో ఉంచాలి. చివరి అయిదు నిముషాల్లో పాలపీకని కూడా అం దులో వేసి తీయాలి. పాలుపట్టనప్పుడు పాలపీకని సీసానుంచి తీసివేయకూడదు సీసాను ఎప్పుడూ మూసే ఉంచాలి. ఇలా చేయడం వల్ల పిల్లలకి వ్యాధులు రాకుండా కొంతవరకు నివారించవచ్చు.

పాల పొడిని ఎలా ఉపయోగించాలి ?

పిల్లల బరువుని బట్టి రోజుకి 1 పౌను బరువుకి రెండున్నర అవున్సుల నీరు యివ్వాలి. సాధారణంగా పాల డబ్బాల్లో ఉండే చెంచాతో తలగొట్టి ఒక చెంచా పొడిని వేస్తే దానికి ఒక అవున్సు నీరు కలుపుకోవాలి. దీనినే స్టాండర్డ్ ఫార్ములా (ఎస్. ఎఫ్.) అంటారు.

మూడు నెలలోపు పిల్లలకి స్టాండర్డ్ ఫార్ములాకి మరో రెండు అవున్సుల నీరు కలపాలి. మూడు నెలలనుంచి ఆరునెల లోపు పిల్లలకి స్టాండర్డ్ ఫార్ములా రెండుపాళ్ళకి ఒక పాలు నీరు కలపాలి.

ఒక చెంచా పాల పొడిలో మాంసకృత్తులు 1 గ్రాము ఉంటాయి. పిల్లలకి ఒక కిలో బరువుకి రెండున్నర గ్రాముల మాంస కృత్తులు అవసరం. బిడ్డ బరువు అయిదు కిలోగ్రాములు అయితే రోజుకి ఆపాసకి పన్నెండున్నర గ్రాముల మాంసకృత్తులు కావాలి. కాబట్టి రోజుకి $12\frac{1}{2}$ చెంచాల పాలపొడిని 25 అవున్సుల నీటితో కలిపి ఆ మొత్తాన్ని రోజులో 5 లేక 6 సార్లు యివ్వ వచ్చు.

పిల్లలు వాంతులు, విరోచనాలతో బాధ పడుతూ ఉన్నప్పుడు, బయట ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు నీటిని కొంచెం ఎక్కు వగా కలపాలి.

నెలలు నిండక ముందే పుట్టిన పిల్లల ఆహారము

ఏడవనెల లేక ఎనిమిదవ నెలలో పుట్టిన పిల్లలకి, నెలలు నిండిన తర్వాత జన్మించినా, రెండున్నర కిలోల బరువుకి తక్కువ ఉన్న పిల్లలకి ఈ కింది విధంగా ఆహారం యివ్వాలి.

ఒక చెంచా పాలపొడిని, ఒక చెంచా లాక్టో డెక్స్ట్రిన్ రెండున్నర అవున్సుల మరగబెట్టిన నీటితో కలపాలి. ఇది స్టాండర్డ్ ఫార్ములా.

పుట్టిన రోజునుంచి 7 రోజుల వరకూ రోజుకి స్టాండర్డ్ ఫార్ములా ఒకపాలు, 5% గ్లూకోజునీరు ఒకపాలు కలిపి యివ్వాలి. 8వ రోజునుంచి 14వ రోజు వరకూ స్టాండర్డ్ ఫార్ములా రెండుపాళ్ళు, 5% గ్లూకోజు నీరు ఒకపాలు కలిపి యివ్వాలి. (ఈ 5% గ్లూకోజునీరు మందులషాపుల్లో దొరుకుతుంది) 15వ రోజు తర్వాత గ్లూకోజు నీటిని కల పాల్సిన అవసరంలేదు.

బిడ్డ పుట్టినది మొదలు 12వ రోజు వరకూ రోజుకి ఒక పౌనుబరువుకి ఒక అవున్సు చొప్పున పాలు పట్టాలి 12 రోజులతర్వాత 1 పౌనుకి 2న్నర అవున్సుల పాలు యివ్వాల్సి ఉంటుంది.

— డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

కోకుండా అంతం యెదురవుతుంది. చెరువు అలసిపోదు. అది నిశ్చలంగా వుంటుంది.

సూర్యంకు గోవిందరావుకు అదే భేదం. పనిలో చేరి నెలరోజులు దాటినా గోవిందరావు జీతం భార్యచేతనైనా యివ్వాయలేదు. డబ్బు యిబ్బంది చాలా హెచ్చుగా వుంది. సూర్యం అడగలేక తికమక పడుతుంటే గౌరి పోల్చుకుని అడిగింది.

"ఏం? ఏమా అన్నయ్య అడగమన్నాడా?"

"నేనే అడుగుతున్నాను."

"ఎలాంటి వాడి దగ్గర వుద్యోగంలో వేసాడు. ఉత్తి పేచీకోరు, పిసినారి నెంబరు వన్. రేపూ యెల్లుండి అంటున్నాడు. కోపం యెలా కాసుకుంటున్నానో నాకే తెలీదు."

"మీకు పుణ్యం వుంటుంది. అన్ని పౌరుషాలు కాల్చుకొని మీ చేత నాలుగు రాళ్లు రానీయండి. ఇప్పటికే అన్నయ్య అప్పులతో వేగిపోతున్నాడు."

"పెద్ద సరుగుల కెందుకు పోవాలి? అప్పు లెందుకు చెయ్యాలి? అతనికంటే సగం తెచ్చుకున్నవాడు పదిమంది పిల్లలతో బతకలేదూ? ఉండు అడుగుతాను!"

"మీకు పుణ్యం వుంటుంది. మీరడిగితే నన్ను చంపుకతిన్నట్టు. వాడి చెయ్యి పెద్దది— మనసు కనికరమైనది!"

"అక్కడికీ నా మనసులో కనికరం లేనట్టు!"

"అలా అన్నానండీ!"


"మరి నీ వుద్దేశమేంటి? మీ అన్నయ్య గురించి నా అభిప్రాయం చెప్పమంటావా?"

కోపంతో ముఖం త్రిప్పి నౌనంగానున్న భార్యవేపు తొంగిచూసి "మీ అన్నయ్య నీలాగే పిరికెట్టుకుని వుండవలసింది. మగవాడికి వుండవలసిన పౌరుషం లేదు—. మీసాలు అసలే లేవులే— నెన్నముకలేదు. మనకో" అంటూ వున్న మీసాలు మెలి వేసాడు. గౌరి అక్కడనించి పెరటకువెళ్లి పోయింది. అప్పుడు యిరవై అప్పుడు పది చొప్పున జీతం యిప్పినట్టు తెచ్చి భార్యచేత పెట్టాడు గోవిందరావు. అలు ది అరవైన అని చెప్పకుండా అందులోనిది కొంత సూర్యం తండ్రికి పంపించాడు.

(ఇంకా ఉంది)

7—4—72

స్త్రీ దర్శనము



ధర్మపథం. బులుసు వేంకటరమణయ్య

స్త్రీజాతి సాధారణంగా సుకుమారమైనది. భారతీయులు ప్రాచీనకాలం నుండీ స్త్రీలను ఎంతో గౌరవించేవారు. స్త్రీలు పురుషుల కంట పడడానికి చాలా లజ్జించేవారు. స్త్రీలకు లజ్జయే పరమ భూషణంగా పరిగణింపబడేది. 'నష్టం నిద్రా జ్జాచ కుభాంగనా' అని బిడియం లేని యువతి నష్టపడుతుందని నీతిశాస్త్రజ్ఞుల ఆశయం. పురుషుల కంటపడకుండా స్త్రీలు చాటుగా ఉండడం రామాయణ కాలానికే ఉన్నది.

స్త్రీలు పురుషులదృష్టి పథం నుండి తప్పించుకుని సంచరించినట్లే పురుషులు కూడా స్త్రీలున్న వైపునకు పోకుండా ఉండేవారు. వీలయినంతవరకూ స్త్రీలను చూడకుండా ఉండేదానికి యత్నించేవారు. ఎందుచేత నంటే — ఆ స్త్రీలలో అందకత్తెలు కంటబడిన యెడల మనశ్చాంచల్యం కలగవచ్చును. స్త్రీని చూడడం తప్పుగా లెక్కకు వచ్చేది.

కాని, కొన్ని సమయాలల్లో స్త్రీలు పురుషుల దృష్టి పథాన్ని తప్పించుకోలేరు. అట్టి సమయాల్లో పురుషులు వారిని చూడకుండా కళ్ళు మూసుకుని కూర్చోలేరు. అప్పుడు వారిని చూడడం దోషంగా లెక్కకు రాదు.

స్త్రీలను చూచినా దోషం లేని సందర్భాలు కొన్ని మన ప్రాచీనులు నిర్ణయించినవి ఉన్నవి. వాటిని ఈ శ్లోకం తెలియజేస్తున్నది.

'వ్యసనేషు చ కృచ్ఛ్రేషు
నయుద్ధేషు స్వయం వరే,
నక్రతౌన వివాహేచ
దర్శనం దుష్యతి స్త్రియః'


దుఃఖాలలోనూ కష్టాలలోనూ, యుద్ధాలలోనూ, స్వయం వరంలోనూ, యజ్ఞం చేసేటప్పుడూ, వివాహ సమయమప్పుడూ స్త్రీని చూడడం వల్ల దోషం లేదని దీని భావం.

వనిత దుఃఖంలో మునిగి ఉన్నప్పుడు, ఆమెను ఊరడించడం అవసరం. ఆమెను చూడకుండా ఊరడించడం సాధ్యం కాదు. అట్లే కష్టాలలో ఉన్నప్పుడు, వాటిని తొలగించడం స్త్రీని చూడకుండా సాధ్యం కాదు.

వీర వనితలు యుద్ధం చేస్తున్నప్పుడు — ఆ పోరులోను, కన్య వరుని ఎన్నుకొనే స్వయంవరంలోను ఆమెను చూడడం తప్పని సరియే గదా! అట్లే యాగం జరిగేప్పుడు స్త్రీ నలుగురి కంటా పడక తప్పదు. నలుగురూ చేరే వివాహ సమయంలో కూడా ఇంతే!

అయితే యీ పద్ధతులు ప్రాచీనులు అనుసరించేవి. ఈ కాలానికి వీటివల్ల ప్రయోజనం ఏమిటి? అనే ప్రశ్నకు సమాధానం చెప్పనక్కరలేదు.

మన పెద్దల పద్ధతులెలా ఉండేవో కొంత తెలుసుకోవడమే దీని ప్రయోజనం!



మల్లాది వెంకట కృష్ణమూర్తి

'నిన్నూ, జయనీ చూసాను ఇందాక అలంకార్ హోటల్‌లో' చెప్పాను సుబ్బారావుకి.

'చూసి వుండవచ్చు. సినిమానుంచి హోటల్‌కు వెళ్ళాము ఇద్దరం. దాదాపు అరగంట పైనే వున్నాము హోటల్‌లో' అన్నాడు సుబ్బారావు నిర్లక్ష్యంగా.

'పెళ్ళి చేసుకోకుండా ఈ అడ్డదారు లెందుకు ?' అడిగాను సుబ్బారావుని.

'డామిట్! ఆ ప్రశ్నకి సమాధానం, మనిషికి కోరికపెట్టిన దేముణ్ణి అడుగు. లేదా, ఇంతవరకూ నా పెళ్ళి గురించి ఆలోచించని మా అమ్మా, నాన్నలను అడుగు' అన్నాడు సుబ్బారావు కోపంగా.

'మధ్యలో వాళ్ళేం చేసారు?'

'అన్నయ్యకి పెళ్ళి కాలేదు ఇంకా. అక్కయ్యకి ఇప్పట్లో అయ్యేటట్లు లేదు. కట్నం ఇచ్చేందుకు ఎవరిదగ్గరా డబ్బు లేదు. అక్కయ్య పెళ్ళి, అన్నయ్య పెళ్ళి అయి నా వంతు వచ్చేసరికి ముసలాడిని అయిపోతాను. అప్పటిదాకా నా కోరికలు చంపుకొని సన్యాసిలా బ్రతకడానికి నేను గాంధిమహాత్ముణ్ణి కాదు. బుద్ధుణ్ణి అంతకంటె కాదు.'

'అందుకని అడ్డదారులు తొక్కుతావా?'

'బుద్ధిమంతుడిలాగా మాట్లాడుతున్నావే ?'

'కాదని నిరూపించగలవా ?' అన్నాను తీవ్రంగా.

'జయ నా గర్ల్ ఫ్రెండ్. ఆ అమ్మాయికి లేని బాధ నాకెందుకు? జయని నువ్వు

పెళ్లి చేసుకోబోవటం లేదుగా?'

'నువ్వు నీ కాబోయే పెళ్లానికి అన్యాయం చేస్తున్నావు. జయ తన కాబోయే భర్తకి అన్యాయం చేస్తోంది.'

'మేం చేసేది అన్యాయం కానీ, అడ్డదారులు కానీ అని అనుకోను నేను. జయకి డబ్బు కావాలి. నాకు సుఖం కావాలి. మేం ఇద్దరం అవి లేకపోతే బతకడం కష్టం.'

'మీ అక్కయ్య నీకన్నా వయసు ఎక్కువ, కాబట్టి కోరికలు ఎక్కువగా వుండలి. నీలాంటి మనిషే కాబట్టి. మీ అక్కయ్య కోరికలు చంపుకుని వుండటంలేదా ?' అడిగాను.

మింగేసేలట్టు చూసాడు సుబ్బారావు నా వంక.

'అక్కయ్య విషయం వేరు. ఆడవాళ్ళకి అవకాశాలు చాలా తక్కువ. ఎవరికయినా తెలుస్తే పెళ్లి కాదని భయం. ఇంకా ఏన్నో అడ్డంకులు. స్వతంత్రం, స్వేచ్ఛ వుండవు మనలాగా.'

'అంటే నీలాగా బయటపడంటే, అడ్డదారులు తొక్కుతుందనేగా మువ్వనేది?'

'షటప్. అలా అని అనలేదు నేను' అరిచాడు సుబ్బారావు కోపంగా.

'నీవు చేసే పని నాకేం నచ్చలేదు.'

'నీకు నచ్చిందా లేదా అని నిన్నడగలేదు నేను. జయ సంగతి నీకు తెలీదు. చాలా అందంగా వుంటుంది అన్నిటికన్నా ముఖ్యం వ్యభిచారి కాదు. ఫేమిలీ గర్ల్. వ్యభిచారితో వున్నట్లుండదు. భార్యతోనో, ఫేమిలీ గర్ల్‌తోనో వున్నట్లుంటుంది. నేను చూసిన చాలామంది వ్యభిచారుల్లో వున్న నటనలు, టక్కులు ఏమీ లేవు జయ దగ్గర.'

'జయని పెళ్ళి చేసుకోకూడదూ ?' అడిగాను.

పక పకా నవ్వాడు సుబ్బారావు.

"పిచ్చివాణ్ణనుకుంటున్నావా ?'

'ఏం ?'

'దేనికి జయని పెళ్లి చేసుకోవడం ? పెళ్లయితే దొరికేది పెళ్లి కాకుండానే దొరుకుతుంది కదా?'

'అంటే జయ కేవలం నీ దృష్టిలో ఆటవస్తువనేగదా నీ వుద్దేశం ?'

'చిత్రం. ఈ సంగతి జయకి కూడా తెలుసని నాకు తెలుసు. మధ్య నీ కంఠశోష ఎందుకు ?'

'పెళ్లి చేసుకునేది కేవలం కామం తీర్చుకోడానికే. అది తీరుతున్నంతవరకూ పెళ్లి చేసుకోకపోయినా ఫర్వాలేదు. అర్థతేనా?'

'పెళ్లి చేసుకోవడానికి మూడు కారణాలు. నెంబర్ వన్: కట్నం. జయని చేసుకుంటే రాదు. నెంబర్ టు: నువ్వు చెప్పిన కారణం. పెళ్లి కాకపోయినా జయ దక్కుతుందిగా. నెంబర్ త్రీ: వంట చేసి పెట్టడానికి. జయ వంట జయ అంత అందంగా వుండదు.'

'పెళ్ళి వాంఛ తీర్చుకోడానికేనా ? పెళ్ళిలో పవిత్రత ఇంకేం తెలీదా నీకు.'

'సారీ. తర్వాత చెప్పు వింటాను. లేకపోతే పెళ్ళి కాగానే పెద్దలు కార్యం యెందుకు ఏర్పాటు చేస్తారు?'

మాట్లాడలేదు నేను.

'పెళ్ళి చేసుకుంటే ఇప్పుడు జయకి ఇస్తున్న డబ్బు మిగులుతుంది.'

'నువ్వు చదివిన బి. ఏ. దండగ.' అన్నాను.

'కావచ్చు. కాని బి. ఏ. కి దీనికీ ఏ మాత్రం సంబంధం లేదు. బి.ఏ.లో చెప్పే సబ్జక్టు వేరు. జయకి డబ్బు పిచ్చి చాలా ఎక్కువ. తనకి వచ్చే జీతంతో సరిపెట్టుకోదు. అందుకనే తేలికగా లొంగిపోయింది నాకు. ఈ రెండున్నర సంవత్సరాల్లో చాలానే ఇచ్చాను జయకి.'

మర్నాడు సాయంత్రం ఆఫీసు నుంచి హేవ్‌మోర్‌కి వెళ్ళాను. ఇంక్రిమెంట్ వచ్చిందని చెప్పాడు ఆఫీసర్ నాకు. ఒక మూల బల్ల ముందు కూర్చుని వున్నారు సుబ్బారావు, జయ. నన్ను చూసి దగ్గరకి రమ్మని పిలిచాడు సుబ్బారావు. వెళ్ళి ముందు ఖాళీగా వున్న కుర్చీలో కూర్చున్నాను.

వనీలా తింటున్న జయ నా వంక చూసి తియ్యగా నవ్వింది. చెవులకి లోలాకులు వేలాడుతున్నాయి. బంగారంవి కావు. ప్లాస్టిక్‌తో చేసినవి. జయ చాలా అందంగా వున్నది అనుకున్నాను మనస్సులోనే.

'నిన్న మీరు మీ స్నేహితుడిమీద ఎగిరారట' అన్నది జయ నవ్వి.

'లేదే.' అన్నాను.

'అబద్ధం ఆడకురోయ్. అడ్డ దారులు తొక్కుతున్నానని...'

సుబ్బారావుని వాక్యం పూర్తి చేయనివ్వలేదు నేను.

'నేను చెప్పిన సంగతు లన్నీ చెప్పాడా మీకు?' అడిగాను జయని.

తల ఊపింది నవ్వుతూనే.

'స్నేహితుడిగా నా బాధ్యత అనుకుంటాను అలా చెప్పటం. ఇది మంచి దారి కావచ్చు, చెడ్డ దారి కావచ్చు. కాని ఎవరూ అంగీకరించని దారి. ఏమంటారు?' అడిగాను జయవంక చూస్తూ.

జయ బుగ్గలు ఎర్రబడ్డాయి. మాట్లాడలేదు.

'మీకు ఎందుకు అంత డబ్బు పిచ్చి ? రేడియోలో నాటకాల్లోకూడా డబ్బు సంపాదిస్తున్నా రనుకుంటాను. నెలాఖరున జీతం వస్తుంది, మీకు సరిపడా. సుబ్బారావు ద్వారా నెలకి వంద దాకా వస్తాయి'

జయ నాకు కొత్తకాదు. సంవత్సరం న్నర క్రితం పరిచయం చేసాడు సుబ్బారావు నాకు. తర్వాత నాలుగయిదుసార్లు మేం ముగ్గురం కలిసి సినిమాలకి, ఒకసారి జూలాజికల్‌పార్క్‌కి వెళ్ళాము కూడా.

'నాకేం డబ్బు పిచ్చిలేదు. నిజానికి నాకు వచ్చే డబ్బు చాలదు అంటే నమ్మరు ఎవరూ. నలుగురు చెల్లెళ్ళు, ఇద్దరు తమ్ముళ్ళు, పక్షవాతంతో మంచం మీద వున్న పెద్దన్నయ్య. వీళ్ళందరినీ పోషించాలి. అప్పుడే ఇద్దరు చెల్లెళ్ళు పెళ్ళికి సిద్ధంగా వున్నారు.'

'మీ పెళ్లి తరవాత కదా వాళ్ళది.'

జయ ఏం మాట్లాడలేదు. ఐస్‌క్రీమ్ వంక చూస్తూండి పోయింది. ఆలోచిస్తోందనుకున్నాను.

'వాళ్ళంతా ఎక్కడున్నారు?' అడిగాను రెండునిముషాల తర్వాత.

'మావూళ్ళో' చెప్పింది నెమ్మదిగా.

'నెలనెలా పంపుతారన్నమాట. బేంక్‌లో వేస్తున్నారనుకున్నాను' అన్నాను.

'కొంత పంపుతాను కొంత దాస్తాను. కాని వాళ్ళెవ్వరికి ఇంత డబ్బు ఎలా వస్తోందో తెలియదు నిజం. రేడియో నాటకాల ద్వారానే అనుకుంటున్నారు' అన్నది జయ.

'వాళ్ళకి ఎప్పుడయినా తెలిస్తే ?' అడిగాను

'తెలియ నివ్వను ఛస్తే;'

కాజేశాడు

'తెలిసిందనుకుంటాను. అప్పుడు?'

'ఏం చేయాలో ముందరే ఆలోచించి పెట్టుకున్నాను.'

'ఏం చేస్తావు?'

జయ సమాధానం చెప్పలేదు. మళ్ళీ మౌనంగా వుండిపోయింది, వనిలా ఐస్ క్రీమ్ వంక చూస్తూ.

రాత్రి త్వరగా వచ్చాడు సుబ్బారావు.

'స్టుపిడ్. మేనర్స్ తెలియదు నీకు. నేను చెప్పిందంతా వెళ్ళి జయ ముందు వాగేసావు. ఆ అమ్మాయి నన్ను గురించి ఏం అనుకుంటుంది?' అన్నాను కోపంగా, సుబ్బారావు వంక చూస్తూ.

'జయ సంగతి నీకు తెలీదు. ఏమీ అనుకోదు. చెప్పిందంతా విని నవ్వింది. జయ అంటే నాకెంతో ఇష్టం. ఎంతో తెలివైనది. చైనా రాజకీయాలనుంచీ చీపురుకట్ట వరకూ ఏ విషయం మీదయినా చాలా బాగా మాట్లాడగలదు. అన్నీ తెలుసు. ఏమన్నదో తెలుసా? నిన్ను పిల్లను వెదికమంది నాకు. ఇంకా ప్రారంభించమ' అని పగలబడి నవ్వాడు.

'కంగ్రాట్స్... నీకు వుండాలి ఉత్సాహం, నీ భవిష్యత్తు మీద.'

'థాంక్స్. ఆలోచిస్తాను' అన్నాడు.

'ఆలోచించడం కాదు చేయాల్సింది. ఏది మంచిదో అది వెంటనే చేసెయ్యి'

'లైన్ క్లియర్ కానీ మా అక్కయ్యకి ఏవో సంబంధాలు చూస్తున్నారుట. అమ్మ రాసింది. ఏదయినా ఒకటి కుదురుతే బాగుణ్ణు తొందరగా.'

'మీ అన్నయ్యకి అవుతేగాని అక్కయ్యకి కాదుగా?'

'ఇద్దరికీ ఒకేసారి కలిపి చేసేస్తారు. అన్నయ్యకి వచ్చే కట్నం అక్కయ్య పెళ్ళికి అయిపోతుంది. అందుకనే ఇన్నాళ్ళు ఆపారు అన్నయ్య పెళ్ళి'

'నీ కళ్యాణానికి ఇంకెవరి పెళ్ళికయినా ముడిపడి వుందా?' అడిగాను.

'అహా, చెల్లెలు వుందిగదా.' నవ్వాడు.

'నేను మాత్రం ఫస్ట్ వర్కింగ్ గర్ల్స్ నే చేసుకోను.' అన్నాను సుబ్బారావుతో.

'ఛ. వర్కింగ్ గర్ల్స్ అంతా జయ లాంటివాళ్ళనా నీ ఉద్దేశం? వర్కింగ్ గర్ల్స్ లో ఎంతమంది మంచివాళ్ళు లేరు,' అన్నాడు.

మూడు నెలల తరువాత ఒక రోజు చెప్పాడు సుబ్బారావు, వాళ్ళక్కయ్య పెళ్ళి కుదిరినట్లు ఇంటినుంచి ఉత్తరం వచ్చిందని. వాళ్ళన్నయ్య పెళ్ళి, అక్కయ్య పెళ్ళి ఒకేసారి చేసేస్తారుట.

పెళ్ళికి పారం రోజుల ముందు సెలవు పెట్టి వాళ్ళ వూరు వెళ్ళిపోయాడు సుబ్బారావు. పెళ్ళికి నన్ను తప్పకుండా రమ్మనమని చెప్పాడు.

శలవు దొరకటం వల్ల పెళ్ళి రోజు వెళ్ళాను సుబ్బారావు వూరు అమలాపురం. రెండు పెళ్ళిళ్ళు బాగానే జరిగాయి.

సుబ్బారావు పెళ్ళికి వచ్చిన ఒక అమ్మాయితో మాట్లాడుతూండటం గమనించాను నాలుగయిదుసార్లు.

'ఆ అమ్మాయి చాలా బావుంది కదూ? నాకు నచ్చింది' చూపించాడు ఆ అమ్మాయిని, నేను రాబోయే రోజు.

'పేరేమిటి?' అడిగాను.

'బాల' చెప్పాడు.

'మీ బంధువులా?'

'కాదు మా వదిన స్నేహితురాలి బంధువుట.'

ఇద్దరం కలిసి తిరిగి హైదరాబాదు వచ్చేసాము. స్టేషన్లో రైలు దిగగానే, 'నా సూట్ కేస్ కూడా తీసుకు వెళ్ళు గదికి' అన్నాడు.

'ఎక్కడికి వెళతావు నువ్వు?' అడిగాను.

'జయ.' చెప్పాడు.

'నీవు పెళ్ళి అయిన తరువాత కూడా జయని వదలవా?'

'చూద్దాం. అయినా అప్పుడు డబ్బు సరిపడాలి కదా.'

సామాను ఆటోలో వేసుకుని ఒక్కడినే వచ్చేశాను గదికి. రాత్రి పదిన్నరకి వచ్చాడు సుబ్బారావు.

నాలుగు నెలలతర్వాత మళ్ళీ శెలవు పెట్టి వెళ్ళాడు సుబ్బారావు అమలాపురం, పెళ్ళికూతుర్ని చూడటానికి.

'గుడ్ లక్ చెప్పు. నాకు పెళ్ళి కావాలని కోరే వాళ్ళలో నువ్వే మొదటివాడివి' అన్నాడు వెళుతూ.

'గుడ్ లక్ చెబితే లాభం లేదు. ఆ పెళ్ళికూతురు తండ్రికి నువ్వు కోరుకునే కట్నం ఇచ్చే స్థోమత వుండాలని ప్రార్థిస్తాను దేముణ్ణి' అన్నాను.

'కట్నం అంటే దేనికి అంత చేదు నీకు? డబ్బు వస్తూంటే దేనికి వద్దనటం? జీవితంలో పెళ్ళి ఒకసారే. కట్నం కూడా ఒకసారే. వీలయినంత ఎక్కువ రాబట్టుకోవాలి. డబ్బు విలువ తెలియదు నీకు. అసలు నీకు ఆఫీసు, టేబిల్ టెన్నిస్, నువ్వుంటున్న గది తప్ప మరేమీ తెలియవు ప్రపంచంలో. డబ్బు వచ్చినా ఏం చేయాలో తెలియదు. ఓ పది టేబిల్ టెన్నిస్ బాల్స్, ఇరవై బేట్స్ కొంటావు. అంతే' అన్నాడు నవ్వుతూ.

'కట్నం తక్కువయినా ఫర్వాలేదు కొంచెం. అమ్మాయి నచ్చితే ఒప్పేసుకోండి'

'జయ లాంటి అమ్మాయితో ఓ రాత్రి గడిపితే ఇక నువ్వు సాయింత్రం టేబిల్ టెన్నిస్ జోలికి వస్తే వెళ్ళవు.'

రెండురోజులు వుండి తిరిగి వచ్చాడు సుబ్బారావు.

'ఏమయింది?' అడిగాను.

'గ్రాండ్ సక్సెస్.' అన్నాడు నవ్వుతూ.

'ముహూర్తం పెట్టేసారా?' అడిగాను సంతోషంగా.

'ఇంకా లేదు చూస్తున్నారు. బహుశ వచ్చే నెల పదిహేడో తారీకుకి నిశ్చయం అవుతుందనుకుంటాను.'

'ఫోటో తీసుకు వచ్చావా?'

'లేదు. అప్పుడు అక్కయ్య పెళ్ళిలో ఆ అమ్మాయిని చూపించానుగా నీకు'

'ఆ అమ్మాయేనా? బాల కదా పేరు.'

'అవును చాలా బావుంటుంది. బాగా కల్చర్డ్.'

'జయ కన్నా బాగుందా?'

'జయ కన్నా బాగుంది'

'కట్నం ఎంత?'


'ఎనిమిది వేలు.'

'అంతకి తక్కువ వుండదని అనుకున్నాను.'

'నాలుగువేలు మాత్రమే ఒప్పుకున్నాడు వాళ్ళు'

'మిగతా నాలుగువేలు?'

'ఆ అమ్మాయి అక్కయ్య ఇస్తుందట. వాళ్ళింట్లో వాళ్ళకి తెలియకుండా మధ్యవర్తి చెప్పాడు. చెల్లెలికి పెళ్ళయితే చాలని


అతనూ బలంగా ఉండగలడు...
తండ్రికి తగ్గ కొడుకు!
"పిల్లలను బలంగా ఆరోగ్యంగా ఉంచుటకు మరియు వారి సరియైన పాలన పోషణకు తల్లికి తెలివి తేటలు అవసరం" అన్న విజ్ఞతగల వాక్కులు గుర్తుంచుకోండి.
మరియొక గుర్తుంచుకోవలసిన విషయం—మీ పిల్లల ఆరోగ్యానికి గ్లాక్సో మిల్క్ ఫుడ్ ఎంత ప్రయోజనకారియో! దానిలో బలం కోసం విటమిన్‌లు, రక్తం కోసం ఇనుము, ఎముకల పుష్టికి కేల్షియం, మరియు దేహాభివృద్ధికి ప్రొటీన్లు మొదలైన అన్ని పుష్టికర పదార్థాలు సమకూర్చబడ్డాయి.
ఏం, మీపాప కూడా గ్లాక్సో పాపయేనా?
గ్లాక్సో మిల్క్ ఫుడ్ పిల్లలకు బలం మరియు ఆరోగ్యం కలిగిస్తుంది
SUNSHINE
Glaxo
FOR INFANT FEEDING
ROLLER DRIED

చూస్తుందనుకుంటాను.'

'ఈ ఏర్పాటు గురించి తెలుసా మీ నాన్నగారికి?'

'తెలుసు. వాళ్ళింట్లో ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడ్డాము ముందరే. వాళ్ళ అక్కయ్య పేరు లక్ష్మి. హైదరాబాద్ లోనే ఎక్కడో వుద్యోగం చేస్తోందిట.'

'కంగ్రాచ్యులేషన్స్. ఇంక జయని వదిలి పెట్టేస్తావా?'

'జయకి చెప్పకు నా పెళ్లి కుదిరిన సంగతి. ఒకేసారి వెడ్డింగ్ కార్డ్ ఇస్తాను పెళ్ళి కుదిరినట్లు. ఇప్పుడే తెలిసిపోతే దగ్గరకు రానివ్వక పోవచ్చు.'

'పెళ్ళి నిశ్చయమైనా ఇంకా జయ దగ్గరకు వెళతావా ?'

'ఎందుకు వెళ్ళకూడదు? కోరిక లేక పోతే మనిషికాదు'

నవ్వుకున్నాను.

* * *

పెళ్ళికి పదిరోజుల ముందరే శెలవు పెట్టి వెళ్ళాడు సుబ్బారావు. శెలవు అయిపోయింది. జీతంరాదు శెలవపెడితే. అయినా శెలవపెట్టి వెళ్ళాడు ముందరే. సుబ్బారావు వెళ్ళగానే, సుబ్బారావుకి కాబోయే భార్యఅక్క లక్ష్మి నాలుగువేలు తీసుకు వచ్చి ఇస్తుందని చెప్పాడు. పెళ్ళికి నేను రాకపోతే వూరుకోనని, రూమ్ మార్చేస్తానని బెదిరించాడు. తప్పకుండా వస్తానని

మాట ఇచ్చాను.

వెళ్ళిన మూడోరోజే తిరిగి వచ్చాడు సుబ్బారావు. రిక్షా దిగివస్తున్న సుబ్బారావునిచూసి తెల్లబోయాను.

'వచ్చేసావే? ఏమయినా మర్చిపోయ్యావా?' అడిగాను, రిక్షావాడికి చిల్లర ఇచ్చి పంపించేశాక.

'శెలవ కేన్సిల్ చేసుకున్నాను. మళ్ళీ జాయిన్ అవుతున్నాను' అన్నాడు సీరియస్‌గా.

'అదేమిటి? పెళ్ళికి వెళ్ళవా?' అడిగాను ఆశ్చర్యంగా.

'పెళ్ళి కేన్సిల్ అయింది'

'ఎందుకు అన్నీ కుదిరిరాయిగా.'

'సాయంత్రం ఆఫీసు నుంచి వచ్చాక చెప్తాను.' అని బట్టలు మార్చుకుని ఆఫీసుకి వెళ్ళిపోయాడు.

నేను ఆఫీసునుంచి గదికే వచ్చాను తిన్నగా. నాకోసం ఎదురు చూస్తున్నాడు సుబ్బారావు.


'చెప్పు. ఏమయింది, కట్నం ఇవ్వలేదా?' అడిగాను స్టూల్‌మీద కూర్చుంటూ.

'ఇవ్వడానికి వచ్చింది వాళ్ళ అక్క.'

'పూర్తి కట్నం తీసుకురాలేదా?'

'పూర్తిగానే తీసుకుని వచ్చింది' అన్నాడు సుబ్బారావు కోపంగా.

'ఏమయింది? వివరంగా చెప్పు' అన్నాను



వినుగా:

'బాల అక్కయ్య ఎవరో తెలుసా?' అడిగాడు సీరియస్‌గా నావంక చూస్తూ.

'లక్ష్మి అని చెప్పావ్'

'జయ'

'మళ్ళీ చెప్పు. ఎవరు?'

'జయ. విజయలక్ష్మి.'

'నిజంగా?' తల తిరిగినట్లయింది నాకు.

'అవును. నన్నుచూసి నిర్ఘాంత పోయింది. నాన్నగారితో చెప్పేసాను వెంటనే, డబ్బు తీసుకోవద్దని. కారణం కూడా చెప్పేసాను.'

'...అంటే జయకీ, నీకూ వున్న సంబంధం?'

'మరీ అంత నూటిగా చెప్పలేదు. నాన్నగారు అర్థం చేసుకున్నారు. ఇలాంటి సంబంధం మాకక్కర్లేదు అని చెప్పేసారు జయతో.'

నేనేమీ మాట్లాడలేకపోయాను.

'జయ ఎలాంటిదో తెలుసు గదా నీకు. బాల మాత్రం తక్కువ తినివుంటుందా?'

'తన చెల్లెలికి, నీకు పెళ్ళి కుదిరినట్లు తెలుసా జయకి?' అడిగాను.

'తనకి ఏమాత్రం తెలియదంటుంది' అన్నాడు సుబ్బారావు.

'తెలుసుంటే ఏం చేసేదిట?'

'ఏమో! తన సంగతి ఇంట్లో ఎవరికీ చెప్పొద్దని కాళ్ళా వేళ్ళా పడ్డది. తన చెల్లెలు పరమ పవిత్రురాలట. వాళ్ళకి తనుచేసే పాపం గురించి ఏమీ తెలియదుట. ఏడిచింది'

'పెళ్ళి మానుకున్నట్లు తెలియచేసారా వాళ్ళకి?'

'ఇంకా లేదు. ఇక్కడ నుంచి వుత్తరం రాసేస్తాను. లేదా నాన్నగారిని వెళ్ళి చెప్పమంటాను.'

'చాలా ఆశ్చర్యం. కుదరక, కుదరక బాలకి పెళ్ళి నీతోనే కుదరాలా. పాపం.' నిట్టూర్చాను.

'నాతో కుదిరితే ఏం? నేనేం రాక్షసుణ్ణా?'

ఎగిరిపడ్డాడు సుబ్బారావు నామీద.

తలుపు చప్పుడయింది. లేచివెళ్ళి తలుపు తెరిచాను. జయ!

ఎదురుగా నుంచుని వుంది. కళ్ళు వాచి

వున్నాయి. ఏడ్చినట్లుగా శోకదేవతలా వుంది.

'రండి' అన్నాను పక్కకి జరిగి.

'మళ్లీ వచ్చావే ఇక్కడికి. గెటవుట్' అరిచాడు సుబ్బారావు లేచి నిలబడి, పిడికిలి బిగించి.

'నేను చెప్పేది నూటికి నూరుపాళ్ళు నిజం. నామాట నమ్మండి. బాలకి నా సంగతి ఏమాత్రం తెలియదు. నలాగా మలినం కాలేదు. స్వచ్ఛమయింది.'

'ప్లీజ్ గెటవుట్.'

'కూర్చోండి మీరు' అన్నాను అనునయంగా, జయతో. కుర్చీలో కూర్చుంది జయ. ఏడుస్తోంది వెక్కి, వెక్కి.

'ఏడవకండి' అన్నాను ఓదార్పుగా.

'నేను చెప్పేది నిజంగా నిజం. నాన్న చచ్చిపోయినతర్వాత వుద్యోగంలో చేరాల్సి వచ్చింది నేను. అన్నయ్యకి పక్షవాతం వచ్చాక పూర్తిగా కుటుంబభారం నామీదే పడ్డది. నా జీతం కుటుంబానికే సరిగా సరిపోయేది కాదు. చెల్లెళ్ళకి ఎలాగయినా పెళ్లిళ్ళు చేయాలి అని వుంది నాకు. కట్నం ఇచ్చేందుకు డబ్బులేదు. అందుకని వాళ్లకి తెలియకుండా ఈవిధంగా డబ్బు సంపాదించసాగాను, పెళ్లిళ్ళకి. ఆ డబ్బులో ఒక్క రాగిపైసకూడా నేను ముట్టుకోలేదు. కట్నంకోసం దాచాను. నేను సంపాదించిందీ, సంపాదించేది నా సుఖంకోసం కాదు. నా చెల్లెళ్ళ సుఖంకోసం' చెప్పింది విజయలక్ష్మి వెక్కివెక్కి ఏడుస్తూ.

'నాలుగువేలు వాటుగా ఇచ్చినా, మరో నాలుగువేలు ఎలా వచ్చాయని చెప్తావు ఇంట్లో?' అడిగడు సుబ్బారావు.

'ప్రావిడెంట్‌ఫండ్‌లో అప్పుచేసి తీసుకున్నానని చెప్తాను. దయచేసి నా సంగతి వాళ్ళకి చెప్పకండి. గుండెపగిలి ఛస్తాడు అన్నయ్యకి తెలిస్తే.'

'మీ అన్నయ్యకి కూడా తెలిసే వుండాలి. అంతా కలిసే ఈ నాటకం ఆడి నన్ను బాలకి కట్టాలని చూసారు. దేముడి దయ వల్ల మీరనుకున్నదంతా జరగలేదు' అరిచాడు సుబ్బారావు.

'బాలని పెళ్ళిచేసుకోకపోయినా ఫర్వాలేదు. జయ సంగతి చెప్పక వాళ్లింట్లో. వాళ్ళకి తెలిసినా, తెలియకపోయినా జయ వద్దని బ్రతిమాలుతోంది కాబట్టి చెప్పక' అన్నాను సుబ్బారావుతో.

'ఎందుకు చెప్తాను. తప్పకుండా

చెప్తాను. నన్ను మోసం చేయాలని చూసారు మీరంతా కలసి' చిందులు తొక్కాడు సుబ్బారావు.

'ప్లీజ్. నా సంగతిమాత్రం చెప్పకు. మా ఇంట్లో తెలిసిపోతే నేను బ్రతకలేను.'

జయ ఏడుపు హృదయవిదారకంగా వుంది. ఎప్పుడూ నవ్వుతూ చలాకీగా కన పడే జయని ఏడుస్తూంటే చూడలేక పోయాను.

'ఏదో కారణం చెప్పు, బాలని పెళ్ళి చేసుకోవటం లేదని. జయ ఇంటికి పెద్దగా తన బాధ్యతలు తెలుసుకుని. వాటిని స్వీక రించి, తను బలయిపోయినా, చెల్లెళ్ళకి న్యాయం చేయాలని అనుకుంది. తనుచేసే చెడ్డపని కూడా మంచికోసరమే చేసింది కాబట్టి తప్పు లేదనుకుంటాను. జయ సంగతి వూరంతా చాటింపువెయ్యకు' అన్నాను సుబ్బారావుతో.

'దయచేసి నువ్వు కలగచేసుకోకు ఈ విషయంలో. దూరంగా వుండటమే మంచిది' అన్నాడు చిరాగ్గా.

'మీ ఇద్దరి సంగతి నాకు మొదటి నుంచి తెలుసు కాబట్టి తప్పకుండా కలి పించుకుంటాను. జయ కోరేది ఒక్కటే. తన సంగతి వాళ్ళింట్లో వాళ్ళకి తెలియ నివ్వద్దంటుంది' అన్నాను తీవ్రంగా.

'బాల పెళ్ళికోసమే నేనీ పాడుపని చేసాను. ఏ పెళ్ళికోసమయితే నేను కష్ట పడ్డానో ఆ పెళ్ళి నా కారణంగా చెడి పోయిందని — ముఖ్యంగా ఇలాంటి అసహ్య కరమయిన కారణంవల్ల — తెలిస్తే ఇక నేను మావాళ్ళకి నా ముఖం చూపించ లేను' అన్నది జయ కళ్ళు తుడుచుకుని.

'బాల చాలా బాగుంటుంది. పెళ్ళి చేసుకోవాలని ఎంతో వుబలాట పడ్డాను. నీవు తెచ్చిన కట్నం డబ్బులో చాలా భాగం నేనిచ్చిందే వుండివుంటుంది. మిగ తావి బాల సంపాదించి వుంటుంది వాటాటివాళ్ళదగ్గర. ఛీ ఛీ.'

'దేముడి మీద, నా ప్రాణంమీద ప్రమాణంచేసి చెప్తున్నాను. బాల అలాం టిది కాదు. నాలాగా చెడిపోలేదు. అప్పుడే పుట్టిన పాపాయిలాగా స్వచ్ఛమయింది.'

మళ్ళీ వెక్కి వెక్కి ఏడవసాగింది జయ.

'నన్ను నమ్మించలేవు, నీ ప్రమాణా లతో, ఏడుపులతో. నేను ఖచ్చితంగా వెళ్ళి మీ ఇంట్లో అందరికీ నీ విషయం చెప్తాను. లేకపోతే నిజం తెలియదు నాకు,' అన్నాడు సుబ్బారావు కసిగా.

కళ్ళు తుడుచుకుని లేచి నిలబడింది జయ.

'వెళ్ళివస్తాను' అన్నది.

'త్వరగా వెళ్ళు' కసిరాడు సుబ్బారావు.

ఇన్నాళ్ళు జయని చూడకపోతే బతక లేను అన్న సుబ్బారావుకి ఇప్పుడు జయ చేదయిపోయింది!

'ఎక్కడికి?' అడిగాను జయని.

'ఆరోజు హేవ్‌మోర్‌లో అడిగారు గుర్తుందా, నీ సంగతి మీ ఇంట్లోవాళ్ళకి తెలిసిపోతే ఏం చేస్తావని. అప్పుడే సమా ధానం చెప్పాను.'

జయ—చెప్పిన సమాధానం గుర్తుంది నాకు.

'నా సంగతి తెలిసిపోతే ఏం చేయాలో ముందరే ఆలోచించి పెట్టుకున్నాను.'

విజయలక్ష్మి వెళ్ళిపోయింది.

* * *

మూడు సంవత్సరాల తర్వాత తిరు పతిలో, క్యూలో కలిసాడు సుబ్బారావు, అనుకోకుండా.

'పాప ప్రక్షాళన చేసుకోడానికి వచ్చావా?' అడిగాను గుర్తుపట్టి, నవ్వుతూ.

'అసలు నేను పాపం చేస్తేగా, ప్రక్షా ళనకి' అన్నాడు.

'ఎందుకు నాతోకూడా చెప్పకుండా జయ మన రూమ్‌కి వచ్చిన మర్నాడు, రిజైన్ ఇచ్చి వెళ్ళిపోయావు?'

'మీ కెవ్వరికీ తెలియడం ఇష్టంలేక.'

'జయ అన్నయ్యతో జయ సంగతి చెప్పావు కదా?'

'ఆహా! ఆ కోపంలో వెళ్ళి అంతా చెప్పాను.'

'అలా చేయటంవల్ల నీకు ఒరిగిం దేమిటి?'

'దేముణ్ణి అడుగు. మనిషికి కోరికే కాదు పెట్టింది. కసికూడా పెట్టాడు దేముడు.'

'పెళ్ళయిందా?'

'కాలేదు.'

'ఎక్కడ వుండటం'

'ఓ పల్లెటూరులో. జీతం ఎక్కువే ఇదివరకటికన్నా' నవ్వాడు.

'ఇంకా వెళుతున్నావా?'

'ఎక్కడికి?'

'జయలాంటి వాళ్ళ దగ్గరికి'

'ఎక్కడ వుంది జయ, అడుగుదామను కుంటున్నాను' క్యూరియస్‌గా చూసాడు.

'దేనికి?'

'వూరికినే. కలుసుకుందామని'

'తెలుసు'

'ఎక్కడ వుంది'

'దేముడి దగ్గర'

'తిరుపతి వచ్చిందా? మనకన్నా ముందరే లోపలికి వెళ్ళగలిగిందా?' అడిగాడు.

'తిరుపతి రాలేదు' చెప్పాను.

'మరి? దేముడి దగ్గరికి అంటే?'

'చచ్చిపోయింది'

'అవునా?' అడిగాడు అనుమానంగా. ముఖంలో విచారం.

'అవును. ఆత్మహత్య చేసుకుంది. నువ్వు వాళ్ళింట్లో అంతా చెప్పావని తెలియగానే'

'పాపం. ఇప్పుడు బ్రతికివుంటే పెళ్ళి చేసుకునేవాణ్ణి. సచ్ ఏ స్వీట్ గర్ల్. చాలా అమాయకురాలు' మాట్లాడలేదు నేను.

'బాల?' అడిగాడు అకస్మాత్తుగా.

'పెళ్ళయింది'

'ఎవరితో'

'జయసంగతి, బాలసంగతి, నీసంగతి తెలిసినవాడితో'

'నువ్వు చేసుకున్నావా?' అడిగాడు.

'ఏం? చేసుకోకూడదా? బాల జయ లాంటిదికాదు ...' మౌనంగా వుండి పోయాడు, సమాధానం చెప్పకుండా.

సుబ్బారావు ముఖం వివర్ణమయింది.

క్యూ ముందుకు కదిలింది. ముందుకు నడిచాడు సుబ్బారావు. వెనక నడిచాను నేను.

క్యూలో నా వెనకాల పది నెలల పాపని ఎత్తుకుని నిలబడ్డ బాలని చూడ లేదు సుబ్బారావు.

'సుబ్బారావేనా?' అడిగింది బాల నన్ను.

'అవును. వాడో పాము. మీ అక్కయ్య జయ ఆ పాముకి స్త్రీ సుఖం అనే పాలు పోసింది. రెండున్నరసంవత్సరాల పైనే ఆ పాలుకి అలవాటు పడ్డాడు. చివరకి, పాపం, తనకి పాలుపోసిన జయనే కాటేసాడు' అన్నాను.

నా మాటలు విన్న సుబ్బారావు తల వంచుకోవడం గమనించాడు.

వారఫలం

7 4 1972 శుక్రవారం మొదలు
13 4 1972 గురువారం వరకు

మేషం: అధికారుల వలన జరుగ వలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. వారం ఆఖరులో మీరు శ్రమపడినా, ప్రయోజనం ఉండదు.

స్త్రీలకు:— పోటీవారితో గౌరవం బాగుంటుంది. అధిక వ్యయం జరుగుతుంది.

వృషభం: అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. వారం ఆఖరులో సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు:— నూతన విషయాలను తెల్సుకొంటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మిథునం. కొన్ని వ్యవహారాల్లో ఆందోళన కలుగుతుంది. ప్రయాణాల్లో శ్రమకు గురి కాగలరు. వారం మధ్యలో అనుకూల పరిస్థితి యేర్పడుతుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. బంధు మిత్రులను కల్సుకొంటారు.

కర్కాటకం: భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వారం మధ్యలో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో అన్నివ్యవహారాలు బాగుంటాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం చేస్తారు.

సింహం వృత్తిలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

కన్య వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. వారం ఆఖరులో రావలసిన డబ్బు సమయానికి అందదు.

స్త్రీలకు:—వినోద కాలక్షేపాల్లో పాల్గొం దైవ కార్యాలు నెరవేరతాయి.

తుల: అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మిత్రులకు సహాయం లభించగలదు. వారం ఆఖరులో మీరు అనుకునేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

వృశ్చికం: వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు:— సంతోష కరమైన వార్తలను వింటారు. పుణ్య కార్యాలు చేస్తారు.

ధనుస్సు: మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వారం ఆఖరులో సామాన్యమైన పనులకు కూడా మీరు యెంతో కృషి చేయవలసి వస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. బంధు మిత్రులను కల్సుకొంటారు.

మకరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు బాగుంటాయి.

స్త్రీలకు:—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.


కుంభం చేజిక్కిన అవకాశాలు కూడా జారి పోవచ్చును. ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. నూతన విషయాలను తెల్సు కొంటారు.

మీనం వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో మీ తాళాలకు వస్తువులు పోవచ్చును. సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును. వారం ఆఖరులో వృత్తివ్యాపారాలు తిరిగి బాగుంటాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. విలాస వస్తువులు కొంటారు.

—మహేష్



సీరియల్



రాగధార

విమలారామం

జరిగిన కథ

మాధవరావు ఆ వూళ్లోకి స్కూలుమాస్టారిగా వచ్చాడు. ఎవరికో ఉపకారం చెయ్యపోతే అతను కుక్కకాటుకు గురి అయ్యాడు. బామ్మగారు అతన్ని యింటికి తీసుకువచ్చింది. అనురాధ తొలి చూపుల్లోనే అతన్ని ఆకర్షించింది. ఆమె తండ్రి అభిప్రాయం ప్రకారం అతను ఆ యింట్లోనే వుండిపోవలసి వచ్చింది. ఆ రోజున తూలుతూ వచ్చాడు మాధవరావు. అతనుకూడా తన తండ్రిలాగా తాగుబోతు అయినందుకు విచారించింది అనురాధ. అతనికి హితబోధ చేసింది. మాధవరావు తప్పు తెలుసుకున్నాడు. ఆతర్వాత అనురాధ అతనికి మరింత చేరువైపోయింది. ఆ తర్వాత అతనిదగ్గర చదువుకోవడం ఆరంభించింది. మాధవి అనురాధ స్నేహితురాలు. ఆమె అనురాధని ఆట పట్టించింది.

7

నా పరిస్థితి అలాగునే వుంది. నా మనోభావాలన్నీ ఆమెకు చెప్పాలని వుంది. ఎలా ప్రారంభించాలో తెలియటం లేదు.

ఇదివరకు ఆమె వచ్చినప్పుడు మానసిక సంఘర్షణలోనే సతమతమవుతున్నాను. కాని, ఇప్పుడు మనోభావాలకోరూపం వచ్చింది. ఆ ఆనందాన్ని మనస్సులోనే దాచుకున్నాను కాని, ఇంతవరకు ఎవరికీ చెప్పకోలేకపోయాను. మాధవికంటె ప్రియమైన వాళ్ళెవరు నాకు? బామ్మకు నాకోరిక తెలియాలంటే అందుకు మాధవే నాకు ఆధారం! కాని, ఎలా...ఎలా చెప్పను? మాటలే దొరకటంలేదే?

'అనూ! నీపాట విని ఎన్నో ఏళ్ళయింది. మరి పాడి వినిపించవూ?' అంది మాధవి.

వీణపై మదిలో మెదిలినపాట ప్రారంభించాను.

'నిన్నే కోరియున్నదిరా నెలత ఈవేళ
సన్నుతాంగ మా చక్కని సామి వేణు
గోపాల దేవ,
కానడాయె ననుచు హా మోహమున.'

మనసులో మందహాసం చేస్తూ మనోహరుడు ప్రత్యక్షమయ్యాడు. బాహ్యస్మృతి లేని నేను వీణాగానంలో లీనమైపోయాను.

అలా ఎంతసేపు ఉన్నానో తెలియదు. మాధవి చేయిపట్టుకొని కుదిపేసరికి ఉలిక్కిపడి తెలివి తెచ్చుకున్నాను.

సరసన నవ్వుతూన్న మాధవి, వాకిటి గుమ్మంలో అతను కనిపించారు. నా గుండెల్లో గంటలు మధుర మంజులనాదం చేసాయి. ఉద్వేగంతో ఒడలంతా చిరు చెమట పట్టింది.

'అబ్బ, అంత తన్మయమైపోతే ఎలాగే! ఇంటికెవరు వచ్చారో చూసుకో వద్దూ!'

మాధవి మాటలకి సిగ్గు ముంచుకొచ్చి గబుక్కున పైకిలేచి అతని దగ్గరగా వెళ్ళాను. నోరు తెరవబోయి గుమ్మం వెనుకనున్న అపరిచిత వ్యక్తిని చూసి ఆగిపోయాను.

'లోపలికి రా వేణూ!' అని పిలవటంతో ఆ సూటువాలా లోపలకు వచ్చాడు. ఎర్రగా సన్నగా అందంగానే ఉన్నాడు. అతని స్నేహితుడేమో!

'ఇతను నా స్నేహితుడు వేణుగోపాల్—మద్రాసులో జనరల్ హాస్పిటల్లో డాక్టరు... ఈమె వీణాపాణి రాధ...'

పరస్పరం పరిచయం చేస్తున్న అతని మాటల్ని అందుకున్నది మాధవి. 'నేను రాధకు ప్రాణసఖిని మాధవిని...మీరు నన్ను చూడకపోయినా—మిమ్మల్ని రాధ చూపించకపోయినా మీరు నాకు తెలుసు.'

అతను, వేణుగోపాల్ ఆమె మాటలకు నవ్వుకున్నారు. నాకు చచ్చే సిగ్గయింది. ఇదే అదనుగా తీసుకొని, 'ఇలా అందర్నీ ఆట పట్టిస్తోందని త్వరలో మెళ్ళో ఒక బలమైన తాడు కట్టించేయబోతున్నారు పెద్దలు...' అన్నాను.

'ఐసీ! కంగ్రాట్యులేషన్స్ మిస్ మాధవీ!...' అన్నాడు వేణుగోపాల్.

'థేంక్యూ!...పాపం, తనలా భయపడతా ననుకుంది కాబోలు!' అని నావైపు చూసి నవ్వింది మాధవి. ఇక ఆ అల్లరిపిల్లతో ఏం వేగగలను?

'...నాకు అక్కచెల్లెళ్ళు లేరు. ఎలాంటి కానుక ఇవ్వాలో తెలియదు. అయినా, మీ మంచిమనసు అభిమానంతో ఏమిచ్చినా అందుకుంటుందని తెచ్చాను' అని అంటూ పెద్ద గులాబిపూల దండని నాచేతి కందించాడు వేణుగోపాల్.

'పూవులాంటి రాధకి వేరే పూవులెందుకు?' అని కవ్వించింది మాధవి. కనసైగచేసినా ఆగదాయె, ఖర్మ!

అతను తన స్నేహితుని తరఫున అందుకున్నాడు. 'ఎవరి నలంకరిస్తే తమకెక్కువ

అందం వస్తుందో ఆ షాలకి బాగా తెలుసు!'

అంతా కలసి నన్నే మొగ్గని చేస్తు న్నారు. మురిపే మనస్సు నుగ్గ బట్టు కున్నాను.

అప్పుడే బామ్మ లోపల్నించి వచ్చింది. అతను తన స్నేహితుని పరిచయం చేసాడు.

'అదేమిట్రా! ఇంటికి వచ్చినవాళ్ళని అలాగే నిలబెట్టి మాట్లాడుతున్నారు?' అని బామ్మ మందలించింది.

'ఇప్పటిదాకా జట్కాబండిలో కూర్చుని కూర్చుని ఉన్నారు. పాపం, కాళ్ళు గుదుల పట్టి ఉంటాయని నేనే కూర్చోనివ్వలేదు బామ్మగారూ!' మాధవి మరో చెణుకు విసిరింది.

అందరి నవ్వులతోటి ఇల్లాంత కళ కళలాడింది. ఆ తర్వాత నేను కాళ్ళకి నీళ్ళిచ్చాను. టిఫిను, కాఫీ చేసి తెచ్చాను. ఓ గంటసేపు అవీ యివీ కబుర్లయ్యాయి.

మాటల మధ్యలో బామ్మ చెవుల్ని పరీక్ష చేయటానికే తన స్నేహితుని తీసుకు వచ్చా నని అతను చెప్పాడు బామ్మ ఆనందానికి అంతులేదు.

బామ్మ లోపలికి వెళ్ళగా చూసి, 'అన్నట్లు...ఎంతో కష్టపడి ఒక ప్రత్యేక చిత్రకారుని రప్పించి మా రాధ చిత్రాన్ని వేయించాము — మీరు చూసారా వేణూ గారూ!' అని గోడనున్న చిత్రాన్ని తెచ్చి చూపించింది మాధవి.

నేను సిగ్గుతో ఎంత ముడుచుకు పోతుంటే దానికంత ఆటగా వుంది!

వేణుగోపాల్‌కి విషయాలన్నీ తెలుసు కాబోలు! చిన్నగా నవ్వుతూ 'నిజంగా బొమ్మకు ప్రాణం పోసాడు చిత్రకారుడు. అతన్ని తప్పక సత్కరించాలి...' అన్నాడు.

'సత్కరిద్దామనుకుంటుంటే అతడున్న దంతా తస్కరించుకు పోయాడు చూసారా!'

అంతా గలగల నవ్వుకున్నాము. ఆ సమ యంలో అతని చూపుల తూపులు తగిలి నా సర్వస్వం పులకించింది.

వాళ్ళక్కడున్నంత సేపు ఏదో వేళాకోళం చేస్తూనే వుంది మాధవి. అతడు తన స్నేహితుని తీసుకొని తన గదిలోకి వెళ్ళి పోయాక తన కౌగిట్లో నన్నుక్కిరిబిక్కిరి చేసింది.

'...ఎవరే నంగనాచి? ఇప్పుడు చెప్పు?'

'చిక్కు ప్రశ్న మళ్ళీ విప్పేసావుగా!'



'అలాగయితే బామ్మగారికి చెప్పెయ్యనా!'

'అబ్బ, ఉండవే తల్లీ! ఇప్పటికే గంట నుంచి ఆట పట్టించావుగా!'

'అంతా, నా రాధ కోసమే కదే!

'ఇంతకీ నీకు నచ్చాడా అతను' అన్నాను ఆమె చూపుల్ని తప్పించుకుంటూ.

'మరి నేను నచ్చదూ!'

'అబ్బ, ఇంకా వేళాకోళమేమిటే!'

'మరి, నీ ముద్దు మోము చూస్తే అందరికీ చిలిపితనం పుట్టుకు వస్తుందే!... నీ బుగ్గల్లోని గులాబి మొగ్గలు ఏరుకోవాలని ఎవరికనిపించదు?...'

'మధూ! మధూ!...' ఎందుకో నా కంఠం గాద్గదికమైంది.

ఆ ఆర్ద్రతకి తట్టుకోలేకపోయిన మాధవి నా ముఖాన్ని తన చేతుల్లోకి తీసుకొని కళ్ళల్లోకి చూస్తూ అన్నది. 'నీవుత్త పిచ్చిదానవే అనూ! అందుకనే అందరూ నిన్ను ప్రేమిస్తారు. నీ అమాయకత్వం చూసి నేనెంతో భయపడేదాన్ని. ఇప్పుడు నాకాభయం లేదు. నిన్ను పూవులా చూసుకునే వ్యక్తి దొరికాడు. అందుకు నా మనస్సు ఆనందంతో పొంగిపోతోంది...'

నాగుండె గొంతుకలోకి వచ్చింది. ఆమె కోరిక మీద మొదటి నుండి జరిగిన అనుభవాలన్నీ వివరించి చెప్పాను.

'సమయం చూసి నేను బామ్మగారికీ విషయం చెప్తానుగా! నీవే దమయంతి వైనప్పుడు నేను హంసను కావటం నా

రాగధార

అదృష్టం కాదూ!' అన్నది మాధవి. నా మనస్సు పరవశంతో ఉర్రూతలూగింది.

*　　*　　*

ఆ రాత్రి నాన్నగారు వచ్చాక తన స్నేహితుని పరిచయం చేసాడు అతను. నాన్నగారి ఆనందానికి అంతు లేదు.

ఆ రాత్రి మా యింట్లోనే వాళ్ళ భోజనం.

నేను పాల గ్లాసు తీసుకొని అతని గదిని సమీపించేసరికి వివిధ భంగిమల్లో తాను గీసిన నా చిత్రాలన్నీ తన స్నేహితునికి చూపిస్తున్నాడతను.

'రండి రాధాదేవీ!' అని ఆప్యాయంగా పిలిచాడు వేణుగోపాల్.

లోపలికి అడుగు పెడుతూనే, 'నేను మీకంటె చిన్నదాన్ని. నన్ను మన్నించి పిలవ నక్కర్లేదు.' అన్నాను నవ్వుతూ.

ఇద్దరూ మందహాసాలతో మంతనాలాడుకున్నారు.

'మీ...నీ మధుర కంఠాన్ని గురించి మాధవ్ చెప్తే రాగానే అడిగి పాట పాడించి వినాలనుకుంటూ వచ్చాను. కోరకుండానే గుమ్మంలో అడుగు పెట్టేసరికి మధుర గానం వినిపించింది.'

నేను లజ్జాభారంతో నా శిరస్సు వంచాను.

'తాను వలుకాడదు. మనచేత మాట్లాడిస్తుంది. రాధ చాలా ప్రత్యేక లక్షణాలు వేణూ!' అతని ఆరోపణలో చిలిపితనం చిందులాడుతోంది.

నాకు నవ్వు వచ్చింది.

'ఉండు మాధవ్! సుకుమారి కందిపోతోందని కూడా జాలి లేదే నీకు?'

ఒక్క క్షణం కూడ అక్కడ నిలబడలేక చిరుగాలికి దూదిపింజలా పారిపోయాను. ఆ స్నేహితుల మధుర హాసాలు వెనుక కితకితలు పెడుతూనే వున్నాయి.

ఆ రాత్రి మధురాలోచనలతో మత్తెక్కిన మనస్సు నిద్రకు తావిచ్చిందికాదు.

మరునాడు ఉదయం బామ్మ చెవుల్ని పరీక్షించాడు వేణుగోపాల్. ఒక అర్ధగంట పరీక్ష జరిగింది. అంతా ఆత్రుతగా అతని వైపు చూస్తూ అతను చెప్పబోయే మాట కోసం ఎదురుచూస్తూ నిలబడి పోయాము.

'...ఇదివరలో అయితే కొన్ని కేసులు ఫెయిలయ్యేవి. కాని, ఇప్పుడు ఎటువంటి దానినయినా ఆపరేషన్‌వల్ల బాగు చేయవచ్చు. బామ్మగారికేం ఫర్వాలేదు. ఒకటి రెండు నెలల్లో నేను వీలు చూసుకొని ఉత్తరం వ్రాస్తాను. మద్రాసు పంపండి. వారం రోజు లక్కడుంటే చాలు. అంతా బాగయిపోతుంది.'

'అయితే ఆపరేషన్ తప్పదా బాబూ!' బామ్మకి ఆపరేషన్ అంటె పెద్ద ఖర్చని—కష్టమని భయం.


'అసలు ఆపరేషన్ ఎలా జరిగిందో—మీకు తెలియకుండానే అంతా జరిగిపోతుంది బామ్మగారూ!' అని నాన్నగారి వైపు తిరిగి '...ఎటువంటి సందేహాలూ పెట్టుకోవద్దు మీరు. నేను ఉత్తరం వ్రాసిన వెంటనే వీలు చూచుకొని ఆవిడని తీసుకొని రండి. అంతగా మీకు ఖాళీ లేకపోతే మా మాధవ్ తీసుకువస్తాడు...' అన్నాడు వేణుగోపాల్.

'ఎంత మాట? మీరంతగా చెప్పాలా? ఆయనకి శ్రమెందుకు? నేనే తీసుకువస్తాను.'

బామ్మ మద్రాసు ప్రయాణం అలా నిర్ణయమైంది.

మాటల మధ్యలో మాధవి నుద్దేశించి '...ఇక్కడ చూడతగ్గ విశేషాలేమీ లేవా?' అని అడిగాడు వేణుగోపాల్.

'మమ్మల్ని చూసారుగా! అంతకన్న మీకేం విశేషాలు కావాలి?'



పాలన పోషణ సరిగా చెయ్యండి
పిల్లలకు బోర్న్‌విటా ఇవ్వండి !



చదువుల్లో ఆటల్లో హారింపు అయే శక్తిని పిల్లలకు తిరిగి సమకూర్చకపోతే వారి మానసిక శారీరక వికాసానికి ఆటంకం కలుగుతుంది. ప్రతి దినం వారు బోర్న్‌విటా త్రాగటం వలన పిల్లల శక్తి పెరుగుతూ ఉంటుంది. పుష్టికరమైన కోకో, పాలు, మాల్ట్ మరియు పంచదారలతో తయారైన బోర్న్‌విటా రుచికరమైనది.

శక్తి, ఉత్సాహం మరియు రుచికోసం క్యాడ్‌బరిస్ బోర్న్‌విటా!

రాగధార

'అబ్బే! దాన్ని విశేషం అనకూడదు. అదృష్టం అనాలి. పోనీ, అంతా కలిసి సరదాగా ఎటేనా పిక్నిక్ వేద్దాం' అని అతను అందుకున్నాడు.

'వెరీ గుడ్ ఐడియా!' మాధవి లతకు పూలు పూసాయి.

'అయితే, ఆ వెళ్ళే చోటుకూడ మీరే నిర్ణయించండి మాధవీ!' అన్నాడు వేణుగోపాల్.

'నాన్నగారితో చెప్పి ప్రొద్దున్నే బండి కట్టిస్తాను. మా ఉత్తర పొలంలోని మామిడి తోటకి వెడదాం. అక్కడ మిట్టమీద తాతలనాటి సుబ్రహ్మణ్యేశ్వరునిగుడి, ముందు కోనేరు...ప్రక్కనే మామిడితోట, కొబ్బరి చెట్లు...ఆ వెనుక చెరుకుతోట..'

'ఇంక చెప్పకండి. ఆనందంతో గుండెలు బద్దలయిపోతున్నాయి. ఆ సుందర దృశ్యాలన్నీ కళ్ళతో చూసి తీరాలి.'

* * *

మర్నాడు ప్రొద్దున్నే నలుగురం రాఘవరావుగారి ఉత్తర పొలంవైపు బండిమీద బయలుదేరాము. అమ్మ పోయాక నేనెప్పుడూ వాళ్ళ పొలంవైపు వెళ్ళలేదు కాని...అంతకి ముందు ఎప్పుడూ ఆ తోటల్లో మాధవి, నేనూ కేరింతాలాడుతూ తిరిగిన నాళ్ళవే!

ఇన్నాళ్ళకు ఇల్లు కదలి వెడుతున్నందుకు ఏదో గుండె దడగా ఉన్నా ఆత్మీయుల సరసన క్రొత్త అనుభూతుల కోసం మనస్సు ఉర్రూతలూగింది.

మాధవి తల్లి పెద్ద కేరియర్ నిండా ఏవేవో చేసిపెట్టింది. ఇటు బొమ్మ రెండు సజ్జలనిండా నింపింది.

వేణుగోపాల్ సలహా వెంటనే పాటిస్తూ 'వాణి'నికూడ బండిలోకి చేర్చింది మాధవి. చిత్రకారుడు తన సామగ్రి బండిలోనికి చేర్చుకున్నాడు.

ఎద్దుల మెడల్లోని మువ్వల చప్పుడు. పక్షుల కిలకిల ధ్వనులు. అక్కడక్కడ చేలల్లో మంచెం మీద నుంచి వినవచ్చే జానపద గీతాలు. సమ్మిళితమైన మధురానాలతో మనస్సులు పులకిస్తున్నాయి.

ప్రియమైన స్నేహితుల నడుమ ... వయస్సు పలికించే వలపుపలుకులు. ప్రకృతి ప్రసాదించిన చిలిపితనము. ఒకరినొకరు ఆకర్షించాలని నేరి కోరికలు. వీటన్నిటిలో సుడులు తిరిగి మధురోహలలో తేలిపోతున్నాయి హృదయాలు.

కన్నుల విందైన ప్రకృతి దృశ్యాలకు అపరిచితులైన ఆ స్నేహితులిద్దరూ నిజమైన ఆనందాన్ని అనుభవిస్తున్నారు. మా వూరు వచ్చాక కొంత అలవాటు పడిన అతను వివరించి చెప్తుంటే వేణుగోపాల్ ముగ్ధుడై కళ్ళింత చేసుకొని పరిసరాలు పరికిస్తున్నాడు.

మధ్య మధ్య చెణుకులు విసురుతూ మాధవి నవ్విస్తూనే వుంది. ఎటొచ్చీ మూగదానిలా చిరునవ్వులతోనే సరిపెడుతూ గడిపినదాన్ను నేను!

అసలే అల్లరిపిల్ల. ఇక కవ్విస్తే దాని చిలిపితనానికి హద్దుంటుందా? వెంకన్నని క్రిందికి దిగి ముందు నడవమని చెప్పి తానే తొట్లోకి దిగి కూర్చుంది మాధవి.

'మీకు అన్నీ చేతవును.' అన్నాడు వేణుగోపాల్ ఆశ్చర్యంగా.

'ముదితల్ నేర్వగరాని విద్యకలదే ముద్దార నేర్పింపగన్!—అని మహాకవయిత్రి ఊరికనే అన్నదామరి! అన్నాడు అతను.

నవ్వుతూనే మాధవి అన్నది 'ఇలా ఒంటిమీద చేయివేసేసరికి ఒడలు పులకరించి గంగడోళ్ళు ఎలా కదుపుతున్నాయో చూడండి!'

మాధవి కళ్ళల్లోకి చూసి వేణుగోపాల్ అందంగా నవ్వాడు. 'అయితే ఆ ఆనందాన్ని నేనూ అనుభవించవచ్చునా?'

'ఆహా! నిరభ్యంతరంగా! దగ్గరగా రండి...'

నిస్సంకోచంగా ఆమె పిలవటం—అతను ఆమె దగ్గరగా వెళ్ళి కూర్చొని ఎద్దుల శరీరాల మీద చేతులువేసి నాటినదలిస్తూ బండి తోలటం ఇదంతా చూసేసరికి నా మనస్సులో ఏదో గగుర్పాటు కలిగింది.

అతని చూపులనుండి తప్పించుకునే తరుణంలో నా నెచ్చెలి గురించి ఆలోచనలలో పడిపోయాను. మమ్మల్ని మూగవాళ్ళను చేసి వాళ్ళేవో కబుర్లలో పడిపోయారు.

ఉన్నట్టుండి మాధవి అన్నది. 'మీరో పాట పాడకూడదూ!'

ఆశ్చర్యపోతున్నట్లు ముఖం పెట్టి 'నేనా? ఇది కలా నిజమా!' అన్నాడు వేణు

గోపాల్.

'ఏం?'

'నాకు పాట వచ్చని ఎవరు చెప్పారు మీకు?'

'ఎవరు చెప్తేనేం? ... నేనామాత్రం గ్రహించగలను. ఓపాట పాడండి.'

నావైపు తిరిగి నవ్వుతూ, 'గాయని గాయకుల్నిద్దర్నీ అలా వదిలేసి నన్ను పాడమంటారేమిటి మధ్య!' అన్నాడు వేణు గోపాల్.

'అయితే, మాధవ్ గారికి పాడటం వచ్చా?' మాధవి కంఠంలో నా ఆశ్చర్యం పల్కింది.

'అతన్ని పొగడ్డం నాకిష్టంలేదు కాని ...అతనికి భావగీతాలు పాడటం బాగా వచ్చు...స్వయంగా భావకవి కూడా!'

'అలాగయితే తోటలోకి వెళ్ళాక ఆయన చేత పాడిస్తాము; ముందు మీ పాట కానివ్వండి.'

'నాకేం... తర్వాత విచారిస్తారు మీరు. ఇంకెప్పుడూ పాటల జోలికి పోలేరు!'

'మరేం ఫర్వాలేదు. బ్రతిమాలించుకోవటం ఓ పెద్ద ఫేషన్ అయిపోయింది రోజుల్లో!'

'విసుక్కోరాలెందుకు లెండి...సరే, పాడనా మరి...' అని గొంతు సవరించుకున్నాడు. రెండు నిముషాలటూ ఇటూ పరిహాస యుతంగా అభినయం చేసి ఓపాట అందుకున్నాడు వేణుగోపాల్.

పల్లెటూరి ముఖమెరుగని ఆ డాక్టరు ఒక జానపద గేయం పాడగలడని నేననుకోలేదు. నిజంగా పాట బాగుంది. మాధవి, నేను ఆశ్చర్యంగా వింటూ కూర్చున్నాము.

'మీ పాట నిజంగా బాగుంది డాక్టర్! ఏమీ రాదన్నున్నారే మరి!' అన్నది మాధవి.

'మైగాడ్! మీకు నాపాట నచ్చిందా!... అయితే, ఈవేళ వర్షం కురవటం ఖాయం'

'ఎందుకని?'

'ఒక అందమైన అమ్మాయి నాపాట మెచ్చుకుంటే నా మీద పూలవర్షం కురియదూ మరి!' అతని మాటలకి మాధవి బుగ్గల్లో వెలిగిన కెంపులు అంత ఆనందంలోను నన్ను భయపెట్టాయి.

'మరి మీరూ పాడండి.'

'నాకు పాటవస్తే ఇంకొకరిని పాడమనట మెందుకు?'

'ఇది అన్యాయం.'

'ఏది?'

'మీరు పాడకుండా తప్పించుకోవటం...'

'మీరు చక్కగా పాడారు. ఆ ఆనందం అలా ఉండనియ్యండి. కాసేపట్లో అనూ పాడబోతోంది... మాధవ్ భావగీతాలు వినబోతున్నాం...ఇంతమంది గాయకుల స్నేహ మాధుర్యంతో నిండిన నా మనస్సు మధుర గీతం పాడుతోంది డాక్టర్! ఇంక వేరే నేనేం పాడాలి?'

'అందుకనే తెలివైన ఆడవాళ్ళతో

మాట్లాడటం కష్టమని ఒక రచయిత చెప్పాడో అనేశాడు'... అంతా నవ్వుకున్నాము.

మరో పదినిమిషాల్లో మామిడితోటను చేరుకుంది మా బండి. వెంకన్న మా సామానంతా తీసుకొని ముందు దారి తీశాడు. బండిదిగి మిట్టవైపు బయలుదేరాము.

ఏవో కబుర్లు చెపూ్త మాధవి ముందు నడుస్తోంది. వేణుగోపాల్ ఊకొడుతూ ఆమెను ప్రశ్నలు వేస్తున్నాడు. అతని కుతూహలం వింతగా ఉంది నాకు.

కాళ్ళకి జోళ్ళులేని నేను దారి చూసుకుంటూ నడుస్తున్నాను. నా చూపులతో సంభాషిస్తూ అతను ప్రక్కనే నడుస్తున్నాడు. మనస్సులోని మధురోహాలు చిరునవ్వులు దొర్లిస్తున్నాయి.

'నీ పాదాలు కందిపోతాయేమో రాధా! నేనెత్తుకు వెళ్ళేదా?'

రాగధార

'నేనేమంత సుకుమారిని కాను. పల్లెటూరి పిల్లను. నా కివన్నీ అలవాటే!'

'కాదు. వనకన్య వచ్చిందేమోనని ప్రకృతి పులకిస్తోంది.'

'అబ్బ...' అతని పులకిత వచనాలకు మైమరచిన నేను దారి చూసుకోలేదు. మంచిదారిలోకూడ ముళ్ళు తప్పవు కాబోలు!'

తూలి పడబోతున్న నన్ను గబుక్కున పట్టుకున్నాడు అతను. గబుక్కున క్రిందకు వొంగి నా కాల్లో దిగిన తుమ్మముల్లు మాడ బెరికి దూరంగా విసిరేశాడు. రక్తరంజితమైన నా అరికాలు చూసేసరికి అతని ముఖం కళ తప్పింది.

'నొప్పిగా వుందా రాధా!'

నొప్పిగా ఉండదూ! 'అబ్బే. ముల్లు తీసేసారుగా...నొప్పిలేదు.'

'జోడులేకుండా వచ్చావు కదా!... పోనీ నాది తొడుక్కో...' అతని కళ్ళు జాలిగా చూసాయి.

నా ఒళ్ళు గగుర్పొడిచింది. మనస్సు ఆర్ద్రత చెందింది. 'ఇన్నాళ్ళు వాటి అవసరం లేకపోయింది. అయినా, నాకేం ఫర్వాలేదు. మీ కసలే అలవాటులేదు. మీరు జోడులేకుండా నడువలేరు...'

మే మాగిపోవటం చూసి వెనక్కివచ్చిన మాధవి, 'ఏమిటి రాధా! ఏమయింది?' అంది ఆత్రుతగా. అతను చెప్పాడు.

'రాధ పాదాలకి తుమ్మముళ్ళంటే మహా రుచి!' అంది మాధవి నవ్వేస్తూ.

మరో పదినిమిషాల్లో మిట్టపైకి చేరుకున్నాము. అక్కడ సగం శిథిలావస్థలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వరుని గుడి మంటపం క్రింద శుభ్రంగా తుడిచి బండిలోని టార్పలిన్ తీసుకువచ్చి వేసాడు వెంకన్న.

పావుగంటలో టిఫిను కేర్పాట్లు చేసింది మాధవి. ఏవో కబుర్లు చెప్పుకుంటూ ఉపాహారం కానిచ్చాము.

'ఇక తర్వాతి ప్రోగ్రాము ఏమిటి మిస్ మాధవీ!' వేణుగోపాల్ అడిగాడు.

'చిత్రకారుల చిత్రం!'

అతను నవ్వి, 'నేనోగంటకాని నా పని ప్రారంభించను' అన్నాడు.

'అయితే, మీ భావగీత మొకటి వినిపించండి...'

'మీరు వేణు మాటలు నమ్మేశారా?'

'ఈ మాటలు నమ్మమని ఎక్కడుంది?' మాధవి సవాలు చేసిరది.

'మీతో ఏదైనా పెద్ద చిక్కే!'

'అనే అంటారు మీలాంటివాళ్ళు. నేను రాధంత మంచిపిల్లను కాదుకాని ... అట్టే బతిమాలించుకోక వెంటనే పాట మొదలుపెట్టండి ... మరీ అంత మధురంగా పాడేయకండీ! మా రాధ మైమరచి సొలిపోతే శైత్యోపచారాలు చేయటానికి కోనేటిలోని తామరాకులు చాలవు. నాకు మరి చేటియ లెవ్వరూ తోడులేరు...' నేనో గిల్లు గిల్లేసరికి కెవ్వుమని కేకపెట్టింది మాధవి. ఆ స్నేహితులొకమూల నవ్వులతో పొట్టలు పట్టుకుంటున్నారు.

(ఇంకా ఉంది)

ఆకాంక్ష

నీటి సహోదరుల్ తిరుగు సాంద్రత మోహమయ జీవితాధ్వ—వే
వాటితినేని కాంత కిరణమ్మొక సోదరు ఆత్మ దర్శనో—
ద్ఘాటిత భారతీ విధి విధాయక చిన్మయు చేయజాలితే
మోటుమి గుండెలో కుసుములు ఒక్కని చెక్కిలి చక్కజేయుదే
నాటికి—నాడు సార్థకము నాదగు జీవన మంచు నెంచెదన్.


కలుషితమైన జీవనము
కాంతి పథమున నిల్పి, ఆత్మసం
చలనము రేపి సత్యపథ
గామ పరాయణు చేసితేని జీ—
వుల యెడ ప్రేమ భూతదయ
పూర్ణమునః పరితృప్తి బోధయున్
కలుగగ దైవ మోక్షములు
కల్గను సన్నిధి కర్మమూలమం
చరయగ చేయజాలినను
జన్మము సార్థమంచు నెంచెదన్.

నాదు హృదన్తరాళమున నాశదముల్ భయసంశయమ్ములన్
పొదవిలీ, విశాల తర భూతల సుస్థితి హేతు భూత, ధ—
ర్మాదరణంబు, ఆచరణ మభ్యుదయోత్సహనాది బీజముల్
ప్రోది మొనర్చి సత్ఫలిల విభూతుల చక్కగా పెంపజాలినన్
నాదగు జీవనం బెపుడు నాకిడు సార్థక మంచు నెంచెదన్,

ఏ వట వృక్షమూలమున యాభువి నీరస తాపబాధ, తే
జీవికి లేక శాంతిమయ జీవనరక్ష లభించు చుండు, నే
నావట వృక్షమొక్కటిని నాటిన నాజననంబు ధన్యమౌ.
ఆవల తత్త్వలను భవమందగ చూడగలేనుగాక, నా
భావన శాశ్వతంబయి, ఎవార లెరుంగరు ఊరు పేరులన్.

శ్రీమతి ఎ. లీలావతి.

JL-6846



జమ్మివారి లివర్ క్యూర్

—పరిశోధించి, వాడి ఋజువు చేయబడింది.

మన దేశంలో పిల్లలకు ప్రాణహానికరమైన జబ్బులలో లివరు జబ్బు ముఖ్యమైనది.

కామెరలు, లివరు పెరగటం మొదలైన లివరు జబ్బులన్నిటికీ జమ్మివారి 'లివర్ క్యూర్' మేలైన ఔషధమని ఋజువు చేయబడింది.


తుత్తునాగము, ఇనుము, బోరాన్, కాల్సియం మొదలైన లోహాల ధాతువులు చేర్చబడిన జమ్మిన 'లివర్ క్యూర్' శాస్త్రప్రకారం తయారైన ఆయుర్వేద ఔషధము.
ఇది జ్వరనివారిణి. జారీ మూత్రవిసర్జనకు సహకరిస్తుంది.
పిల్లల లివరు జబ్బులకు జమ్మివారి 'లివర్ క్యూర్' బాగా జబ్బులను కుదిర్చి లివరుకు బలాన్ని కలిగిస్తుంది.

పిల్లల లివరు సంబంధమైన రోగాలకు జమ్మివారి 'లివర్ క్యూర్' అమోఘమైనదని భారతదేశంలో మంచి అనుభవజ్ఞులైన వైద్యులందరూ అంగీకరించారు.

జమ్మివారి 'లివర్ క్యూర్' పిల్లల లివరు రోగాలకు వాటివాటి ప్రత్యేక లక్షణాలు, పరిణామాలు, పరిస్థితులనుబట్టి మూడు రకాలుగా లభిస్తుంది.

జమ్మివారి 'లివర్ క్యూర్'
70 సంవత్సరాలుగా నమ్మకమైన ఔషధము

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్, మద్రాసు-4
తయారుచేయువారు: జమ్మి ఫార్మసూటికల్స్, మద్రాసు-26.



పి.యస్.పి.శాస్త్రి

అనగనగా యేడుగురు స్నేహితులం. పిక్నిక్‌కి వెళ్ళాం. ఒకచోట కూర్చున్నాం. త్రాగాం ... తిన్నాం ... పేకాట ఆడాం. కొంట్లు చదివించుకున్నాం. కానీ అందులో ఒక స్నేహితుడివేమీ చేయలేదు. వాడి పేరు మేఘం. గీతా మృతం వాణ్ణి 'మబ్బా' అని పిలుస్తాడు. మేం కూడా అంతే !

'మబ్బా ... మబ్బా ! నువ్వెందుకు త్రాగవ్?'

'నాకు అస్సయ్యం...ఎక్కదు!'

'పోనీ సిగరెట్టో...!'

'ఛీ ఛీ...డర్టీ స్మెల్లు!'

'ఐతే...జూదం?!'

'అయ్యో! రాదే...!'

'మరి చాక్లెట్లూ, బిస్కట్లూ తింటావా అమ్మా!'

'ఓయస్...ఎందుకు తిన్ను? శుభ్రంగా తింటా!'

'చచ్చావ్ !' చలంగాడు కసిరాడు. 'ఒరేయ్ మబ్బా! నువ్వు త్రాగవ్... సరే! సిగరెట్లు కాల్చవ్ ... సరే! గాంబ్లింగ్ రాదు... అదీసరే! యిహ వాగకు... ఆట్టే వాగితే పీక పిసుగుతా!'

'నో ర్మయ్ రా!' నేను కల్పించుకున్నాను. 'మనం చెడాం గదా అని వాడూ చెడాలా !'

'బయల్దేరాడండీ పెద్ద ! ఏంరోయ్ శాసూ! నీకిమధ్య కాఫీ పోయిస్తున్నాడేంటి మబ్బుగాడు? వకాల్తా పుచ్చుకున్నావ్!!' చారి యికిలించాడు.

'అపండ్రా మీ గొడవ ! ముక్కలు కలపరా నువ్వు' జూద పితామహ రాయుడు ఉవాచ.

నేను పేక కలిపాను. గీతిగాడు కోశాడు. ఇందాకట్నించీ మాటాపలుకూ లేకుండా

ముంగలా కూర్చున్న రంగనాథం ఉలుకిప్పాడు. రాయుడు హరహరా అంటూ ఒరిగిపోయాడు. నేను కౌంటిచ్చాను. నా వెనకనే కూర్చున్న మబ్బుగాడు నిట్టూర్చాడు.

ఆకాశంలో మేఘాలు అలుముకున్నాయి. ఆట ఆపి మళ్ళీ మందు కొట్టేస్తోంది మిత్రబృందం. ఈ పిక్నిక్ యేర్పాట్లన్నీ చేసిన గీతిగాడు నిషాలో వాగేస్తున్నాడు రేపు కాలేజీ యెలక్షన్లలో యెవరెవర్ని యెలా పట్టాల్సిందీ!

ఫెళ్ళున్న చీకట్లు కమ్మాయి. ఇంటికి బయల్దేరాం. 'చారి' రానంటే రానన్నాడు మైకంలో పడి కొట్టుకుంటూ. గీతిగాడూ, చలం వాణ్ణి తన్ని, కొట్టి, నాడి చొక్కా చించి లాక్కొచ్చి కార్లో పడేశారు. కారు కంగరుగా పరుగులు పెట్టింది. అప్పటికి టైము అరుముప్పావు కావస్తోంది. 'బ్రహ్మచారి నిలయం' చేరుకునేసరికి యెనిమిదింబావయింది.

ఆ తర్వాత నేనూ, మబ్బూ, గీతామృతం, చలం నలుగురం కలిసి చారిని మోసుకుని మేడమీదికి తీసుకువెళ్తాంటే రంగనాథం బ్యాటరీ లైటేసి మెట్లమీద దారి చూపించాడు. రాయుడు ఆంజనేయ దండకం చదివాడు. లోపలికెళ్ళి చారిని పడుకోబెట్టిన్తర్వాత అందరం డ్రెస్సు మార్చుకుంటూంటే చారి లేచి కూర్చుని 'నా పాంటేది మొర్రో!' అని అరిచాడు. 'సి దుంపతెగ! మైకంలో వున్నట్టు నటించి మమ్మల్ని చంపుతావటా!' అని అంతా విరుచుకుపడ్డారు. చారి బాత్రూంలోకి పరుగెట్టాడు.

* * *

'చూడండి మిస్; నా పేరు గీతామృతం. ఫ్రెండ్స్ 'గీతిగా' అంటారు. చాలా నీతిగలవాణ్ణి. అఫ్కోర్స్... రాజేష్ ఖన్నాలా నటించనూలేను, కిషోర్కుమార్లా పాడనూ లేను ...కానీండి యేదో కళాభిరుచి గలవాణ్ణి! డ్రమాటిక్ ప్రెసిడెంట్గా పోటీ చేస్తున్నాను. మీ వోటు, ప్లైస్ మీ చెలికత్తెల వోట్లు...అన్నీ కలిపి ఒక్కుమ్మడిగా ... అరె!... వెళ్తారేం! ఆగండాగండి...ప్లీజ్...పార్వతీదేవీ...' చలం భుజాలమీద యెక్కి కూర్చున్న చారి కిచకిచ లాడాడు. 'ఏం జరిగిందా?!' కుతూహలంగా ప్రశ్నించాడు చలం. అప్పుడే నేనూ, మబ్బూ అటుగా వెళ్ళాం. 'ఏమిట్రా! ఇక్కడ గుమిగూడారు?' అనడిగాడు మబ్బు. చారి క్రిందికి దూకాడు హనుమంతుడిలాగా చలం భుజాలమీంచి!

'మరేరా! మన గీతిగాడు ఓటు అడగటం కోసమని 'పార్వతీ దేవి' లేదూ.... ఆవిణ్ణి కలిశాడ్రా. ఆవిడేమో విదిలించుకుంటూ వెళ్ళిపోయింది. అంతే ... అంతకంటే యేంలేదు.'

'అందుకని...సిగ్గులేకుండా యీ కిటికీ వెనకాల వాడి భుజం యెక్కి కూర్చుని చూస్తున్నావా! బుద్ధిలేకా ... పదండవతల్కి.' కసిరాడు మబ్బు. అంతా కిక్కురుమనకుండా సర్దుకున్నారు.

* * *

బియ్యేస్సీ ఫైనలియర్లో 'గీతామృతం' అనే ఒక నాజూకైన కుర్రాడు, నిజం చెప్పాలంటే కాలేజిలో హీరో. వాడేదంటే మిత్రబృందం అదే అంటుంది. వాడో చిన్న సైజు యువరాజు. అందరు కుర్రాళ్ళలాగా హాస్టల్లో వుండడు. వేరే యిండిపెండెంట్ హవుస్ తీసుకుంటాడు. అందర్లా ఒంటరిగా వుండలేడు ఇంకో అరడజను మిత్రుల్ని తోడుగా వుంచుకుంటాడు; అందరిలాగా సైకిలుమీదరాడు. కార్లో మిత్రబృందంతో కలిసి వస్తాడు.

ఐతే...గీతామృతంలాంటి పై క్వాలిఫికేషన్సు వున్నవాళ్ళు యింకెవరూ లేరా? అంటే ... వుండొచ్చు! కానీ గీతామృతంలో ఒక స్పెషాలిటీ వుంది వాడు స్నేహంకోసం పుట్టాడు. స్నేహం కోసమే బ్రతుకుతున్నాడు. స్నేహం కోసమే ఛస్తాడు కూడా...

పైగా

వాడికి ఆడవాళ్ళంటే అసహ్యం...పరమ హేట్రెడ్ (ట!) ... అందుకనే మా మిత్రబృందానికి 'ఫార్ గ్రవ్ ది లేడీస్ క్రౌడ్' అని పేరుపెట్టి నాయకత్వం వహించాడు ... మాటకొస్తే మా మిత్రబృందంలోని ప్రతిఒక్కరూ గీతిగాడితో స్నేహంచేయటం తను అదృష్టంగానే భావిస్తారు. అలా అని వాడు పోజివ్వడు. వాడూ మాలాంటి మిత్రులు దొరకటం తన అదృష్టం అంటాడు. మా మిత్ర బృందంలో యూనివర్శిటీ ఫస్టు వచ్చే మబ్బుగాడూ వున్నాడు. కాలేజీని పోషించటమే కంకణంగా పెట్టుకున్న చారి వున్నాడు. మిగిలిన వాళ్ళమంతా కూడా కొద్దోగొప్పో చదివే వాళ్ళమే అయినా మా రిజల్ట్సుకి సంబంధించిన ఘనత అంతా 'మబ్బుగాడిదే' అని యేకగ్రీవంగా ఒప్పుకోక తప్పదు.

ఏతావాతా తేల్చిందేమిటయ్యా అంటే... మా మిత్ర బృందంలోని యే ఒక్కరూ అమ్మాయిల వంక చూడరు సరిగదా ... తలవన్నైనా తలవరు. అసలిది అసోషియేషన్ ఫ్రేమ్ చేసిన రూల్స్లోనే వుంది. రూల్స్ ఫ్రేమ్ చేసింది మళ్ళీ గీతిగాడే! ఎందుకంటే యీ అమ్మాయిల మూలంగానే స్నేహం చెడిపోతుందట. 'సరే ... ఇదీ మన మంచికే' అని అంతా ఒప్పుకున్నందువల్ల జరిగిన మంచి యేమిటంటే... కాలేజీలోని ప్యూన్ దగ్గర్నించీ ప్రిన్సిపాల్ దాకా అందరూ మా బృందం యొక్క యీ ఆదర్శానికి జోహారు పలకటం. చెడేమిటయ్యా అంటే మా బృందంలోని మెంబర్ల సంఖ్య 'యేడు'తోనే నిలిచిపోవటం. ఇది విన్నప్పుడు మాత్రం 'ఇంత పెద్ద కాలేజీలో మేము తప్ప మిగిలిన వాళ్ళెవరూ స్త్రీకి... ఐమీన్... యువతులకి దూరంగా వుందామనుకోవటల్లేదా!'' అని ఆశ్చర్యపోయినమాట నిజం! తోక తప్ప మిగిలిన విషయాల్లో కోతులంత కోతి వెధవలు చారీ, చలం. వాళ్ళు కూడా అమ్మాయిల్ని యేడిపించటం.. పేర్లు పెట్టటం మానేశారు. కనీసం చూడరు. కనిపిస్తే కళ్ళు మూసుకుంటారు.. అని వాళ్ళంటారు. నా కనుమానమే ఐనా ... 'అనుమానపడటం' మళ్ళీ మా రూల్స్కి విరుద్ధం. అందుకని మానేశాను.

మరి యిన్ని ఆదర్శాలపుట్ట... నీతికోవిదుడూ... స్నేహపాత్రుడూ పార్వతీదేవితో యెందుకు మాట్లాడాడంటే... అసలు కథ మొదలయిందిక్కడే!!!

ఫైనలియర్లో కొచ్చేసరికి అందరం అన్ని సబ్జెక్టులూ పూర్తిచేశాం. గీతిగాడు మాత్రం వాడి దర్జాకి తగదన్నట్టు రెండు మిగుల్చుకున్నాడు. మిగిలినవైనా 'మబ్బుగాడు' తిట్టగా తిట్టగా చదివి నెట్టించాడు. అన్నిటికంటే ఆశ్చర్యకరమైన విషయం... స్టాఫ్లోనే అల్లకల్లోలం తెచ్చిన విషయం చారిగాడు మొత్తం పరీక్షల్లో నెగ్గటం! అదెలాగయ్యా అంటే... నేన్చెప్పను,

చెప్పేసరంటే స్పాక్‌కి తెలిసిపోతుంది..! వాడు మళ్ళీ ఫైనల్లో ప్యాస్‌కాడిహ!

ఇలా రెండు మిగుల్చుతున్న గీతిగాడూ, ఒక్కటైనా మిగల్చని చారిగాడూ మళ్ళీ అలవాటు ప్రకారం పుస్తకాలవేపు చూడనైనా చూడటల్లేదు. 'ఇదేంరా?' అని ముందలిస్తే 'చూద్దాం' అన్నాడు గీతామృతం. "తప్పు! చదువుల తల్లికి కోపం వస్తుంద్రా షష్టటరంలోనే చారి చదువు మొదలెట్టాడని"! అన్నాడు చారి.

ఇంతలో ఎలక్షన్లు వచ్చాయి. "ఇదే ఆఖరు సంవత్సరం. అది కూడా పేస్తు చేస్తామని వుంది" అన్నాడు గీతం వో రోజు రాత్రి. అందరం చర్చించాం. "నువ్వు చేసేది మాత్రం యేమేడ్చిందిలే... సరే కానీయ్!" అన్నాడు మబ్బు. నేనూ "మన లోనూ ఒకడు స్టూడెంట్స్ కమిటీలో వుండటం మంచిదే!" అన్నాను. సరే! ఎవ రేపని చేయాలి అనే విషయం మీద చర్చించాం. నన్ను అడ్వైజర్‌గా నియమించారు. "నాయుడూ, రంగనాథం ప్రోపగాండా పగ్గాలు చూసుకుంటారు. చలం, చారి అపోజిషన్ విషయాలు కనిపెట్టూ ఉంటారు. మబ్బు సి. ఐ. పి. ఇదీ మన ప్లాను' అన్నాడు గీతం.

"మరి... అమ్మాయిల వోట్లు......" అడిగాడు చారి.

"హంతోస్మి!" చెవులు సగం మూసుకున్నాడు చలం.

"అది గీతిగాడే చూసుకుంటాడులే" అన్నాడు అడ్వైజర్.

"సరే! యిహ పదండి!" కదిలాడు సి. ఐ. పి.

* * *

కాలేజీ బ్యూటీ అని ఖ్యాతికెక్కి, మా మిత్ర బృందాన్ని గురించీ, దాని ఆదర్శాలను గురించి విన్న పార్వతీదేవి "ఫార్ ఫ్రమ్ ది 'డర్టీ' బాయ్స్ క్రౌడ్" అనే ఒక సమాజం స్థాపించి కాలేజీలో వున్న అమ్మాయిల నందర్నీ అందులో చేర్చుకుంది. పైపెచ్చు మా మిత్ర బృందంలో ఒక 'మబ్బుగాడు' తప్ప యింకెవరు కన్పించినా 'మొహం విటిలించుకోవటం' వాళ్ళ బృందం ఫ్రేమ్ చేసిన రూల్స్‌లో ముఖ్యమైనదని కూడా ప్రతీతి. ఇలాంటి వార్తలన్నీ అప్పుడప్పుడు

దహాతి మెఘం

చారి, చలం నా చెవిని వేస్తుంటారు. వాళ్ళకిన్నీ ఏలా తెలుస్తున్నాయనే అనుమానం నాకూ కలిగినా అంతటితో ఆపేశాను.

ఇదివరకోసారి ఒకానొక శుభముహూర్తాన యెవరికీ తెలీకుండా నేనూ, గీతిగాడూ పార్వతీదేవిని కలిసి ఆ 'డర్టీ'ని తొలగించి "ఫార్ ఫ్రమ్ ది బాయ్స్ క్రౌడ్" అని పెట్టుకోమని రిక్వెస్టు చేసి, అది తప్పని నచ్చ చెప్పటానికి ప్రయత్నించినప్పుడావిడ మా సలహాకి 'థాంక్స్'సీ, అంత వరకూ మాతో మాట్లాడటమే తమ ఆదర్శాలకి విరుద్ధమనీ, యింకోసారి యెప్పుడైనా అలా పలకరిస్తే లీగల్‌గా ప్రొసీడవాల్సి వస్తుందనీ హెచ్చరించిన్నాటి రాత్రి మేం నిద్దరోలేదు. గీతిగాడు "మరి మీరంత ఆదర్శవంతులైతే అప్పుడప్పుడూ మా 'మబ్బుగాడి'తో యెందుకు మాట్లాడేస్తుంటార"నడిగితే, పార్వతీదేవి ఆ 'డర్టీ' పదం కేవలం మాలాంటి వాళ్ళకోసమే వుంచబడిందని చెప్పినప్పుడు నేను "ఈ భూమి బద్దలవ్వదే... ఆకాశం కుంగిపోదే... ప్రపంచం తలక్రిందు లవ్వదే..." అని విసరీతంగా ఘోషించాను మనసులో. ఆ రాత్రి మబ్బుగాడొచ్చి 'యేమిట్రా అలా వున్నారం'టే "ఆ! అదే... పరీక్షల్ని గురించి దిగుల"న్చెప్పి వాణ్ణి నిద్దరోపి "ఏడి అదృష్టాన్ని నిద్దరోపలేం గదా!" అని మనసులో అనుకుని 'కింకర్తవ్యమ్?' అని ఘోషించి ఆ విషయాన్ని అంతటితో వదిలేశాం.


ఆ తర్వాత గీతామృతం "పారూ... పారూ" అని నిద్దర్లో కలవరించటం నేను చాలాసార్లు విని యేం యెరుగనట్టూరుకున్నాను. మళ్ళీ వో నెల తర్వాత ఒక రోజు రాత్రి గీతిగాడు గభాల్న నిద్ర లేచి కూర్చుని "రేయ్ శాసూ! నేను పార్వతిని ప్రేమిస్తున్నా(రా... పారు లేన్దే బతకలే(నా" అంటే "నోరారేయ్! మన అసోషియేషన్..." అంటూ నే నింకా చెప్ప బోయేటంతలో "సర్లేరే!" అంటూ ముసుగుతూ వాడు పడుకోవటం... యిదంతా సెకండియరెండింగ్‌తో జరిగిన సంగతి!


మళ్ళీ యిప్పుడు. . . .


గీతామృతం పార్వతీదేవిని కలిశాడని... ఆవిడ మాట్లాడకుండా విదిలించుకుని వెళ్ళిందని విన్నప్పుడు నా గుండె నిముషానికి రెండొందలసార్లు కొట్టుకోవటం మాటలా వుంచి... "అసలు వీడు గెలుస్తాడా?" అని వో అనుమానం మెలిసింది మనసులో! ఆ అనుమానం సెనుభూతమై, నా చేత కాలేజీ యెగ్గొట్టించేసి సెంటుసే రూమ్‌కి చేర్చింది. బెడ్ మీద వాలానో లేదో బయటకు రాలొచ్చిన మోత వినిపించింది. కణతలు నొప్పిగా వున్నాయి... కళ్ళు మూసుకున్నాను.


ఇంతలో గీతామృతం, 'మబ్బు' తప్ప మిగిలిన అందర్నీ వెంట పెట్టుకుని వచ్చాడు. నాకు దగ్గరగా వచ్చి లేపే ప్రయత్నం చేస్తుంటే "నన్ను విసిగించకండ్రా! అసలే ఒంట్లో బాగోలేదు," అన్నాను కసురుతూగా. "ఏమైందిరా? ఒంట్లో ఏమిటా వుందా? డాక్టర్ని పిలవనా!" కంగారు పడుతూ అన్నాడు గీతామృతం. వాడి ఆప్యాయతకి జాలేసింది. లేచి కూర్చుంటూ "అంతగా యేం లేదు గానీ... యేమయిందేమిటి?" అడిగాను.

చారి ముందు కొచ్చాడు చెప్పటానికి. "అసలేం జరిగిందంటే... " అని మొదలెట్టగానే, "మూవోయ్... రంగణ్ణి చెప్పనీ... నువ్వైతే యివాళ్ళ తెముల్చవ్!" అన్నాడు చలం. రంగనాథం యేకరువు పెట్టాడు. "పార్వతిగాని... యింకే యువతిగాని గీతిగాడికి వోటెయ్యదురా! ఎందుకని నేనే చెప్ప నవసరం లేదు. ఆ డర్టీ గర్ల్స్‌కి మాత్రం ఒక్క 'మబ్బు' గాడి మీద తప్ప యింకెవరి మీదా సదభిప్రాయం లేదు. అందుకు కారణం యీ మిత్ర బృందం ఆదర్శాలూ... అందుకు విరుద్ధంగా చారీ, చలం చాటు చాటుగా అమ్మాయిల్ని ఏడిపించటాలూ కూడా...! కారణాలు అనేకం వున్నాయి యింకా! కానీ ప్రస్తుతానికి కావల్సిందేమిటయ్యా అంటే అమ్మాయిల వోట్లు లేనిదే గీతిగాడు గెలవటం అబ్సర్డ్! పోనీ పోటీ మానేద్దామా అంటే యిప్పటికే అందరికీ తెలిసిపోయింది. పాంప్లెట్స్ కూడా తయారయ్యాయి. ఇహిప్పుడు ప్రిస్టేజ్ ప్రాబ్లెమ్. మిగిలినోరిగా వాళ్ళ వోట్లు పొందటానికి ఒకటే మార్గం. అది... నువ్వూ, మబ్బూ కలిసి పార్వతీదేవిని కలుసుకుని రిక్వెస్టు చేయటం."









నేను వెంటనే 'సరే' నన్నాను మళ్ళీ ఒకసారి పార్వతిని పలకరించవచ్చుననే అభిలాషతో. "కానీ, పార్వతి మా మాట వింటుందన్న నమ్మక మేమిటి?"

"వింటుంది. పారు నన్ను అన్యాయం చేయదు!" గీతిగాడు దేవదాసులాగా అన్నాడు.

మిత్రబృందం ఆశ్చర్య సాగరంలో మునిగి తేలింది డైలాగుతో. "పారు... పారా... ఏమన్నావ్... పా...రా!" రంగనాధం కీచు కీచుగా అరుసు నాడు.

"ష్! నోర్మూయ్!" అని వాణ్ణి పూరుకో బెట్టాన్నేను. చలం, చారి, రాయుడూ జేబు ల్లోంచి రుమాళ్ళు తీసుకుని నెత్తిమీద వేసుకున్నారు. రంగనాధం కొయ్యబారి పోయాడు. నేను కదిలాను.

* * *

"వీడు పేరు మేఘం. మేమంతా 'మబ్బు' అంటాం!" ఎలా మొదలెట్టాలో తెలిని నేను కథ మబ్బుగాడి మీదగా మొదలెట్టాను.

"అవును. అదో 'జబ్బు' మీకు" కటువుగా అంది పార్వతి.

అప్పటికే సగం జలు బొదిలింది నాకు. మళ్ళీ భూకంపాలూ... ప్రళయాలూ... కళ్ళు తిరగటాలూ మొదలెట్టాయి. ఐనా తమాయించుకుని "ఇదేమిటి చెప్మా?! ఈవిడ ధోరణేమిటి? ఐనా సరే, తొణ క్కూడదు" అనుకుంటూ... పైకినవ్వుతూ "అహహా! అదికాదండీ ... వీడు న్నాడు చూశారూ... వీడికి చదువు తప్ప యింకో లోకం తెలీదు. జెనరల్ నాలెడ్జి అస్సల్లేదండీ., పరమ డిమ్మ. అందుకని మబ్బులాగా కూర్చుంటాడని మా గీతి గాడు వీణ్ణి ముద్దుగా 'మబ్బ'ంటాడు. కదురా!" సాగదీస్తూ అన్నాన్నేను, నన్ను నేను కాపాడుకోటానికి వాణ్ణి చవటని చేయుటమే ఉత్తమం అనితోచి.

'అవున'న్నట్టు తలూపాడు వాడు అమాయకంగా! ఆ క్షణంలో నాకు మబ్బు గాడెంత ముద్దొచ్చాడని. ఆహా! నేనేమో వాణ్ణి 'దద్దమ్మ'గా పరిచయం చేస్తోంటే వాడు నన్ను డిఫెండ్ చేయటానికి తన్ను తానే చిన్నబుచ్చుకుని తన ఆధిక్యతనీ, స్నేహపాత్రతనీ నిరూపించుకుంటున్నాడు.

"ఒరేయ్ మబ్బుగా! నీకూ, నీ బాబుకీ, నీ తాతకీ... పదివేల నమస్కారాలు. రియల్లీ అయామ్ ప్రౌడాఫ్‌యూ రా!" మనస్సులోనే కృతజ్ఞతలు తెలుపుకున్నాను.

ఇంతలో పార్వతి అన్నది: "మీ గీతా మృతాన్ని మేము 'పీతామృతం' అని పిలుస్తాం. మీరు కూడా మాతోమాట్లాడి నంతసేపూ అలానే పిలవాలి.". హతోస్మి! అయ్యో గీతిగా! నీ కేం కష్టం వచ్చి పడిం దిరా!" అని మనసులో అనుకుందామను కుని పైకే అనేశాను. (పక్కనున్న మబ్బు గాడు తలవంచుకున్నాడు. ఎదురుగావున్న పార్వతి కిసుక్కున నవ్వింది.

"వద్దు పార్వతీ... అలా నవ్వకు! దయ చేసి నవ్వకు. నేను భరించలేను. ఆ నవ్వులు నా రక్తప్రసారాన్ని ఆపేస్తున్నాయ్" అని చెప్పాలనిపించింది. మళ్ళీ అసలు విషయం గుర్తు కొచ్చింది. లేని నవ్వు తెచ్చిపెట్టుకుని,

"అసల్విషయం యేమిటంటే... మా 'గీతగాడు'... (క్షమించరా గీతాయ్. యీ దెయ్యం నన్నిలా పలికిస్తోంది.) . . .

"ఎలక్షన్లో పోటీ చేస్తున్నాడు."


అందుకుంది పార్వతి "వోట్లు కావాలి. అంతేగా... సారీ మిస్టర్! చాలా కష్టపడి వచ్చారు. కాని మా పీతామృతానికి పోటీగా నిలబడ్డ రంగారావ్ మా కజిన్. ఇంక చెప్పేదేముంది?!"

"అవును. చెప్పే ముంది? నా మొహం!!" నసిగాను.

మబ్బుగాడు లేచాడు. బయటికొస్తోంటే "ఉంటానండీ! నమస్కారం" అంది, పార్వతి వీణానాదంలా! ఆ నాదానికి మైమ రచి వెనక్కి తిరిగి 'నమస్తే' అన్నాను. నా క్కాదు ఆవిడ చెప్పింది. మబ్బుగాడికి... మళ్ళీ వాడిమీద సానుభూతి పోయింది. (అరె! ఇదేమిటి?! ఇంత సేపూ నేను చచ్చి చెడి మాట్లాడితే యీవిడ వాడిని విష్ చేస్తున్నదేమిటబ్బా!! ఒరేయ్ మబ్బుగా! నువ్వు విలన్‌లా తయారవుతున్నావ్‌రా! చంపుతా నిన్ను. పద రూమ్‌కి.)

'బ్రహ్మచారి నిలయం' చేరేవరకూ వాడితో మాట్లాడనేలేదు. ఈ కథేమిటో అంతు పట్టటల్లేదు. అక్కడ మిత్రు లంతా చకోరాల్లా యెదురు చూస్తు న్నారు. వెళ్ళంగానే అందరూ చుట్టు ముట్టేసి "యేం జరిగిందేంజరిగింద"ని ప్రశ్నలు. వీటన్నిటి మధ్యా నాకు 'వీళ్ళ ఆసక్తి పీతగాణ్ణి...కాదు...గీతిగాణ్ణిగురించా పార్వతిని గురించా' అనే అనుమానమూ కలగక పోలేదు.

ఎంతవరకూ సెన్సార్ చేయాలో అంతా చేసి విషయం అంతా చెప్పాడు మబ్బు గాడు. విషయం విన్న గీతిగాడు హిస్టీరియా వచ్చినట్టు కొట్టుకుంటున్నాడు. నేనేం చేయను?! "ఒరేయ్ గీతం ఊరుకో... ఊరుకో!! నువ్వు తప్పకుండా గెలుస్తావ్. నేను గెలిపిస్తా. డోంట్‌వర్రీ!" అని వోదార్చాను. దుఃఖార్తికి ఔషధం వోదార్పే.



వాని వుద్దేశ్యంతో. కానీ గీతిగాడి యేడు పంతా యెలక్షన్లని గురించికాదని నాకు తెలుసు!

కాస్సేపు నిశ్శబ్దం రాజ్యం యేలింది. నిశ్శబ్దాన్ని చీలుస్తూ మబ్బులన్నాడు. "గీతిగా! నువ్విహ గెలవ్వు!" ఆ రంగారావ్‌కి బోలెడు మెజారిటీ వుంది. వాడు కమిటీ ప్రెసిడెంటు కొడుకు. పార్వతి వోట్లన్నీ వాడికే! ఇహ నువ్వు గెలవాలంటే ఒకటే మార్గం. రంగారావ్ పోటీ మానుకోవాలి. పోటీ మనం మాన్పించాలి."

"అదెలా?"

"ఎలాగంటే..." నే నందుకున్నాను. "మళ్లీ మన మబ్బుగాడు 'పార్వతి'ని కలవాలి. కలిసి ఘట్టిగా రిక్వెస్టు చేయాలి. రంగారావ్‌ని విత్‌డ్రా అయేట్టు చేస్తే మనం యేం చేయటానికైనా సిద్ధంగా వున్నామని చెప్పాలి."

"హాహా! మేఘదూతమా!" చారి యికిలించాడు.

"ఇప్పుడేగదురా వెళ్లొచ్చింది. మళ్లీ వెడితేమాత్రం యేంలాభం?" రాయుడన్నాడు.

"కాదులే.. మబ్బుగాడొక్కడే వెళ్తే పనవుతుంది' ధుమ ధుమలాడుతూ అన్నాను. అందరం కలిసి మబ్బుగాణ్ణి పంపటానికి నిశ్చయించుకున్నాం.

"అల్లైన వో దూతా! ఆ పార్వతీ దేవితో నా మాటలుగా యిట్లు చెప్పుము. గీతిగాడు ఆవేశంతో చెప్పుకుపోతున్నాడు నాటక ఫక్కీలో. "వో పార్వతీ! నేను నీ దాసుడను. నీ కొరకే జీవించుచున్నాను. నీవు లేనిదే బ్రతుకను. నన్ను గెలిపించి నీవాణ్ణి చేసుకో! పోనీ మొదటిది మానేసి రెండోదైనా చెయ్!" అప్పటికి పరిస్థితి యించు మించు అందరికీ అర్థంఅయింది.

"సరే ఐతే! వస్తారా, పీ... కాదుకాదు... గీతా!" అంటూ మబ్బుగాడు వెళ్లాడు. వాడెళ్లిన్తర్వాత అంతా నా చుట్టూ చేరి, "ఏమిట్రా! వాడు వెళ్తూ వెళ్తూ 'పీ' అనబోయి మానేశాడు. ఏమిటా 'పీ'? ఏమా కథ?" అని ప్రశ్నించారు.

నేను కథంతా చెప్పటం పూర్తిచేసే సరికి గీతిగాడు మంచంమీద పేషంటులా పడున్నాడు. వాడి గడ్డం గంటలోనే యెంతో పెరిగినట్టుగా వుంది. మంచం చుట్టూ చేరారంతా! నేనింకా చెప్పబోతూంటే... "ఆపరా.. ఆపు!" గీతిగా డంటున్నాడు నీరసంగా! "నే నింక వినలేన్రా శాస్తూ. ఒరేయ్! ఇహమీద మనం మబ్బుగాణ్ణి 'మేఘం' అనే పిలుద్దాం. కనీసం పారు కోసం . . .".

"అయ్యో... అయ్యో. ఇదెక్కడి విడ్డూరం?!" మిత్రులు ముక్కుమీద వేలేసుకున్నారు.

"మరి తెలుగు లెక్చరర్ని 'చెంబు' అన్నప్పుడూ, ప్రిన్సిపాల్‌కి 'శిశుపాలుడు' అని పేరు పెట్టినప్పుడూ లేదేం... నీ దాకా వస్తేగానీ తెలిలేదట్రా పీతా!" అని రంగనాథం అందుకున్నాడు.

"ఒరేయ్ రంగీ! పీతా... తాతా అంటే కీళ్లు విరిచేసా!"

"రేయ్ వెధవల్లారా! 'అఫ్ రాల్' ఒక్క 'స్త్రీ' వలన మనం యిలా గొడవలు పెంచుకోవటం బాగోలేదు. అది మన ఆదర్శాలకే విరుద్ధం. ఇహ ఆ గొడవ ఆపి కర్తవ్యం ఆలోచించండి."

"మరి! పార్వతితో యిన్నిసార్లు మాట్లాడ్డం మన ఆదర్శాలకి విరుద్ధంకాదా అమ్మా!" చలం ముద్దులుగుడుస్తున్నాడు అక్కడికి వాడొక్కడో బలవంతాన అమ్మాయిలకి దూరం చేస్తున్నట్టు.

మొత్తంమీద అందరికీ అమ్మాయిలతో మాట్లాడాలనే వుంది. కానీ ఆదర్శాలు అడ్డుకుని ఆపేస్తున్నాయ్.

ఇంతలో చారి కిటికీలోంచి తొంగి తొంగి చూస్తున్నాడు. "ఏమిట్రా అది" అని నే నటుగా వెళ్లాను. ప్రక్కింటి సీత నీళ్లు తోడుకుంటోంది. చారిని నమిలి మింగేయాలనిపించింది. ఒక్క గుద్దు గుద్దొలాక్కొళ్లానవతలికి.

పోస్టువాడొచ్చి రాయుడి కొక్కడికే ఉత్తరం పడేశాడు. వాడు అందులోనే యిమ్మర్సయిపోవటం చూసి ఆ ఉత్తరం యెక్కణ్ణించోనని లాక్కుని చూశాను. వాళ్లక్క కూతురితో వీడి పెళ్లి నిశ్చయము అయింది. నాకు ఒళ్లు మండు

తొంది. ఈ అసోషియేషనకి యేదో శని పట్టింది. నే నా ఉత్తరం సంగతి మిగతా వాళ్లకి చెప్పకుండా దాచేశాను. రాయుడు చాటుగా దణ్ణం పెట్టాడు.

వో అరగంట తర్వాత మబ్బుగాడొచ్చాడు. ఏమైందని అందరం వాడిచుట్టూ చేరాం. వాడు తాపీగా పడుకుని ముసుగెట్టాడు.

"ఏమిట్రా ఆ వెధవ మౌనం.. తియ్ ముసుగు!" చలం అరిచాడు. "ఒరేయ్ మేఘం! ఏం జరిగిందో చెప్పరా!" గీతి గాడు బ్రతిమాలు కున్నాడు. ఈ క్రొత్త సంబోధన మబ్బుగాడి కొక్కడికే కాదు, మాకూ యిబ్బెట్టుగానే వుంది. ఐనా రూల్ మారింది. అలాగే పిలవాలి మరి!

మబ్బుగాడు వుపన్యాస ధోరణిలో ఫోజు పెట్టాడు. మేమంతా వినే ధోరణిలో కూర్చున్నాం.

"ఇక్కణ్ణించి వెళ్లానా! పార్వతీదేవిని కలుసుకున్నాను. రంగారావ్ కూడా అక్క డికి వచ్చాడు. వాళ్లు మాకేదో దూరపు బంధువుల్ట. అతనే అన్నాడు. ఏదేదోవరసంతా తిరగేసి పార్వతి నాకు అత్తకూతురవు తుందని తేల్చాడు."

శ్రోతల్లో నీరసం ఆవహించింది. గీతిగాడికైతే నిలువుగుడ్లు పడుతున్నాయ్.

"అది అప్రస్తుతం" అరిచాడు చారి ఉక్రోషంగా.

"కాదు... ప్రస్తుతమే. ఎలాగంటే..." (మేఘనాథుడు మొదలెట్టాడు. ఇహనించి విణ్ణి లానే పిలవాలి మరి. యిప్పుడు వాడి స్టేటస్ పెరిగింది.)

"నేను గీతిగాడి తరపున దూతగా వెళ్లానా... వెళ్లి... రంగారావ్‌ని విత్‌డ్రా చేసుకోమన్నాను. పార్వతీదేవీ, రంగారావ్ ఏక కంఠంతో 'సరే' నన్నారు."

అంతా చప్పట్లు చరిచారు. గీతిగాడి మొహంలో యేదో ఆశాజ్యోతి వెలిగింది. నేనూ శ్రద్ధగా వింటున్నాను.

"ఐతే కొన్ని షరతులమీద!" మేఘ నాథుడు లేచి నుంచున్నాడు.

"ఏమిటవి?" అందరం ప్రశ్నించాం.

"ఒకటి... నన్ను మీరెవరూ 'మబ్బు' అని పిలవకూడదట."

"హో యస్! అదెప్పుడో మానేశాంరా మేఘం. ఐనా చక్కని పేరుంటే మబ్బేమిటి మబ్బు... అసహ్యంగా... కద్రాచలం!" గీతి గాడు సంజాయిషీగా అన్నాడు. చలం అవునన్నాడు గంగిరెద్దులా తలూపుతూ.

చారి "జై... మేఘనాథుడికీ జై... జై.. మేఘదూతానికీ జై" అని అరిపించాడు. హాలు రీ సౌండిచ్చింది.

"రెండు..." కాస్తంత ఆగాడు మేఘం. మేమంతా అలాగే చూస్తున్నాం.

"మీరు నన్ను మరిచి పోవాలి!"

"అంటే?!!"

"నేని 'ఫార్ ఫమ్‌ది లేడీస్ క్రౌడ్' అసోషియేషన్నించి దూరంగా వెళ్లిపో తున్నాను."

"ఏం?"

"ఏమంటే..." అప్పటికే మేఘం మెట్లన్నీ దిగి గేటుదాకా వెళ్లిపోయాడు. "పార్వతితో నా పెళ్లి. ఎలక్షన్ల ముందు రోజున!" గేటు దగ్గర రెడీగావున్న నీలి రంగు యెంబాసిడర్లో యెక్కి తుర్రు మంది మేఘం.

కలగంటున్నామా అనిపించింది. భ్రమి స్తున్నామా అనిపించింది. కాదు... మోస పోయాం అనిపించింది. వీటన్నిటినీ మించి యేదో జరుగుతున్నట్టనిపించింది.

వెనక్కి తిరిగి ఒక్కసారి మిత్రులందరి వంకా చూశాను. చారి జుట్టు పీక్కుం టున్నాడు జరిగిందేమిటో అర్థం చేసుకో టానికి. రంగనాథం 'హహ్హ! మేఘనాథుడు డీలు తిప్పాడ్రా!' అన్నాడు పేక భాషలో. రాయుడు 'హరహరా!' అంటూ దేవా లయం దగ్గర ఫోజులో పడ్డాడు. చలం నాకు దగ్గరగా వచ్చి "ఆ కారు డ్రైవ్ చేస్తున్న దెవరో తెల్సా! పార్వతి. మన్ని చూసి రావణాసురుణ్ని చూసి ద్రౌపది నవ్వి నట్టు నవ్విందిరా!" అన్నాడు. "వెధవ్వేట్లే య్యకురా చలం" అని కసిరాను. గీతి గాడు మాటా పలుకూ లేకుండా పడి పోయాడు. దగ్గరగా వెళ్లి చెయ్యి పట్టు కుని చూశాను. ఒళ్లంతా చెమటలు పట్టాయి. నాడి బాగానే వుంది. జరిగింది సింహావలోకనం చేసుకుంటూ చతికిల బడ్డాను. కణతలు నొప్పిగా వున్నాయ్... కళ్లు మూసుకున్నాను.

మళ్లీ లేచేసరికి రాయుడు లేడు. ఇంటికి పోయాడని చెప్పాడు చారి. రంగ నాథం వాడి సీక్రెట్ గర్ల్‌ఫ్రెండ్‌ని పబ్లిగ్గా కలుసుకోటానికి పోయాట్ట. చారి కిటికీలోంచి మళ్లీ తొంగి తొంగి చూస్తున్నాడు. చలం గీతిగాడి దగ్గర కూర్చున్నాడు. గీతిగాడు మెల్లిగా కళ్లు తెరిచి,

"ఏమైంది... యిప్పు డెక్కడున్నాను?" అన్నాడు.

చలం మళ్లీ వెధవ్వేట్లు వేస్తున్నాడు. "అదికాదా! నీకెమో మతిపోయింది. మేమంతా నిన్ను మెంటల్ హాస్పిటల్‌కి చేర్చాం. నువ్వక్కడ గంతులేస్తోంటే డాక్టర్ పట్టుకోటాని కొచ్చాడు. నువ్వు డాక్టర్ని కొరికావ్. ఆ దెబ్బతో నీకు పిచ్చి తగ్గి, డాక్టర్కి పిచ్చి పట్టుకుంది. నిన్నిక్కడికి చేర్చాం.... యింతలో..."

"నోర్మూయరా చలం! నీ చచ్చువెట్లకి వేళాపాళా లేదు." విసుక్కున్నాడు గీతాయ్. మళ్లీ అన్నాడు అందరితోనూ చెబు తున్నట్టుగా, "మాశాస్త్రా! నే నెప్పుడూ మొత్తుకుంటూనే వున్నాను. ఫ్రెండ్షిప్ నాశనం కావటానికి కారణం స్త్రీ. పురా ణాలు తీసుకున్నా రావణుడూ, దుర్యో ధనుడూ మొదలైన హీరోల వినాశానికి కారణం స్త్రీ. చరిత్రలో కూడా అంతే. ప్రతి దానికీ స్త్రీ... స్త్రీ.. స్త్రీ.. స్త్రీ... ఒరేయ్ శాస్త్రీ! ఆఖరికి యిప్పుడు కూడా.."

చారి కల్పించు కున్నాడు, "తగ్గురా తగ్గు. అసలంతకీ కథేమిటి?! ఎవరికి వాళ్లే గుమ్మడికాయంత ముత్యాలు. మనో ప్రతివాడికీ రోపలోక భావం.. పైకి మాత్రం ఆదర్శాలకి రుజువిచ్చి వూరుకో వటం. అనవసరంగా స్త్రీని ఆడిపోసుకోకు. పార్వతిని గురించి ఆలోచించని దెవరు మనలో! ఇప్పటికైనా మనం గ్రహించాల్సిం దేమిటంటే టెర్లిన్ డ్రస్సేసుకుని కాల్లో తిరిగినంత మాత్రాన అమ్మాయిలు మోస పోరు! మబ్బు గాడిలాగా బాగా చదివి ఫస్టు వస్తేనే 'హీరో' అనిపించుకునేది. ఈ మిగతా నేషలన్నీ నువ్వు చెప్పిన పురాణ హీరోల కోసకి వెందేవే... ఏదైతేనేం? నువ్వు పోటీలేకుండా గెల్చేశావ్ ఫో! ఇదంతా ఆ మేఘదూతం వలనే!" "ఛ! నోర్మూయ్! మేఘదూతం అంతా తలక్రిందులయింది. మేఘదూతంట... మేఘ దూతం! మేఘ దూతమూ, వల్లకాడూనూ.." వాపోయాడు గీతాప్రుతం.

నే నన్నాను గదా, "అవును. మేఘ దూతం తల్లక్రిందు లయినది... కథే తారుమారు అయింది. కారణం... దూత 'మేఘం' " అని. అప్పుడు గీతిగాడు, "కాదు! 'ధూర్త మేఘం" అన్నాడు కసిగా!

సినిమా

డబ్బుంటే సరా!

'నిండు మనసులు', 'నిండు హృదయాలు' చిత్రాలను నిర్మించిన మిద్దే జగన్నాధరావు మార్చి 21 న కొత్త చిత్రాన్ని ప్రారంభించారు. ఈ చిత్రం పేరు 'డబ్బుకు లోకం దాసోహం'. డి. యోగానంద్ దర్శకుడు.

ఈ జగత్తుకి డబ్బు వుంటే సరిపోతుందా? మానవత్వం, మమతాభిమానాలు అవసరం లేదా? డబ్బుకు లోకం దాసోహం కావలసిందేనా? అనేది ప్రశ్నకు సమాధానమే ఎస్. వి. ఎస్. పిక్చర్స్ వారి ప్రస్తుత చిత్రం.

రామారావు—జమున

పై చిత్రానికి మోదుకూరి జాన్సన్ కథ, మాటలను వ్రాసారు. సంగీతాన్ని మహదేవన్, ఛాయను ఆర్. సంపత్ నిర్వహిస్తున్నారు. ఈ సమస్యాత్మక చిత్ర కథలోని ప్రధాన పాత్రలను ఎన్టీ రామారావు, ఎస్వీ రంగారావు, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, జమున, రమాప్రభ, కె. విజయ పోషిస్తున్నారు.

మొదటి షెడ్యూలు మార్చి 21 నుండి 23 వరకు ప్రసాద్ లో జరిగింది. ఎన్టీ రామారావు, మిక్కిలినేని, విజయ పాల్గొన్నారు. ఈ చిత్రం ఎక్కువ భాగం స్టూడియోలో చిత్రీకరింపబడుతుంది.

ఏప్రిల్ లో జీవనతరంగాలు!

'ప్రేమనగర్' లాంటి ఉత్తమ చిత్రాన్ని అందించిన డి. రామానాయుడు ఏ చిత్రానికి పూనుకొన్నా, డాబుసరిగా ఖర్చు పెట్టి, పెద్ద పెట్టున నిర్మించడం ఆచారం. 'ద్రోహి' చిత్రానికి నాయుడుగారు ఆరు లక్షలు ఖర్చు పెట్టారంటే, మిగతా చిత్రాల సంగతి వేరే చెప్పాలా?

ఏప్రిల్ లో 'జీవనతరంగాలు' సెట్స్ పైకి వెళ్తుంది. ఈ నవల బహుళ ప్రజాదరణ పొందినదే. ఈ కథకు పినిశెట్టి మాటలను వ్రాస్తున్నారు తాతినేని రామారావు దర్శకుడు. కథానాయకుడు విజయ్ శోభన్ పాత్రను పోషిస్తారు. నాయికగా వాణిశ్రీ నటిస్తుంది. నవయుగ విడుదల.

యోగి వేమన

సురేష్ మూవీస్ 'యోగి వేమన' జీవిత గాథను ఈస్ట్ మన్ కలర్ లో నిర్మించడానికి నిర్ణయించినట్లు నిర్మాత రామానాయుడు చెప్పారు. కానీ ఇప్పుడు కాదు. నటసామ్రాట్ నాగేశ్వరరావుకు ఎప్పుడు మనసు ఆ పాత్రపై లగ్నమవుతుందో, అప్పుడే. ఈలోగా 'దేశం కోసం' చిత్రాన్ని ప్రారంభిస్తారట. ఆచార్య ఆత్రేయ కథకుడు. కె. ఎస్. ప్రకాశరావు దర్శకుడు.

మెప్పునందుకున్న దర్శకుడు

రెండు నవలలను చిత్రంగా మలచి, ప్రజలను మెప్పించిన ఘనత 1972 లో కె. ఎస్. ప్రకాశరావుకే దక్కింది. 'ప్రేమనగర్' అసాధారణ విజయాన్ని సాధించింది. 'తాసిల్దారుగారి అమ్మాయి' అశేష ప్రజాదరణను ఆకర్షించింది. అంతే కాదు. శోభన్ కి కొత్త జీవితాన్ని ప్రసాదించింది.

పై రెండు చిత్రాలకి ప్రకాశరావుగారు తీసుకున్న శ్రద్ధ, శ్రమ, చిత్రం చూసిన మీకు అర్థమయ్యే ఉంటుంది.— ఇప్పుడు కె. ఎస్. ప్రకాశరావుకు — కీర్తించదగ్గ క్రేజ్ ఏర్పడింది.


కొత్త చిత్రాలు

ప్రస్తుతం ప్రకాశరావుగారు దర్శకత్వం చేస్తున్న చిత్రాలు: 1. సత్యచిత్ర. 2. సురేష్ మూవీస్ 3. శ్రీధర్ ప్రొడక్షన్స్ 4. శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్. 5 కౌముది ఆర్ట్ పిక్చర్స్. మూడింటి లో శోభన్ బాబు నాయకుడు. ఒక దాంట్లో నాగేశ్వరరావు హీరో. మరో దాంట్లో ఎన్టీ రామారావు నాయకుడు.

తమిళ 'ప్రేమనగర్' చిత్రానికి కూడా ఆయనే నిర్దేశకుడు. 'తాసిల్దారుగారి అమ్మాయి' ఆయన తప్ప మరొకరయితే యింత బాగా వచ్చుండేదా! అనిపిస్తుంది. ఆయన యెప్పుడో ఋజువు చేసుకున్నారు ఉత్తమ దర్శకుడని.

మేనకోడలు

నవలలకి ప్రాధాన్యత నిస్తున్నారు చాలామంది నిర్మాతలు. నాటి చిత్రాల జోలికి వెళ్లడం మానేసారు. ఇటీవల వెలిసిన ఒక కొత్త సంస్థ కూడా మాలతీచందూర్ నవలో ఎంపిక విరచితమయిన 'పెళ్లి'కి చిత్ర రూపం ప్రసాదించ డానికి పూనుకుంది. ఆ సంస్థ పేరు రవిశంకర్ పిక్చర్స్.



జయప్రదా పిక్చర్స్ వారి 'పండంటి కాపురం' ముహూర్తం నాడు నటి విజయ నిర్మలపై క్లాప్ కొడుతున్న త్రిమూర్తి ప్రొడక్షన్స్ నిర్మాత బాబ్జీ.




'మాయింటి వెలుగు'లో వి. నిర్మల, కృష్ణ.

సినిమా

రవిశంకర్ పిక్చర్స్‌కి సునీల్ చౌదరి అధినేత. తమ చిత్రానికి 'మేనకోడలు' అని నామకరణం చేసారు. బి. ఎస్. నారాయణ దర్శకుడు.

'మేనకోడలు' కథకి దాసరి నారాయణ రావు మాటలను వ్రాసారు ఛాయను రాం చౌదరి. సంగీతాన్ని ఘంటసాల నిర్వహిస్తున్నారు. ముఖ్యపాత్రలను జమున, సూర్యకాంతం. రేణుక, శ్రీదేవి, రోజారమణి, కృష్ణ, గుమ్మడి, రాజబాబు, అల్లు రామలింగయ్య, కె. వి. చలం పోషిస్తున్నారు. ఉపనాయకుడిగా ఆనందబాబు (కొత్త నటుడు) నటిస్తున్నాడు.

కొత్త నటుడిని పరిచయం చేసారు, నాకు. కానీ అతని నటన్ను అయిదు నిమిషాలు చూశాను. పాతవాళ్ళనేకులకన్నా మిన్న అనిపించాడు ఈ చిత్రం విడుదలై, ప్రజాదరణ పొందితే, ఆనందబాబుకి అదృష్టం కలిసివస్తే, ఒక మంచినటుడిగా రాణించే అవకాశం వుంది. వేచి చూడాలి. అనిల్ ప్రభాస్ విడుదల.



'అబ్బాయిగారు అమ్మాయిగారు'లో వాణిశ్రీ, పుష్పకుమారి.

వాడే — వీడు

ఈ పేరు భలే తమాషాగా వుందిగదూ! కథకి తగ్గ టైటిలే అనిపించింది, ఉగాది



'ప్రజానాయకుడు'లో నాగభూషణం.

ప్రకటన చూసినప్పుడు. రెండు రూపాల్లో రామారావును (బాక్సర్‌గా, నవనాగరిక యువకుడిగా) చూపించారు. ఈ కథను డి. వి. నరసరాజు వ్రాసారు. సంగీత సాహిత్యాల్లో సమగ్ర పాండిత్యం వున్న గౌతమీ రామబ్రహ్మం ఈ చిత్రంలో ఆ రెండిటికీ ఎక్కువ ప్రాధాన్యత నిస్తారని తెలుస్తూంది. త్వరలోనే షూటింగు ప్రారంభమవుతుంది.

రామారావు చిత్రాలు

ఎస్. వి. ఎస్. పిక్చర్స్, త్రివేణీ ప్రొడక్షన్స్, కౌముదీ పిక్చర్స్, డి. వి. ఎస్. పిక్చర్స్, బలరాం పిక్చర్స్ (పుండరీకాక్షయ్య) నిర్మించనున్న చిత్రాల్లో నటించడానికి అంగీకరించారు. అన్నీ వెరైటీపాత్రలే.

నాగేశ్వరరావు చిత్రాలు

వీనస్ కంబైన్స్, విశ్వభారతీ ప్రొడక్షన్స్, అంజలీ కంబైన్స్, జగపతి ఆర్ట్ పిక్చర్స్, ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్, శ్యాం ప్రసాద్ పిక్చర్స్, సురేష్‌మూవీస్ నిర్మించనున్న చిత్రాల్లో నటించడానికి సమ్మతించారు. అన్నీ కలర్ చిత్రాలే.

పిచ్చాసుపత్రిలో రాజశ్రీ, సంధ్యారాణి!



'మానవుడు—దానవుడు'లో కృష్ణకుమారి, శోభన్‌బాబు, శారద.

కంగారు పడబోకండి. వాళ్ళకి నిజంగా పిచ్చి అనుకునేరు సుమా! అదేం కాదు. వాళ్ళు సలక్షణంగా, ఆరోగ్యంగానే వున్నారు. మరి పిచ్చి, ఆసుపత్రి మాట ఏమిటంటారా?

సుందరం మూవీస్‌వారి 'ఊరికి వుపకారి' చిత్రంలో పిచ్చాసుపత్రి దృశ్యం ఒకటుంది. అందులో పేషంట్లు రాజశ్రీ, సంధ్యారాణి, లీలారాణి, మీనాకుమారి. అందమైన సలుగురమ్మాయిలు (పిచ్చి పడితే) మతి తప్పిన స్థితిలో వుంటే, వూరుకుంటారా? పిచ్చి పిచ్చిగా పాడుకుంటారు; ఆపై ఆడుకుంటారు; ఆఖరికి నవ్వుకుంటారు.

'గొబ్బిళ్లో గొబ్బిళ్ళు
గుమ్మడి పూల గొబ్బిళ్ళు
అరచేతిలో వైకుంఠం చూపే





'దేవుడమ్మ' తొలి పాట రికార్డింగ్ సందర్భంలో నవయుగ శ్రీనివాసరావు, డుక్కిపాటి మధుసూదనరావు, చలం.

అయ్యలందరికీ గొబ్బిళ్ళు.'

అనెడి పాటను సత్యం సారథ్యంలో ఎల్. ఆర్. ఈశ్వరి, మిశ్రిత బృందం పాడారు. ఈ చిత్రంలో ఆరతి నాయిక; చలం కథానాయకుడు. ముఖ్య పాత్రలను గుమ్మడి, అంజలీదేవి ధరిస్తారు. ఎస్. మోహన్‌రెడ్డి నిర్మించే ఈ చిత్రానికి కె. ఎస్. ఆర్. దాస్ దర్శకుడు. సమర్పణ: టి. ఎస్. రెడ్డి.

సినిమా మూడు విశేషాలు

ప్రముఖ దర్శకుడు ప్రత్యగాత్మ వ్రాసిన కథను శ్రీ పూర్ణా మూవీస్ చిత్రంగా తయారు చేస్తున్నారని వ్రాసాను ఈ కథకి రావికొండ విశ్వనాథ శాస్త్రిమాటలను వ్రాయడం ఒక విశేషం, చంద్రకళ (తల్లిగా, కూతురిగా) ద్విపాత్రాభినయం మరొక విశేషం. ఒక కొత్త నటుడ్ని ముఖ్యపాత్రలో పరిచేయం చెయ్యడం మూడవ విశేషం.

ముఖ్యపాత్రలో కొత్త నటుడు

ఆ కొత్త నటుడి పేరు సత్యనారాయణ దీక్షిత్, అజాను బాహువు, నాటకానుభవం వున్న దీక్షిత్ వెండితెరలో తన కొక స్థానాన్ని యేర్పరచుకోగలడేమో అనిపిస్తుంది. ఇదే చిత్రంలో నరసింహారావు అనెడి మరొక నూతన నటుడు ముఖ్య భూమికను ధరిస్తాడట. కథానాయకి



'బీదలపాట్లు'లో బేబీగౌరి

పాత్రను కృష్ణంరాజు పోషిస్తాడని తెలుస్తూంది. ఏ. పూర్ణ చంద్రరావు, ఎం. చంద్రశేఖర్ నిర్మిస్తున్న యీ చిత్రానికి కె. వి. మహదేవన్ సంగీత సారథి. స్క్రీన్ ప్లే, దర్శకత్వం ప్రత్యగాత్మ గారివి. శ్రీ ఫిలింస్ విడుదల.

పై చిత్ర నిర్మాణం జరుగుతుండగానే, 'హారతి' షూటింగు కూడా ప్రారంభమవుతుంది అని నిర్మాతలు అన్నారు.

రాజస్థాన్ వెళ్ళిన 'పాపం పసివాడు'

శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న 'పాపం పసివాడు'

సినిమా డైరీ

● మార్చి 24న సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్ వారికొత్త చిత్రం ప్రసాద్‌లో ప్రారంభమైంది. జమున, నాగభూషణం, ముఖ్య పాత్రధారులు. కె. హేమాంబధరరావు దర్శకుడు.

కల్పనా చిత్రవారి 'సోమరి పోతు' షూటింగు పూర్తయింది. రీ-రికార్డింగు జరుగుతూ వుంది. వి. రామచంద్రరావు దర్శకుడు.

● ఉగాది నాడు శ్రీధర్ ప్రొడక్షన్స్ ఆఫీసుకు పూజ జరిగింది. శోభన్‌బాబు నాయకుడు. కె. ఎస్. ప్రకాశరావు దర్శకుడు.

● ఎస్. వి. ఎస్. పిక్చర్స్ వారి డబ్బుకులోకం దాసోహం, షూటింగు మార్చి 21 న ఉదయం గం. 8—45 నిముషములకు ప్రసాద్‌లో ప్రారంభమైంది. ఎన్టీ రామారావు, జమున, ఎస్వీ. రంగారావు ముఖ్యనటులు. డి. యోగానంద్ దర్శకుడు.

● అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్‌వారి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం షూటింగు మార్చి 20న (4వ షెడ్యూలు) సారథిలో ప్రారంభమైంది. ఈ చిత్రం డుక్కిపాటి మధుసూధనరావు—ఆదుర్తి కాంబినేషన్‌లో నిర్మిత మవుతూంది. అక్కినేని—వాణిశ్రీ నటిస్తున్నారు.

● ఆర్. ఆర్. పిక్చర్స్‌వారి 'మా ఇంటి కోడలు' షూటింగు పూర్తయింది. ఏప్రిల్ మొదటి వారంలో విజయా ద్వారా విడుదలవుతుంది. హరనాథ్, వాణిశ్రీ, జమున ముఖ్య నటీనటులు. శ్రీకాంత్ దర్శకుడు.



శంకర్ సిమెంట్

FDS IC. 1753 Tel.

ఉత్పత్తిదార్లు 1968-69 సంవత్సరంలో ప్రశంసనీయంగా ఎగుమతులు జరిపినందుకు భారత ప్రభుత్వంవారి ప్రశంసాపత్రము పొందియున్నారు.

సాటిలేనిసదృశమైన బలం, నాణ్యత, మన్నికగల **శంకర్ సిమెంట్** భారతదేశపు విదేశీ మారకపు నిలవలను కూడ సదా బలపరుస్తున్నది!

IS 269 ISI ప్రమాణచిహ్నంచే పూచీ ఇవ్వబడింది.

ఇండియా సిమెంట్స్ లిమిటెడ్

ధన్ బిల్డింగ్, మద్రాసు-2

25 ఏండ్ల పైబడి పేరు పొందినది — ఇంకను విస్తరిల్లుచున్నది.

ఉచిత సాంకేతిక సలహాలకు ఈ క్రిందివారికి వ్రాయండి: సిమెంట్ సర్వీస్ బ్యూరో, 'ది గ్రోవ్', మద్రాసు-18

మార్చి 18 న రాజస్థాన్‌కి తిరిగి వెళ్తాడు. అక్కడి ఎడార్లలో సంచరించి వస్తాడు. టైటిల్ పాత్రధారి మాస్టర్ రాము, అతని నమ్మినబంటు (ఒక శునకం) అక్కడ జరిగే షూటింగులో పాల్గొంటారు. దర్శకుడు వి. రామచంద్రరావు, ఛాయా గ్రాహకుడు కన్నప్ప, నిర్మాత ఏ. పూర్ణ

సినిహా

చంద్రరావులు కూడా రాజస్థాన్‌కి వెళ్తారు.

పై చిత్రం సగానికిపైగా పూర్తయింది. 'రాణీరాణి' లాగే యీ చిత్రం కూడా సంచలనాన్ని లేవదీస్తుంది: లక్ష్మీ చిత్ర విడుదల.

మట్టి బొమ్మలు

చలం సమర్పించే మరొక వినూత్న సృష్టి 'మట్టి బొమ్మలు'. టైటిల్ పెట్టడంలో మాష్కరనిపించుకుంటున్నాడు చలం. ఈ చిత్రానికి రాజశ్రీ రచయిత; శారద నాయిక. చలం నాయకుడు. 'దేవుడమ్మ'తో బాటు ఈ చిత్రంకూడా నిర్మింపబడగలదని చలం చెప్పారు. ప్రస్తుతం చలం ఏది పట్టినా, బంగారం అవుతుంది అనే నమ్మకం చాలామందికి వుంది.

మీకు తెలుసా?

'పండంటి కాపురం' చిత్రంలో నలుగురు పెద్దనాయికలు వున్నారు. జమున, విజయనిర్మల, సరోజాదేవి, దేవిక.

మళయాళ రచయిత వ్రాసిన 'సంభవామి యుగే యుగే' కథను హిందీ నిర్మాత రాజేంద్ర భాటియా కొన్నారు.

రవిశంకర్ పిక్చర్స్ 'మేనకోడలు' చిత్రంలో వుపనాయకుడిగా ఆనంద బాబు అనే కొత్త నటుడు అగుపిస్తాడు.

శ్రీ పూర్ణా మూవీస్‌వారి చిత్రంలో సత్యనారాయణ దీక్షిత్, నరసింహారావు అనబడే యిద్దరు నూతన నటులు అగుపిస్తారు.

సుభాషిణీ ఆర్ట్స్ పిక్చర్స్ లో జమున, కృష్ణంరాజు దంపతులుగా నటిస్తున్నారు.

గుంటూరులోని శ్రీనివాస్ థియేటర్ని ప్రముఖ నటి జమున కొన్నారట

ఎస్. వి. ఎస్. పిక్చర్స్ (డబ్బుకు లోకం దాసోహం) లో జమున నాయికగా నటించడం యిదే మొదటిసారి.

వర్ణ చిత్రాల నాయిక వాణిశ్రీ

ప్రస్తుతం నిర్మాణంలో వున్న కలర్ చిత్రాల జాబితాను పరిశీలిస్తే, వాటిలో ఎక్కువ చిత్రాల్లో నటిస్తున్న తార వాణిశ్రీ అని తేలింది.

1972 లో 'దసరా బుల్లోడు', 'ప్రేమనగర్' కలర్ చిత్రాల నాయిక ఆవిడే. 1972 లో ప్రారంభమయిన పద్మిని పిక్చర్స్, రవీంద్రా ఆర్ట్స్ పిక్చర్స్, సురేష్ మూవీస్, జగపతి ఆర్ట్ పిక్చర్స్, వి స్ కంబైన్స్, అన్నపూర్ణా ఆర్ట్స్ పిక్చర్స్‌వారి కలర్ చిత్రాల నాయిక కూడా యీవిడే. అంతే కాదు—అక్కినేని సరసన అధికంగా నటిస్తున్నది కూడా యీవిడే. 'ప్రతి చిత్రంలో ఈమెకి దొరికిన పాత్ర అ

క్షేమ్ష్మెపదిగానూ వుంది; పెర్సైటేగానూ వుంది; ప్రజల మెప్పును పొందేదిగాను వుంది. అదే వాణిశ్రీ అదృష్టం' అన్నారు ఆయా చిత్ర నిర్మాతలు. 'ఆమె నటనకి తరయిన పాత్ర అయితేనే, మాకూ లాభం, ప్రేక్షకులకూ ఆనందం' అన్నారు మరి కొందరు.

ఏమయినా, వాణిశ్రీ పాత్ర పట్ల తీసుకునే శ్రద్ధ, ఆసక్తి, ఆమెకి విజయాన్ని తప్పకుండా తెచ్చిపెడతాయి.

—శ్రీనివాస్ ●

అపి — ఇపి

కళావాహిని ఉగాది ఉత్సవాలు

కళావాహిని (మదరాసు) వారు పరీధావి ఉగాది ఉత్సవాలన్నీ మూడు రోజులపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో జరుపుకున్నారు. ఈ ఉత్సవాలకి ఉగాదినాడు తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా ప్రారంభోత్సవం చేశారు. ప్రఖ్యాత వైణికుడు శ్రీ చిట్టిబాబుకి కళావాహిని తరఫున గవర్నర్ మొమెంటోని అందజేశారు.. శ్రీ చిట్టిబాబు వీణ కచేరీ, కొవ్వూరు శ్రీ శ్రీనివాస కళాస్థలి వారి 'బంగారు పాప' నాటిక, కుమారి ఎ. వి. రాధ కూచిపూడి నృత్యం, పీసపాటి బృందం వారి 'గయోపాఖ్యానం' నాటకం ప్రదర్శించారు. (ఒ. వి.)

ఉత్తర మద్రాసులో ఉగాది వేడుకలు

ఉత్తర మద్రాసు ఉగాది మహోత్సవ కార్యనిర్వాహకవర్గం వారు సర్ త్యాగరాయకళాశాల కళామంటపంలో పరీధావి ఉగాది పండుగని వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ బొర్ర సుబ్బారావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా సినీ నటుడు కృష్ణ, ఉపన్యాసకులుగా శ్రీభమిడిపాటి రాధాకృష్ణ విచ్చేశారు. పోటీలలో గెలుపొందినవారికి నటి విజయనిర్మల బహుమతులు పంచిపెట్టారు. అనంతరం లలిత సంగీత, నృత్య కార్యక్రమాలు జరిగాయి. (ఒ. వి.)

పాట్నాలో ఉగాది వేడుకలు

పాట్నా ఆంధ్రసాహిత్య సమితి, మార్చి నెల 16 వ తారీఖున స్థానిక లేడీ స్టీవెన్సన్ హాలులో ఉగాది వేడుకలు జరిపేరు. (ఒ. వి.)

కలకత్తా ఆంధ్ర సంఘం ఉగాది వేడుకలు

ఉగాది సందర్భంగా బాలీగంజులోని స్థానిక ఆంధ్ర సంఘంవారు 'ఆంధ్రహాల్'లో సాంస్కృతిక సభ జరిపారు ఈ సభకు ఆంధ్ర సంఘ అధ్యక్షులు శ్రీ బుర్రా శివరామశాస్త్రి అధ్యక్షత వహించారు శ్రీమతి పద్మినీ నరసింహారావు సంగీత కచేరి జరిగింది. (ఒ. వి)

కలకత్తా ఆంధ్రుల ఉగాది వేడుకలు

ఉగాది సందర్భంగా కిద్దర్‌పూర్ ఆంధ్రసమితి, ఆంధ్ర పాఠశాల సంయుక్త ఆధ్వర్యాన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినాయి. హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్ సేల్స్ మేనేజర్ శ్రీ పి. ఎస్. మోహన్ ప్రధాన అతిథిగా విచ్చేశారు.

*　　*　　*

కావలి కాళిదాస కదారాధన సమితివారి నవమ నాటక, నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు జూన్ నెల మొదటివారంలో నిర్వహించదలచినట్లు తెలు

అవీ-ఇవీ...

స్తాంది దరఖాస్తు ఫారంలు యితర వివరములకె మేనేజర్, థియేటర్ శ్రీరాం, కావలి, నెల్లూరు జిల్లాకి రాయాలి.

*　　*　　*

మదరాసు కళాప్రపంతి ఆధ్వర్యంలో మార్చి 19 వ తేదీన సౌందర్యమహల్‌లో కావ్యూరు శ్రీనివాస కళాస్థలి వారి 'బంగారు పాప' నాటిక, కుమారి వీ వి రాధ కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగాయి. (ఒ. వి)

*　　*　　*

బరంపురంలోని సాహితీ సంస్థ వికాసం ఉగాది నాడు ప్రకాశం హాల్లో, 'ఉండం దుండండి' అనే కవితా సంకలనం ఆవిష్కరణోత్సవం జరిపింది. (కార్యదర్శి.)

*　　*　　*

సునాబేడలో ప్రవాసాంధ్రులంతా కలిసి స్థాపించుకొన్న మా'తెలుగు విజ్ఞాన సమితి' 16—3—72 న ఉగాది సందర్భంగా ఆ రోజు సాయంత్రము 6—30 గంటలనుండి వివిధరకములైన సాంస్కృతిక కార్యక్రమాల్ని జరిపింది (కార్యదర్శి) ●



కృష్ణాజిల్లా సమాచార పౌర సంబంధ యాత్రికశాఖ ఆధ్వర్యంలో ఉగాది సందర్భంలో ఏర్పాటైన కవి సమ్మేళనము అనంతరం వియవాడ కుమారి శివలక్ష్మి సోదరీమణులు బందరు లేడీస్ క్లబ్‌లో 'కూచిపూడి' భరతనాట్య ప్రదర్శనాలిచ్చి ప్రేక్షకుల ప్రశంసలనందుకున్నారు. ఈ కార్యక్రమాలకు జిల్లా జడ్జి శ్రీ యు. పేతుమాధవరావు అధ్యక్షత వహించారు. (పిడుగు రామలింగయ్య)



నటి సంధ్యా ణి
(చిత్రకారుడు : శ్రీ ఎం. ఆర్.ఎస్. ప్రసాదరావు)

ఫలానా దేశంలో...

(13వ పేజీ తరువాయి)

శారు !' అని ప్రాధేయపడింది.

కొంతమందికి ఆస్పత్రులు నరకంమాదిరి డాక్టరు యములాళ్లలాగ కనిపిస్తారు. ఒకావిడ ఆస్పత్రినుంచి డిశ్చార్జి అయి వెళ్లిపోతూ యిలా అందట. 'నా అదృష్టం బాగుండబట్టి ఈ ఆస్పత్రికి వచ్చి చావకుండా బతికిపోయాను కాని లేకపోతే ఏమయ్యేదో!'

నిశాచరులు

వేళా, సందర్భంలేని వాళ్లు ఎంతమందో! ఒక రాత్రి 12 గంటలకు డాక్టర్‌కు టెలిఫోన్ వచ్చింది 'నాకు 4 నెలల నుంచి కడుపులో నెప్పిగా ఉంది. ఏదన్నా మంచి మందు యిప్పించండి' అని. తెల్లవారుజామున 4 గంటలకు 'నిద్ర పట్టడం లేదు. ఏదన్నా నిద్రమాత్రలు యిప్పించమని' అడిగేవాళ్లు కూడా లేకపోలేదు.

అంకితం : భారతదేశం ఫలానాదేశం కాలేదేమా అని విచారిస్తున్న భారతీయ సోదరులకు మనదేశం ఫలానాదేశం కాకపోవడం మన అదృష్టం అని సందేశమిస్తూ భవదీయుడు,

—డా॥ బూరు పాండురంగవిఠల్

పుస్తకాలు

రెండు నవలలు

మోడుగుపూలు

రచన దాశరథి రంగాచార్య విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్—విజయవాడ—2. వెల రూ. 5—50 288 పేజీలు.

పునాది రాళ్ళు :

పునాది రాళ్ళు రచన, వేదుల శకుంతల. యం. శేషాచలం, అండ్ కో, మచిలీపట్నం, మద్రాసు—సికిందరాబాదు. వెల రూ. 2—50. పేజీలు 163.

ఈనాటి యువతరం ఊహకందని కథ యిది. ఆనాటి నైజాం రాజ్యంలో ఒక జాగీరులో జరిగిన దారుణ కృత్యాల కూర్పిడి యిది. పట్టభద్రుడైన రఘు మేనమామ గారింటికి వస్తూ వెంటతెచ్చిన పేపరు ఇంతకథకి మూలం. అన్యాయంగా కొట్టి అవమానించిన ముసల్మాన్ ఉద్యోగులను చూసి అక్కడి ప్రజల కష్టాలు చూసి శాంతియుతమైన పరిష్కారంకోసం మేనమామని జానికిని కూడగట్టుకున్న రఘుకి విప్లవ వీరుడు నాగేష్ పరిచయమవుతాడు. ఎవరిమార్గంలో వారు నడుస్తూ ప్రజల్ని మేల్కొల్పుతారు. వారిలో వస్తున్న చైతన్యాన్ని చూసి భయంకంపితులైన ముసల్మాను ఉద్యోగులు రఘుకోసం పన్నిన యుక్తులు హృదయాన్ని ఉద్రేక పరుస్తాయి. జాగీరుని ఒక కొలిక్కి తెచ్చి జాగీర్‌దార్‌ని కోర్టుకు పిల్చిన ఘనుడు రఘు. జానకిలాంటి అమాయక బాలికని అపర కాళిగా మార్చాడు. ఇక్కడ దైవశక్తులకి మానవ యుక్తులకు సాపత్యం కనిపిస్తుంది. తాసిల్దారు కట్టబోయే భవనానికి వేస్తున్న అంచనాలు చూస్తువుంటే ఆనాటి 'తాజమహలా ?' అనిపించక మానదు.

ఇంతమంది ముసల్మాను ఉద్యోగుల మధ్యా గిర్దావరు బ్రాహ్మణుడు. ఇతను చెయ్యని అక్రమములేదు. ధన కామ వ్యామోహాలకి వారికేమీ తీసిపోడు. కథ మధ్యలో జాగీరులోని కోయలబంజర్లు కొనటానికొచ్చిన రంగారెడ్డి ఈనాటి గిరిజనుల్ని పీడించుకు తింటూ వారి భూముల్ని కాజేస్తున్న ఖామందులతని జాతిలో వారే. రక్తం వర్షమై కురిసింది. శరీరాలు మోడుగపూలు అయాయి. రుక్మిణి జానకి లాంటి పవిత్రపుష్పాలు నేల రాలాయి. నాగేష్, రఘులు పోయిన పెన్నిధుల కోసం శూన్యాలు వెదుకుతుంటే, ఒకప్పటిగిర్దావరు రంగారెడ్డి ఇద్దరు ధారుణై ఉద్ధరించడానికి వస్తారు. లిపి తెనుగే! తెలంగాణేతరుల కర్థం కాదు. ఎందరో తెలుసుకోదగిన విషయాల్ని అందరికీ అర్థమయేలావుంటే బాగుండని పిస్తుంది. భాష ఒకటైనా భావాలు యిమిడి లేవు.

* * *

నవలంతా చదివేక ఏం చదివేమో గుర్తురాదు. పునాదులు వెయ్యటం తప్పితే వాటిపై భవనాన్ని నిర్మించుకోలేని మూర్ఖులు మాష్టరు చలపతి రావుగారి కుటుంబకథయిది. ఎమ్మెస్సీ చదివిన రంగబాబు తండ్రి ఆనరాకంటే తన ఫారెన్ చదువు గుర్తుంచుకుంటాడు. అతని మీద ఆయన వేసిన పునాదుల్ని పెకలించుకుని అమెరికా వెళ్ళి పోతాడు. పెద్ద కూతురు ప్రసన్న లక్ష్మి పెళ్ళయి బిడ్డ వున్నా చదువుని పునాదిలోనే వదులుకోలేక మేరీ అనే అనవసరపు పాత్ర నాధారంగాచేసి భర్తకి దూరంగా వుంచేరు రచయిత్రి. అసలు కథకి మేరీ కథకి పొత్తు కుదరదు. మేరీ భర్తవియోగంలో తపిస్తుంటే లక్ష్మి తన భర్త స్నేహితుడ్ని వివాహమాడమని (బలవంతంగా వాదిస్తుంది) అడుగుతుంది. ఆ రమాకాంతరావసలు పెళ్ళి వద్దంటున్న సమయంలో ఈ లక్ష్మి మాటలు జుగుప్సాకరంగా వుంటాయి. దుర్గారాణి పెళ్ళైటూరి వాతావరణం నుండి భర్తను తప్పించేందుకు పునాదులు వేస్తుంది. రంగబాబు తిరిగివచ్చి భార్య ప్రాసే పుత్రరాల్ని చదవకుండానే సంతకం పెట్టేస్తుంటాడు. ఆ రకంగా అతని మీద వేసికున్న పునాదులు నిర్మి పోటు, తెల్లబోతారు చలపతిరావుగారు. కథంతటా వెదికితే గర్తుండేది



ఇటీవల బెర్లిన్ జంతు ప్రదర్శనశాలలో జన్మించిన మూర్‌మాకక్ జాతి కోతిపిల్ల. తోక పొడుగైన ఈ జాతి కోతులు ఇండొనేషియా దీవైన సెలిబస్‌లో మాత్రమే అధికంగా కనిపిస్తాయి. ప్రపంచ దేశాల్లో కొన్నిటిలో మాత్రమే వీటిని పెంచటం జరుగుతుంది. (యు. పి. ఏస్—ఫాడ్.)

చిట్టిబాబు పాత్ర. చెల్లెళ్లతో అతని తీరు. పట్టుదలతో నెరవేర్చుకున్న కోరికాను. పిల్లలిద్దర్నీ తల్లికి వదిలి తమ భావిజీవితాలకి పునాదులేర్పరుచుకునే కూతుళ్ళని చూసి ఏ భావము రాదు. తల్లిదండ్రులకిరాధా కృష్ణ పాత్రకి ప్రాధాన్యత లేదు. పేలవంగా వుంది. రజని పాత్రకి మరీ వ్యర్థ ప్రయత్నం జరిగింది. చలపతిరావుగారి పాత్ర సృష్టి బాగుంది.

—కృష్ణ

పుస్తకాలు

భక్తామర స్తోత్రమ్

పుటలు 24 వెల లేదు. ప్రతులకు—ఆంధ్రప్రదేశ్ జైన మహాసభ, జైన దేవాలయం. గుండువారి వీధి, రాజమండ్రి—1.

ప్రథమ తీర్థం కరుడైన అదినాథస్వామి మహిమను గురించి మానతుంగసూరి అనే జైనాచార్యుడు 44 శ్లోకాలను రచించాడు. వాటిలో మొదటి శ్లోకం 'భక్తామర ప్రణత మౌళి' అని ప్రారంభం కావడం వలన ఆస్తోత్రానికి 'భక్తామర స్తోత్రం' అనే పేరు వచ్చింది.

ఒకప్పుడు భోజరాజు మానతుంగసూరిజీయొక్క దైవీ శక్తిని పరీక్షించుటకు గాను, సూరిజీకి సంకెళ్ళు వేసి, ఒక గదిలో ఉంచి, ఆ గదియొక్క ద్వారాలకు నలభై రెండు తాళాలు వేశాడట. అప్పుడు సూరీజీ ఆదినాథస్వామిని 42 శ్లోకాలతో స్తోత్రం చేయుగా శ్లోకానికి ఒక తాళం చొప్పున నలభై రెండు తాళాలు విడి పోయినట్లు ప్రతీతి ఉన్నది.

శివభక్తులకు మహిమ్నస్తోత్రం వలె జైనులకు భక్తామర స్తోత్రం పవిత్రమైనది. భక్త్యావేశం రసం, శక్కని ఉపమానాలతోను కూడిన యీ స్తోత్రం హిందువులందరూ పఠించతగినది.

ఈ శ్లోకాలకు శ్రీ చల్లా రామగణపతిప్రసాద శాస్త్రిగారు రచించిన తెలుగు టీక కూడా యిందులో ఉన్నది.

ఇందులో అచ్చుతప్పులు చాలా ఉన్నాయి. రెండవ ముద్రణలో అచ్చు తప్పులు లేకుండా ఉండేటట్లు ప్రకాశకులు శ్రద్ధ వహించడం చాలా అవసరం.

— మహేష్

రెండు నవలలు

1. జై జవాన్

రచన: శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి. 156 పేజీలు రూ. 2.

2. గోమతి

రచన: శ్రీమతి ద్వివేదుల విశాలాక్షి—236 పేజీలు రూ. 2.

'సిస్టర్! నీకేమయినా మతి పోయిందా? నా కెలాగూ చావు తప్పదు. నువ్వుకూడా చేతులారా నాతో చావు తెచ్చుకుంటావా? నువ్వు బతికితే నాలాటి వాళ్ళని పది మందిని బతికిస్తావు. వెళ్ళు, వెంటనే వెళ్ళు'— ఇది ఒక జవాన్ హెచ్చరిక.

'నో—క్షమించండి. నేను పదిమందినే బతికించగలను గానీ మీలాటి వాళ్ళు బతికితే నాలాటి వందల మందిని రక్షించగలరు'— ఇది ఆజవానుని రక్షించిన సుశీల ధోరణి.

ఆ మనసులు కలిసిన వేళ ఎలాంటిదో—స్థలం యుద్ధరంగం. ఆబంటు చేతులు కలిసే సమయానికి అతని కామె కరువయింది.

ఈ జోడుకి తోడు సుశీల చెల్లెలు సుజాత, రఘు, భారతి— పెద్దలు మాధవరావు, శివయ్య దంపతులు కలిసి కథను ఆసాంతం రంజకంగా నడిపిస్తారు. ఇందులో లిల్లి, బాబూ హాస్యపాత్రలు— బాబు తండ్రి నరసింహారావు విలన్.

నవరసభరితమైన ఈ వెండితెర నవలకి సినిమా ఫోటోలు కొన్ని సందర్భోచితంగా జతచెయ్యబడ్డాయి.

*　　　*　　　*

గోమతి గోవిందూ చిన్ననాటి స్నేహితులు. వాళ్ల స్నేహం మధ్య కొత్తగా వచ్చిన మరో వ్యక్తి గోపాలం—గోమతి బావ. ఈ ముగ్గురి స్నేహమూ చిలవలు పలవలు వేసి చివరికి ఆకు నందక పోకను పొందక పోయింది.

ఒక్క అబ్బాయీ ఒక్క అమ్మాయీ అయితే సమస్యే లేదు. కథ ఎన్ని డొంకలు తిరిగినా చివరికి వాళ్లిద్దరూ ఒకటవుతారు. ఇద్దరమ్మాయిలూ ఒక అబ్బాయీ వున్నా, ఇద్దరబ్బాయిలూ ఒకేఒక అమ్మాయీ వున్నా, కథ సుఖాంతం కావడం అరుదు.

ఇప్పుడు గోమతికథ అలాగే జరిగింది. ఆమె ప్రాణానికి ఇద్దరు తయారయ్యారు. ఇద్దరినీ కాదనక ఆమె కొంతకాలం స్నేహం సాగించింది. వాళ్లమ్మా నాన్నా గోపాలం బావనే చేసుకోమని పట్టు. సరేనంది. గోమతి గోవిందుని ప్రేమించేస్తోందనుకుని గోపాలం తెరమరుగున పడతాడు.

ఈ లోగా గోవిందు, గోమతి ఇద్దరికీ పెళ్ళి, ఉద్యోగం, గోవిందుకి యాక్సిడెంట్‌లో కాలు పోవటం, గోమతి ఉద్యోగస్థురాలు కావటం—మళ్లీ గోపాలం ప్రసక్తి.

గోమతికి ఉద్యోగం ఇప్పించి తన పాత ప్రేమ గోల మళ్లీ తవ్వుతాడు గోపాలం. రోగిష్టి గోవిందుకు విడాకు లిప్పించేదాకా వస్తుంది వ్యవహారం.

అటు గోపాలానికి ఇటు గోవిందుకీ మధ్యని గోమతి తన సమస్యను ఏవిధంగా పరిష్కరించుకున్నదీ — ఈ సమస్యను అతి చతురతతో మలిచి, పాఠకుల మనస్సును ఎంతగానో ఆకర్షిస్తుందీ చిన్ని నవల.

ఈ రెండూ ఎమెస్కో నవలలు. ప్రచురించిన వారు— ఎం. శేషాచలం అండ్ కంపెనీ, మచిలీపట్నం, మద్రాసు, సికింద్రాబాదు,

చివరకు మిగిలేది

(రెండవ సంపుటం)

రచన: శ్రీ బుచ్చిబాబు. ఎమెస్కో పాకెట్ నవల. 216 పేజీలు. వెల: రూ 2— ప్రచురణ: ఎం. శేషాచలం అండ్ కో., మద్రాసు, మచిలీపట్నం, సికింద్రాబాదు.

'దయానిధీ' నువ్వు కొన్ని సంవత్సరాల క్రితం జీవితానికి అర్థం ఏమిటని ప్రశ్నించావు. ఇప్పుడు నాకు దొరికింది. ఆ ప్రశ్నకు సమాధానం ఇందుతో పంపుతున్న చిన్న కవరులోవుంటుంది. ఇట్లు

వైకుంఠం.

ఆత్రంగా ఆ చిన్ని కవరు చించి చూశాడు నిధి. అందులో ఏమీలేదు. ఉత్త ఖాళీ కవరు!—

అయితే మరి, అతని జీవితంలో తారసపడ్డ ఘటాలు, ఘట్టాలు—వీటి మాట ఏమిటి?

ఉన్నాయనుకుంటే అన్నీ వున్నాయి. సుశీల—నాగమణి—కోమలి—అమృతం— ఇందిర—కాత్యాయని— వీళ్లతో సంబంధం ఉన్నదనుకుంటేవుంది. లేదనుకుంటే లేదు. లేనేలేదు.

తన జీవితం పాడుచేసుకున్న వ్యక్తి ఇతరులనేనా బాగుచేద్దామని సంకల్పిస్తే?— అన్నీ పేపిలే. తన జీవితం బాగుచేసుకున్న వ్యక్తికి ఇతరుల జోలి అక్కరలేదు. ఇతరులు చెడితేనే తను బాగుపడటమనేది జరుగుతుంది. ఇది తిరుగులేని సత్యం.

మరో విషయం. మంచిచెడ్డల విలువలు నిర్ణయించేది పై వాళ్ళు. మంచికి కావలసింది ప్రేమ, ధనం, కీర్తి—ఈ మూడున్ను. మొదటిది యవ్వనంలోను, చివరిది చరమంలోను అవసరమయితే, ఎల్లప్పుడూ కావల్సింది రెండోది. అది వుంటే మొదటిదీ చివరిదీ వాటంతటవే లభ్యమవుతాయి.

అతను జయించిన పరదేశాలన్నీ మహాసామ్రాజ్యాలయినాయి, స్వదేశం శ్మశానమయింది. అతన్ని ప్రేమించిన స్త్రీలందరూ మహారాణులయ్యారు,తను ప్రేమించిన వ్యక్తి అడుక్కుతింటూంది.


దయానిధికి అన్నీ ప్రశ్నలే జీవితంలో— సమాధానం దొరకని ప్రశ్నలు. ఎందుకు, ఎక్కడ, ఎప్పుడు, ఎలా, ఎవరు, ఏది, ఎన్ని?— జవాబుగా: ఇందుకు, ఇక్కడ, ఇప్పుడు, ఇలా, నీరు, ఇది, ఇన్ని— అన్నీ పోయాయి, అంతా అయింది. చివరికి మిగిలింది? — తను!

జీవితానికి అర్థం ఏమిటి?—అనేది నాటికీ,నేటికీ, ఏ నాటికీ ప్రశ్నగానే ఉండిపోతూంది. చివరికి మిగిలింది దాని సమాధానంకాదు. సమాధానం తెలుసుకునేందుకు నిధి చేసిన యత్నాల జ్ఞాపకాలు—తనలో తను సమాధానపడటం— ఇదే మిగిలింది చివరికి.

మానవజాతి అంతరాంతరాల్లోకి చూసి పాత్రలను సృష్టించిన అమరజీవి శ్రీ బుచ్చిబాబు. మనకాయన చివరికి మిగిల్చిన అపూర్వరత్న మిది.

— శివకుమారి

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press: 6 & 7, Thambu Chetty Street, Madras-1; and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada 3.
Editor ; S. Sambhu Prasad.



గొలుసు పట్టీలుకల తెల్ల బికినీ వేసుకున్న ఈ అమ్మాయి ఒక బుల్‌డోజర్ నడుపుతుంది, టెలివిజన్ చిత్రాల్లో కనిపిస్తుంది. కష్టపడి పనిచేసిన తర్వాత కూడా వాడని అందం స్టెల్లాంగ్ హోర్స్ట్‌ది.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

